మహిళ గత వారం రోజుల్లోనే బెస్ట్స్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

23-1-2023 సోమవారం సంపుటి : 28 సంచిక : 353, పేజీలు : 10+4 వెల : 6.50





ప్రపంచంలో గొప్ప విప్లవ యోధుడు చేగువేరా

-కుమార్తె డా॥ అలైదా గువేరా

3లో

# సంక్షేమానికి పెద్దపీట



## కొత్తగా గిరిజన బంధు, బిసి బంధు

## దళితులు, రైతులకు ప్రత్యేక ప్రాధాన్యత

## సామాజిక పథకాలకు మరిన్ని నిధులు

## వ్యవసాయానికి పెద్దమొత్తంలో కేటాయింపులు

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** సిఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నేతృత్వంలోని ప్రభుత్వం చివరి 2023-24 వార్షిక బడ్జెట్‌తో హ్యాట్రిక్ సాధించే దిశగా కసరత్తుచేస్తోంది. ప్రధానంగా ఈకొత్త బడ్జెట్‌లో దళితులు,రైతులకు ప్రత్యేక ప్రాధాన్యత నిచ్చేదిశగా అడుగులుపడుతున్నాయి.ముఖ్యంగా ఈ బడ్జెట్‌లో కొత్తగాగిరిజనబంధు, బిసిబంధుపథకాలను ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. ఈ ఏడాదిలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపే ప్రధాన రంగాల్లో ఒక టైన సామాజిక సంక్షేమ పథకాలతో పాటు, పెన్షన్లకు మరిన్ని నిధులు పంపిణీ చేయాలని రాష్ట్ర సర్కార్ భావిస్తోంది. వివిధ వినూతన్న పథకాలతో ఇప్పటికే దూసుకుపోతున్న కేసీఆర్ సర్కార్ ఈ కీలకమైన ఎన్నికల ఏడాదిలో సంక్షేమ, అభివృద్ధి పథకాలను నిరంతరాయంగా అమలు చేయడంతో పాటుగా, కొత్తగామరిన్ని కార్యాక్రమాలను చేపట్టేందుకు అనుగుణంగా బడ్జెట్‌లో నిధుల కేటా యింపు జరుపుతోంది. రానున్న 2023-24 వార్షిక అంచనా బడ్జెట్‌లో దళిత బంధు, ఆసరా పెన్షన్లు, స్థలాలు ఉన్న బలహీనవర్గాలకు గృహ నిర్మాణం నిమిత్తం ఒక్కొక్కరికి 3 లక్షల రూపాయల ఆర్థిక సాయం, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పంట రుణాల మాఫీ, రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలకు మరిన్ని నిధులు కేటాయించే దిశగా చర్యలు తీసుకున్నట్లు ఆర్థిక శాఖ అధికవర్గావర్గాలు వెల్లడిస్తు న్నాయి. అంతేకాకుండా గిరిజనులు, వెనుకబడిన తరగతుల అభివృ ద్ధికి సంబంధించి కొత్తగా ఈ వార్షిక బడ్జెట్‌లో ప్రకటించనున్నారు. ఇందుకుగాను గిరిజన బంధు, బిసి బంధుపథకాలకు నిధులను కేటా యించనున్నట్లు తెలియవచ్చింది. దీనికి తగినట్లుగా రైతు బంధు, రైతు బీమాపై ఖర్చు క్రమంగా పెరుగుతోంది. 2018లో ప్రవేశపెట్టిన రైతు బంధు ఆ సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షల మంది లబ్ధిదారులు ఉండగా, తాజాగా ఆ సంఖ్య 70 లక్షలకు పెరిగింది. అదే విధంగా రైతు మరణిస్తే వారి కుటుంబానికి ఆధారంగాఉంటుందని రూ.5లక్షలు పంపిణీచేసే పథకం రైతు బీమా నిమిత్తం పెరుగుతున్న ఎల్ఐసీ ప్రీమియంకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంపై మరింత భారాన్ని పెంచుతోంది. అలాగే 2018 ఎన్నికల వాగ్దానాలైన లక్షరూపాయల పంటరుణాల మాఫీ,ప్లాట్లు ఉన్న పేదలకు ఇళ్లు నిర్మించేందుకు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించ లేకపోయింది. పైగా దీన్ని 3 లక్షల రూపాయలకు తగ్గించినా ఇం తవరకూ అమలు చేయ లేదు. దీంతో వీటిని మార్చిఆఖరుకి అమలు చేసేందుకు పట్టుదలతో ఉంది. అదేవిధంగా 2022-23 బడ్జెట్‌లో 17,500 కోట్ల రూపాయలను కేటాయించినప్పటికీ దళిత బంధును పూర్తి స్థాయిలో అమలు చేయలేకపోయింది. ఈ నేపథ్యంలో మార్చి 31 నాటికి ఒక్కో అసెంబ్లీ నియోజ కవర్గంలో 1,500 మంది లబ్దిదారులకు ప్రయోజనాన్ని కల్పించే దిశగా 2023-24 బడ్జెట్‌లో అధికకేటాయింపులు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. వీటితోపాటు, గత ఏడాది సెప్టెంబరులో ఎస్టీలకు గిరిజన బంధు ఇస్తామని సీఎం హామీ ఇచ్చారు. అలాగే మైనార్టీ బంధు, బిసిబంధును కూడా ప్రకటించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మరో పక్క కేంద్రం రుణాలపై ఆంక్షలు విధించినప్పటి నుండిఎన్నికల సంవ త్సరంలో సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చుపెట్టేందుకు అవసరమైన ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రభుత్వం తన సొంతపన్ను, పన్నేతర రెవెన్యూలతో పాటు, ప్రభుత్వభూముల విక్రయాలపై ఆశలు పెట్టుకుంది. ప్రస్తుత 2022-23 వార్షిక అంచనా బడ్జెట్‌లో పేర్కొన్న గ్రాంట్లు, నిధుల్లో 40శాతం కూడా రాకపోవడంతో ఫలితంగా దాదాపు 45వేలకోట్ల రూపాయలను రాష్ట్రప్రభుత్వం కోల్పోవాల్సి వచ్చింది.దీన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర గ్రాంట్లు,నిధులపై ఆశలుపెట్టుకోకుండా ప్రత్యమ్నాయ మార్గాలపైనే దృష్టిసారించినట్లు ఆర్థికశాఖఅధికారవర్గాలు వెల్లడించాయి.



## గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో పిజ్జా

### లాస్ ఏంజెల్స్‌లో 14 వేల చదరపు అడుగులు ఆక్రమించిన పిజ్జా!

**లాస్ ఏంజెల్స్, జనవరి 22:** అమెరికాలోని లాస్ ఏంజెల్స్ కన్వెన్షన్ సెంటర్‌లో ప్రదర్శించిన అతి పెద్ద పిజ్జాకు గిన్నిస్ ప్రపంచ రికార్డ్స్‌లో చోటు దక్కింది. 13,990 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ పిజ్జాను రూపొందించారు. యూట్యూబర్ ఎరిక్ అయిర్రాక్ డెక్కర్.. గ్లోబల్ ఫుడ్‌చైన్ సంస్థ పిజ్జా హట్‌తో కలిసి దీనిని తయారు చేయించారు. ఈ పిజ్జాను 68 వేల ముక్కలు చేసి ఫుడ్ బ్యాంక్‌కు ఇవ్వనున్నట్లు తయారీదారులు తెలిపారు. ఈ పిజ్జా తయారీ కోసం 13,653 పౌండ్ల(6193) కిలోల పిండి, 4948 పౌండ్ల పిజ్జా సాస్, 8800 పౌండ్ల ఛీస్‌ను వినియోగించారు. ఇటలీకి చెందిన చెఫ్స్ 2012లో తయారు చేసిన పిజ్జా ఇప్పటివరకూ గిన్నిస్ రికార్డ్స్‌లో ఉంది. ఆ పిజ్జాను 1261 చదరపు మీటర్ల విస్తీర్ణంలో రూపొందించారు. ఒకప్పుడు పిజ్జాలను ఇటలీయన్లు బాగా ఇష్టపడేవారు. దాంతో, దీనికి ఇటాలియన్ డిష్‌గా పేరుంది. అయితే, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా పిజ్జాలను ఇష్టంగా తినేవారున్నారు.

## హైదరాబాద్‌లో ఎపి కాపు నేతల భేటీ

### హాజరైన తోట, గంటా, కన్నా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి22:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలన్నీ ప్రస్తుతం కాపుల చుట్టూనే తిరుగుతున్నాయి. ఈ క్రమంలో ఆదివారం హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ కాపు నేతల సమావేశం జరిగింది. ఈ భేటీకి బిఆర్ఎస్ ఏపీ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్,టిడిపి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు,బిజెపి నేత కన్నా లక్ష్మీనారాయణ తదితర కాపు ప్రముఖులు హాజరయ్యారు. వచ్చే ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు సంబంధించి రాష్ట్రంలో పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఏపీకి సంబంధించి కెసిఆర్ విధానాలను తోట చంద్రశేఖర్ వివరించారు. అలాగే వైఎసీపీ,టిడిపి,బిజెపి, జనసేనల్లోని కాపు నేతల గురించి వీరంతా చర్చించినట్లుగా తెలుస్తోంది. కాగా, శనివారం కాపు సంక్షేమ నేత,మాజీ మంత్రి చేగొండి హరిరామ జోగయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో అధికార వైఎసీపీని ఓడించాలంటూ పొత్తులు తప్పవని స్పష్టం చేశారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిపోకుండా ఉండేందుకు పొత్తులు అత్యవసరమని ఆయన అన్నారు.

వైసీసీని ఓడించే సత్తా ≫2



## రేపు కొండగట్టుకు పవన్ కళ్యాణ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి22:** తెలంగాణలో జనసేనాని పవన్ కళ్యాణ్ పర్యటన... రూట్ మ్యాప్ ఖరారయ్యింది. ఈనెల 24న పవన్ కళ్యాణ్ కొండగట్టుకు వెళ్లనున్నారు. ఉదయం 11 గంటలకు కొండగట్టుకు చేరుకొని కొండగట్టు అంజన్న ఆలయంలో ప్రత్యేక పూజ తర్వాత వారాహికి పూజలు చేస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు మొడిమ్యాల మండలం నాచుపల్లి శివారులోని బృందావన్ రిసార్ట్‌లో పార్టీ ముఖ్య నేతల సమావేశంలో పవన్ కళ్యాణ్ పాల్గొంటారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో పార్టీ అనుసరించే వ్యూహం,చేపట్టబోయే కార్యక్రమాలపై పవన్ కళ్యాణ్ చర్చించి దిశానిర్దేశం చేస్తారు. అదే రోజు అనుష్టుప్ నరసింహ యాత్ర ప్రారంభించాలని పవన్ కళ్యాణ్ సంకల్పించారు.ఈ యాత్రలో భాగంగా సాయంత్రం 4 గంటలకు ధర్మపురిలో శ్రీలక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం మిగిలిన 31 నరసింహ క్షేత్రాలను పవన్ కళ్యాణ్ సందర్శించారు. సాయంత్రం 5 గంటలకు పార్టీ కార్యకర్తలతో సమావేశం ఉంటుంది.జగిత్యాల జిల్లాలో పవన్ కళ్యాణ్ పర్యటనకు సంబంధించిన రూట్ మ్యాప్‌ను జనసేన నేతలు విడుదల చేశారు.



ఆదివారం హైదరాబాద్‌లో 'భారతమాత మహాహారతి' కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య. చిత్రంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

## భారత మాతకు మహాహారతి

### మాతృదేశాన్ని, అమ్మ భాషను మరవకండి: వెంకయ్యనాయుడు

### గిన్నిస్‌బుక్‌లోకి 'మహా హారతి'

**హైదరాబాద్ (నాంపల్లి), జనవరి 22 ప్రభాతవార్త:** ఎంతో ప్రతిష్టాత్మకం, మహాయజ్ఞంగా సాగిన భారతమాతకు మహాహారతి కులమతభేధం లేదనే భావననుస్పష్టంచేస్తూ యావత్ భారతదేశం ఒక వసుధైక కుటుంబమని చాటిచెప్పిందన్నారు భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో. కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి నేతృత్వంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా భారతదేశ 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని ఆయనన్నారు. ప్రజాస్వామ్య భారతదేశ 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని భారతమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేంద్ర సాంస్కృతికశాఖామంత్రి జి.కిషన్‌రెడ్డి నేతృత్వంలో హైదరాబాద్ నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్‌ప్లాజాలో భారతమాతకు మహాహారతి హాజరైన అశేష జనసందోహం, బిజెపి నేతలతోపాటు అనేమంది విద్యార్థుల దేశభక్తితో దేదీపమాన్యంగా సాగుతూ కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారతమాత భారీ విగ్రహం చూపరులను ఎంతగానో ఆకర్షిస్తూ కనుచూపు మరల్చకుండా చేస్తోందనడంలో ≫2

# గణతంత్ర వేడుకలకు హైఅలర్ట్

### జమ్మూ కాశ్మీర్‌లో పేలుళ్లు, ఉగ్రహెచ్చరికలతో రాష్ట్రాలను అప్రమత్తం చేసిన కేంద్రం

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా గురువారం నాడు జరగనున్న గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకుని కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని అన్ని రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్రం హెచ్చరించింది. జమ్మూ కాశ్మీర్‌లో పేలుళ్లు సంభవించడం, ఖలిస్తాన్ ఉగ్రవాద సంస్థ నుంచి బెదిరింపులు వచ్చిన నేపథ్యంలో నిఘా వర్గాల సూచనల మేరకు కేంద్రం ఈ హెచ్చరికలు చేసింది. భారత్‌లో ప్రముఖులను టార్గెట్ చేస్తూ డ్రోన్లతో దాడులకు పాల్పడేందుకు పాకిస్తాన్ ప్రేరేపిత ఐఎస్ఐతో పాటు మరికొన్ని ఉగ్రవాద సంస్థలు ప్రయత్నిస్తున్నట్లు నిఘా వర్గాలు ఇంతకు ముందే హెచ్చరించడం తెలిసిందే. జమ్మూ కాశ్మీర్, పంజాబ్‌లలో ప లుచోట్ల కొన్ని నెలలుగా డ్రోన్ల ద్వారా ఉగ్రవాదులు దాడులకు యత్నించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రం గణతంత్ర దినోత్సవాల సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని కేంద్రం ఆదేశించింది. గణతంత్ర దినోత్సవాల సమయంలో ప్రముఖులు పాల్గొనే కార్యక్రమాల వద్ద భద్రత కట్టుదిట్టం చేయాలని కేంద్ర హోం శాఖ పేర్కొంది. బస్ స్టేషన్లతో పాటు రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, జన సమ్మర్థం గల




అన్ని ప్రాంతాలలో ముందస్తు తనిఖీలు చేబట్టాల ని అన్ని రాష్ట్రాలకు కేంద్రం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. గణతంత్ర వేడుకలు ముగిసిన తరువాత కూడా రెండు మూడు రోజుల పాటు భద్రతా ఏర్పాట్లను కొన సాగించాలని, అపరిచితులను, గతంలో ఉగ్రవాద సంస్థలతో సంబంధం కలిగివున్న వారిని ఓ కంట కని పెట్టాలని కేంద్ర హోం శాఖ పేర్కొంది. ఈసారి గణతంత్ర దినోత్సవాల సందర్భంగా పంజాబ్‌లో దాడులకు పాల్పడతామని, ఢిల్లీలో ఖలిస్తాన్ జెండా ఎగుర ≫2

## ప్రగతిభవన్ ముట్టడికి టీచర్ల యత్నం

### పలువురి అరెస్టు

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల జిల్లా క్యాడర్ స్ట్రెంత్ కోసం ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 317 మూలంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులు తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ప్రగతి భవన్ ముట్టడికి ప్రయత్నించారు. 317 జీవో అమలు గత ఏడాది జనవరిలో జరిగిన నేపథ్యంలో ఏడాది కాలంగా తాముతీవ్ర ఇబ్బందులు పడుతున్నామని .. తమ సమస్యలను సీఎం కేసీఆరే తీర్చాలనే ఉద్దేశంతోనే తాము ప్రగతి భవన్‌కు రావడం జరిగిందని 317 జీవో బాధిత ఉపాధ్యాయులు ≫2





## కాలిఫోర్నియాలో కాల్పులు, 10మంది మృతి

**లాస్ ఏంజెల్స్, జనవరి 22:** అమెరికాలో కాల్పుల ఘటన జరిగింది. లాస్ ఏంజెల్స్ సమీపంలోని మాంటేరీ పార్క్‌లో శనివారం రాత్రి 10 గంటల సమయంలో ఓ వ్యక్తి విచక్షణారహితంగా మెషీన్ గన్‌తో కాల్పులకు పాల్పడ్డాడు. చైనీయుల లూనార్ న్యూ ఇయర్ ఫెస్టివల్ వేడుకలో ఈ ఘటన జరిగింది. 10 మందికిపైగా మరణించగా, మరో ఆరుగురు గాయపడినట్లు స్థానిక మీడియా తెలిపింది. కాల్పులకు పాల్పడిన వ్యక్తిని ఇంకా గుర్తించలేదు. కాల్పులు జరిగిన సమయంలో అక్కడ వేలమంది ఉన్నారు. లాస్ ఏంజెల్స్‌కు 11 కిలోమీటర్ల దూరంలోని మాంటేరీ పార్క్‌లో ఈ ఘటన జరిగింది. ఘటన ≫2

# కెసిఆర్‌కు ఇదే చివరి ఛాన్స్



జోడేఘాట్ బహిరంగసభలో మాట్లాడుతున్న అర్జున్ ముండా, బండి సంజయ్

### బడ్జెట్‌లో ఇచ్చిన హామీలకు నిధులు కేటాయించండి

### అతిపెద్ద నాగోబా జాతరను విస్మరించిన కెసిఆర్ ప్రభుత్వం

### ఆదివాసి బిడ్డ రాష్ట్రపతి కాకుండా ఓడించడానికి కుట్రపన్నారు..

### జోడేఘాట్ సభలో బండి సంజయ్

**ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఆదివారం రోజు జోడేఘాట్‌లో జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర బిజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ప్రశ్నల పరంపర కొనసాగింది. ఆయన ప్రతి మాటలోను బీఆర్ఎస్ పార్టీని నిలదేసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఆయన ప్రశ్నించిన విధానం బిజెపి కార్యకర్తల్లో ఉత్తేజాన్ని ఉత్సాహాన్ని నింపాయి. భవిష్యత్తులో బిజెపి ప్రభుత్వం రాబోతుందనే సంకేతాలు ఆయన సందించిన ప్రశ్నల్లో, మాటాల్లో ప్రతిధ్వనించాయి. ఒక్క పక్క ఆదివాసిలకు భరోసాను కల్పిస్తునే బీఆర్ఎస్ పార్టీ పనితీరును తీవ్రంగా విమర్శించారు....

కేసిఆర్... ఇదే మీకు ఆఖరి ఈవకాశం.మళ్లీ మీరు అధికారంలోకి వచ్చేది లేదు. రుణమాఫీ, నిరుద్యోగ భృతి, దళితబంధు సహా ఓన్నో హామీలిచ్చారు. ఈ బడ్జెట్‌లోనైనా వాటికి పూర్తి స్థాయిలో నిధులు కేటాయించి మాట నిలబెట్టుకొండి అని బిజేసీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ సూచించారు. అట్టాగే రాష్ట్రంలో ఎంతమందికి ఉద్యోగాలిచ్చారు? డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇచ్చారు? దళితులకు ఎంతమందికి మూడెకరాలిచ్చారు? వంటి అంశాలన్నింటిని అసెంబ్లి వేదికగా సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదివాసీలు పవిత్రంగా జరుపుకునే అతిపెద్ద నాగోబా జాతరలో కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదని, ప్రత్యేక నిధులు కేటాయించకుండా గిరిజనుల జాతరను విస్మరించారని మండిపడ్డారు. గిరిజనులంటేనే కేసిఆర్‌కు చులకన అని, ఆదివాసి బిడ్డ రాష్ట్రపతి కాకుండా ఓడించేందుకు కుట్ర చేవారని అన్నారు. పోడు భూములకు పట్టాలిస్తానని మాట తప్పిన ముఖ్య మంత్రి కేసిఆర్ ముస్లీం రిజర్వేషన్లతో ముడిపెట్టి 12శాతం ≫2



ఆదివారం న్యూఢిల్లీలోని ఎన్‌సిసి రిపబ్లిక్ డే క్యాంప్‌ను సందర్శించిన రక్షణ శాఖ కార్యదర్శి గిరిధర్ అరమనె

## ఈటల అనుచరులపై మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ఫిర్యాదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి22:** బిజెపి నేతల ఈటల రాజేందర్ మరో వివాదంలో చిక్కుకున్నారు. ఇప్పటికే ఆయనపై భూ కబ్జా ఆరోపణలు ఉండగా తాజాగా ఆయన అనుచరులపై కూడా భూ కబ్జా ఆరోపణలు వచ్చాయి. 200 దళిత కుటుంబాలకు చెందిన భూమిని ఈటల రాజేందర్ బంధువులు,అనుచరులు అక్రమంగా కబ్జా చేశారని బాధితులు సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబాలు వేడుకున్నాయి. ఆదివారం మినిస్టర్ క్వార్టర్స్‌లో బాధితులు మంత్రి కొప్పులను కలిశారు.

# తిరుమల నిఘాపై నీలి నీడలు!

### ఆలయంపై డ్రోన్‌కెమెరా చిత్రీకరణ నిజమే

### టిటిడిలో దుమారం రేపుతున్న వివాదం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** 'చేతులు కాలాక ఆకులుపట్టుకున్న"చందంగా ప్రపంచప్రఖ్యాతిగాంచిన ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయభద్రత విషయంలో అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాల్సి న నిఘాభద్రత విభాగం పనితీరు తీసికట్టుగాతయారైంది. మూడునాలుగు నెలల క్రిందట ఆలయం ముందుభాగం, ఆలయాన్ని ఓ డ్రోన్ కెమెరా సాయంతో వీడియో చిత్రీకరించినా భద్రత సిబ్బంది కంటపడకపోవడం, గుర్తించి చర్యలు తీసుకోలేకపోవడం టిటిడి నిఘాభద్రత విభాగం సిబ్బంది పనితీరును వెక్కిరిస్తోంది. వీడియో సామాజిక మాధ్యమాల్లో ప్రచారమై హల్‌చల్ చేయడంతో వెంటనే మేలుకున్న నిఘా భద్రత విభాగం అధికారులు , ఈ వ్యవహారం సాధ్యం కాదని కొందరు, ఒకవేళ ఆలయాన్ని చిత్రీకరించినా పాత గూగుల్‌ఫోటోను 3డి మార్పుచేశారని ఇంకొందరు కప్పిపుచ్చుకునే రీతిలో వ్యాఖ్యలు చేశారు. మరీ ఏకంగా వీడియో ఘటనను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపి పరిశీలిస్తున్నామని ,తదుపరి చర్యలు తీసుకుంటామని ఏకంగా టిటిడి ముఖ్యనిఘాభద్రత అధికారి ప్రకటించడం మరీ విశేషం. ఆలయం ముందు భాగంలో, ఆలయంపై డ్రోన్‌కెమెరా ఎగిరినా కనిపెట్టలేని భద్రత సిబ్బంది ఉన్నారంటే వీరి ఆగడాలు, పనితీరు ఎక్కడ వరకు ఉందనేది ఆలోచనచేయాల్సి న అవసరం ఉందని శ్రీవారి భక్తులు కోరుతున్నారు. అయితే ఈ డ్రోన్ కెమెరాతో వీడియో చిత్రీకరణ గత ఏడాది అక్టోబర్‌లో బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాతగానీ, నవంబర్‌నెలలో గానీ చేపట్టివుండవచ్చనే అనుమానాలు తిరుమలలో భద్రత విభాగాల్లో చర్చమొదలైంది. ఆలయం పరిసరాల్లో సామాన్యభక్తుల సంచారంపై సవాలక్ష ఆంక్షలు, కట్టుబాట్లు,నియంత్రణలు అమలుచేసి ఉనికిచాటుకునే విజిలెన్స్ సెక్యూరిటీ విభాగం, ఎస్‌పిఎఫ్, ఏపిఎస్‌పి విభాగం సిబ్బంది డ్రోన్‌చిత్రీకరణపై బాధ్యత వహించేదెవరనేది కూడా సంచలనంగా మారింది. ఆలయాన్ని పూర్తిస్థాయిలో చిత్రీకరించడం, రెండురోజుల క్రిందట సామాజిక మాధ్యమాల్లో వీడియో బయటకు రావడంతో తిరుమలలో మరోసారి భద్రత డొల్లతనం వివాదాస్పదంగా మారింది. సాక్షాత్తు అఃలాండకోటి బ్రహ్మాండనాయకుడు.. ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి నిలయమైన తిరుమల ఆలయ పరిసరాల్లోనేగాక సప్తగిరులపైఎలాంటి డ్రోన్‌కెమెరాలుగానీ, హెలికాప్టర్లు, విమానాలు ప్రయాణించరాదని నిబంధనలు అమలులో ఉన్నాయి. కేంద్రప్రభుత్వం ఆధీనంలోని విమానయాన శాఖ కూడా ఈ నిబంధనలు పాటిస్తోంది. తిరుమల ఆలయ భద్రత దృష్ట్యా కఠిన నిబంధనలు అమలవుతున్నాయి. ఆలయం ముందు పరిసరాల్లో భక్తుల సంచారం, ఎవరు ఎలావస్తున్నారనే గుర్తించడం అత్యాధునిక సిసికెమెరాలు డేగకళ్ళతో పర్యవేక్షిస్తున్నాయి. ఎవరైనా అనుమానాస్పదంగా సంచరించినా, ఇంకా ఏదేని చిన్నపొరబాటుచేసినా వెంటనే సిసికెమెరాల్లో రికార్డయ్యి కొండపైనే పిఎసి4లో ఉన్న కేంద్ర కమాండ్ కంట్రోల్ రూమ్‌లోని సిబ్బందికి సమాచారం చేరుతుంది. దీంతో వెంటనే సిబ్బంది ఆయా పరిసరాల్లో ఉన్న భద్రత సిబ్బందిని అప్రమత్తం చేసి అవాంఛనీయఘటనలు, అభద్రతకు కారణమైన వారిని పట్టుకునే వీలుంటుంది. అయితే ఇటీవల కాలంలో ఆలయం ముందు భాగంలో కొందరు టిటిడినిఘాభద్రత సిబ్బంది చూసీచూడనట్లు ఉదాసీనంగా వ్యవహరించడంతో ఆలయం ముందు పరిసరాల్లో అనధికార హాకర్లు వ్యాపారాలు సాగించుకుంటూన్నా, నిర్భయంగా ప్రైవేటు ఫోటోగ్రాఫర్లు ఫోటోలు తీస్తున్నా అడిగేవారే లేరంటే రాజకీయ ఒత్తిళ్ళు ఏ మేరకు ఉన్నాయో వేరేచెప్పవలసిన అవసరం లేదు.

**-డ్రోన్ చిత్రీకరణపై నిర్లక్ష్యానికి బాధ్యులెవరు!?**

ఎప్పుడో నాలుగునెలల క్రిందట తిరుమలలో హైదరాబాద్‌కు చెందిన ఓ సంస్థ ప్రతినిధి కిరణ్ అనే వ్యక్తిడ్రోన్‌సాయంతో ఆలయాన్ని చిత్రీకరించి నట్లు, తాజాగా అతని సామాజిక మాధ్యమం నుంచి వీడియో బయటకు రావడంతో ఈ తతంగం అతనే చేశాడనే అనుమానాలతో నిర్ధారణకు వచ్చారు. అయితే ఆదివారం సాయంత్రానికి డ్రోన్ చిత్రీకరణనిజమేననే వార్తలు కూడా వెలుగుచూస్తున్నాయి. దీంతో ఇప్పటికే తిరుమల 1టౌన్‌పోలీసులకు టిటిడి విజిఒ బాలిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై సిఐ జగన్మోహన్‌రెడ్డి ఐపిసి 447సెక్షన్ క్రింద కేసునమోదు చేశారు. ఇంతకీ కిరణ్ అనే వ్యక్తి ఎవరు, ఎక్కడ పనిచేస్తున్నాడు, ఈ వీడియోను సామాజిక మాధ్యమాల్లో బహిరంగం చేయాల్సి న అవసరం ఎందుకు వచ్చింది?దీనివెనుక ఉన్న అసలు దోషులెవరనే కోణంలో తిరుమల 1టౌన్ పోలీసులు ఆరాతీస్తూ ఇప్పటికే హైదరాబాద్‌కు చేరుకున్నారు. అయితే అతని ఆచూకీ కోసం పోలీసులు తెలంగాణా ఐటి విభాగం పోలీసులను సంప్రదించి మరింత సమాచారంతో కిరణ్‌ను తిరుమలకు తీసుకువచ్చే ప్రయత్నాలులో నిమగ్నమయ్యారు. గత మూడునాలుగు నెలల క్రిందట ఈ వీడియో చిత్రీకరణ జరిగిఉంటుందనే కోణంలో ఆలయం ముందుభాగంలో బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్ద నుంచి ఆలయ మహద్వారం గేట్, ఆలయానికి వెనుకవైపు వరకు నిఘానేత్రాల (సిసిటివి)రికార్డింగ్ పుటేజీలను నిశితంగా తిరగేస్తున్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:22/01/23

DAY - SINGAM SERIES Dr No:170
1st Prize Rs.100000/- 573548
2nd Prize Rs.7000/- 88607
3rd Prize Rs.3500/-
00538 16216 18113 39070 51368
56652 56929 60165 65961 70592
4th Prize Rs.200/-
0491 1474 2862 3905 6065 6528 6889
8700 9400 9711
5th Prize Rs.100/-
0844 0894 3152 4532 4683 4942 5875
6391 7291 9779
6th Prize Rs.50/-
0292 1794 3860 4997 6135 7328 9442
0312 1989 3940 5085 6157 7871 9518
0537 2065 3958 5087 6337 8144 9564
0547 2175 3991 5102 6350 8296 9715
0715 2262 4106 5200 6354 8308 9748
0883 2340 4214 5356 6447 8470 9757
1016 2341 4252 5453 6498 8570 9840
1038 2578 4256 5552 6862 8635 9865
1191 2728 4356 5643 6880 8691 9894
1225 2827 4394 5701 6985 8750 9986
1286 3042 4464 5704 7100 8768
1319 3144 4494 5720 7122 9125
1530 3286 4584 5801 7146 9172
1625 3442 4776 5848 7189 9288
1764 3638 4876 5923 7259 9310

DAY - KUIL SERIES Dr No:170
1st Prize Rs.100000/- 156195
2nd Prize Rs.7000/- 97867
3rd Prize Rs.3500/-
00969 15088 21286 30370 40005
50135 62648 72880 77101 87908
4th Prize Rs.200/-
0085 0733 2390 5921 6055 6188 6597
7685 9191 9490
5th Prize Rs.100/-
1860 2228 2826 3303 4439 6661 7547
8815 9200 9858
6th Prize Rs.50/-
0115 1679 3277 5365 6379 7847 9242
0229 1835 3279 5427 6462 7991 9387
0357 1902 4243 5584 6816 8043 9468
0390 2045 4259 5585 6879 8053 9529
0433 2369 4331 5628 6893 8059 9572
0876 2421 4503 5655 6904 8387 9637
0955 2625 4572 5825 6924 8482 9839
1007 2661 4695 5903 7085 8540 9922
1010 2712 4824 5904 7170 8560 9964
1181 2768 4975 5973 7385 8736 9980
1261 2807 5040 5976 7420 8740
1278 2814 5129 6186 7506 8976
1314 3126 5180 6191 7597 9002
1474 3133 5247 6262 7629 9092
1554 3149 5296 6362 7799 9168

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:22/01/23

DAY - ROSA SERIES Dr No:170
1st Prize Rs.100000/- 475337
2nd Prize Rs.7000/- 82126
3rd Prize Rs.3500/-
01360 18958 21600 34736 41577
62340 75664 78198 83907 84537
4th Prize Rs.200/-
0623 1191 1272 1458 1502 2098 4951
5444 8672 9362
5th Prize Rs.100/-
0732 1432 2199 2698 4901 5021 7397
8014 9608 9876
6th Prize Rs.50/-
0071 1429 2828 4785 6163 7464 9263
0115 1628 3200 5026 6263 7516 9264
0251 1630 3272 5053 6276 7655 9301
0253 1715 3305 5075 6484 7774 9412
0408 1727 3442 5106 6525 7807 9578
0626 1932 3511 5107 6621 7904 9655
0697 1995 3533 5275 6700 7916 9663
0738 2019 3634 5385 6732 7947 9673
0771 2114 3644 5490 6802 8211 9785
0953 2189 4041 5543 7109 8328 9912
0954 2556 4163 5587 7198 8412
1003 2612 4375 5599 7212 8433
1059 2614 4492 5721 7254 8662
1159 2660 4539 5849 7323 9128
1372 2705 4643 6131 7416 9195

DAY - DEAR SERIES Dr No:170
1st Prize Rs.100000/- 176275
2nd Prize Rs.7000/- 82354
3rd Prize Rs.3500/-
02576 13539 27451 41396 46807
47054 52636 54237 76326 88629
4th Prize Rs.200/-
1223 1277 2502 2727 2748 6103 6646
7727 8994 9789
5th Prize Rs.100/-
1187 1229 1727 2866 4055 7261 7678
7988 8037 9802
6th Prize Rs.50/-
0010 2026 3421 4331 5898 7331 8929
0026 2062 3488 4518 5929 7472 8941
0150 2144 3498 4620 5989 7553 8961
0349 2324 3580 4650 6023 7650 9162
0371 2360 3732 4737 6110 7947 9302
0477 2430 3778 4740 6116 7986 9456
0708 2538 3827 4751 6318 8181 9533
1154 2612 3882 4761 6407 8380 9764
1237 2851 3920 4824 6433 8403 9779
1439 2944 3957 4983 6531 8475 9877
1591 2975 4127 5017 6730 8547
1699 3233 4177 5137 6739 8575
1729 3345 4209 5242 6968 8650
1759 3357 4273 5429 7121 8711
1875 3374 4317 5521 7166 8776

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:22/01/23

DAY - THANGAM SERIES Dr No:170
1st Prize Rs.100000/- 874281
2nd Prize Rs.7000/- 72243
3rd Prize Rs.3500/-
03914 08832 17570 21458 27507
34545 41507 55755 67781 84634
4th Prize Rs.200/-
1457 2096 2321 2366 3007 4806 5203
5697 6137 7116
5th Prize Rs.100/-
2728 4660 4687 7018 7077 7244 7490
8270 8658 8915
6th Prize Rs.50/-
0012 1542 2881 4633 6324 7743 9041
0066 1564 3011 4711 6326 7874 9167
0098 1659 3027 4858 6373 7905 9437
0115 1719 3066 4924 6382 7926 9538
0419 1746 3112 4966 6384 8054 9587
0429 1756 3206 5219 6443 8074 9762
0438 1787 3811 5230 6541 8203 9843
0442 1801 4011 5340 6564 8242 9864
0460 1872 4034 5367 6644 8540 9898
0479 1980 4208 5413 6669 8577 9918
0499 2001 4261 5640 6677 8667
0790 2125 4262 5818 6700 8827
1018 2287 4336 6003 7015 8831
1332 2459 4509 6022 7270 8952
1337 2569 4607 6144 7563 9028

DAY - VAIRAM SERIES Dr No:29
1st Prize Rs.50000/- 768624
2nd Prize Rs.7000/- 94148
3rd Prize Rs.3500/-
06352 09173 12164 12186 12945
31389 54368 66144 74792 85509
4th Prize Rs.200/-
2054 2067 2300 2683 2915 6270 7608
7990 8887 8895
5th Prize Rs.100/-
0860 2102 2853 4093 4701 4983 5146
5978 7896 8815
6th Prize Rs.50/-
0034 1439 3286 4993 6318 7425 9021
0128 1592 3321 5054 6408 7578 9058
0209 1630 3492 5104 6619 7701 9116
0257 1798 3543 5167 6634 7709 9294
0285 2000 3721 5183 6696 7967 9427
0306 2220 3741 5219 6762 8069 9471
0595 2570 3751 5372 6947 8072 9656
0672 2772 3772 5542 7061 8234 9826
0800 2847 4058 5656 7131 8254 9855
0815 2865 4100 5663 7140 8296 9966
0863 2963 4308 5696 7160 8647
0901 2981 4343 5922 7176 8661
0985 2984 4493 5973 7204 8732
1041 3140 4561 6007 7246 8753
1312 3165 4819 6128 7304 8883

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:22/01/23

DAY - NALLANERAM SERIES Dr No:170
1st Prize Rs.50000/- 977277
2nd Prize Rs.7000/- 33786
3rd Prize Rs.3500/-
01010 25031 29399 29777 32184
45301 48414 59917 60596 92017
4th Prize Rs.200/-
0654 3752 3893 4035 4189 4479 7257
7617 7875 9579
5th Prize Rs.100/-
1603 3167 5296 5798 6272 6790 7790
7897 8649 9098
6th Prize Rs.50/-
0066 1861 3267 5170 6528 8504 9452
0069 1870 3312 5231 6619 8624 9465
0165 1992 3481 5277 6722 8692 9472
0312 2028 3518 5303 6780 8748 9562
0353 2149 3625 5383 6787 8759 9710
0374 2170 3629 5451 6826 8885 9733
0427 2198 3856 5473 6999 8920 9764
0634 2199 4096 5676 7173 8946 9885
0646 2388 4132 5838 7550 8964 9906
1490 2601 4289 5847 7561 9024 9993
1563 2670 4338 5956 7692 9156
1593 2756 4375 5997 7730 9169
1651 2845 4599 6232 8039 9202
1695 2911 4910 6420 8422 9249
1830 3027 4942 6484 8466 9354

DAY - MANI SERIES Dr No:29
1st Prize Rs.50000/- 492285
2nd Prize Rs.7000/- 01124
3rd Prize Rs.3500/-
00411 00711 14137 14704 15926
29981 40361 86041 90762 97322
4th Prize Rs.200/-
0093 3393 3861 5350 6744 7293 7296
9109 9255 9772
5th Prize Rs.100/-
0312 1112 1180 2953 3532 3779 5212
5484 5796 9177
6th Prize Rs.50/-
0046 1650 3092 4817 6355 7699 8775
0339 1678 3499 4879 6376 7717 8778
0348 1873 3523 4911 6501 7800 8820
0372 2155 3548 4995 6604 8036 8825
0423 2184 3549 5010 6606 8146 9014
0570 2194 3868 5063 6709 8163 9182
0774 2345 3907 5314 6814 8294 9184
0859 2501 3937 5416 7116 8311 9252
0937 2772 4003 5455 7256 8394 9289
1007 2777 4061 5672 7316 8411 9795
1172 2925 4122 5685 7457 8441
1210 2932 4124 5739 7603 8580
1290 2985 4380 5776 7616 8600
1470 2998 4400 5962 7673 8612
1550 3005 4513 6254 7683 8772

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:22/01/23

DAY - KUMARAN SERIES Dr No:170
1st Prize Rs.50000/- 737164
2nd Prize Rs.7000/- 34123
3rd Prize Rs.3500/-
21304 27587 30584 31963 34903
42602 48512 48621 68516 95366
4th Prize Rs.200/-
3404 5450 5726 7645 7917 8130 8286
8411 9445 9956
5th Prize Rs.100/-
2133 2705 4117 4712 5120 6326 7022
7429 8244 9785
6th Prize Rs.50/-
0129 1564 3183 4718 6113 7568 8975
0232 1578 3202 4849 6245 7924 9010
0385 1645 3234 4976 6349 8004 9085
0487 1651 3361 5012 6446 8033 9243
0523 1680 3372 5030 6447 8055 9332
0537 1825 3673 5173 6552 8239 9359
0613 2005 3970 5236 6651 8280 9385
0660 2088 4079 5327 6654 8370 9772
0678 2608 4099 5493 6664 8562 9892
0699 2670 4354 5522 6801 8622 9904
0885 2739 4404 5548 6914 8627
1166 2762 4467 5584 6994 8678
1219 2824 4469 5922 7356 8754
1247 3013 4474 6081 7382 8760
1314 3124 4557 6096 7524 8903

DAY - VISHNU SERIES Dr No:170
1st Prize Rs.50000/- 638330
2nd Prize Rs.7000/- 47298
3rd Prize Rs.3500/-
06062 24650 37488 40296 54450
56514 59623 64360 90000 91708
4th Prize Rs.200/-
0423 0476 2182 2540 3715 3753 5959
8243 9165 9336
5th Prize Rs.100/-
0570 2005 3445 3643 3680 4897 5172
5483 7439 9121
6th Prize Rs.50/-
0056 1239 1946 3664 4794 6556 8635
0256 1240 2174 3703 4938 6597 8695
0395 1310 2253 3746 4950 6755 8792
0443 1361 2327 3788 5397 6872 8965
0451 1405 2374 3807 5744 6962 9149
0474 1426 2536 3960 5809 7133 9213
0533 1522 2697 3986 5815 7299 9220
0610 1560 2785 4004 5828 7345 9453
0712 1564 2999 4219 5838 7486 9749
0982 1622 3155 4227 5953 7631 9916
1030 1655 3199 4344 6248 8103
1041 1682 3514 4508 6299 8226
1078 1709 3551 4565 6364 8297
1172 1788 3580 4619 6439 8494
1197 1911 3602 4656 6525 8520

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:22/01/23

SWARNALAXMI SERIES Dr No:170
1st Prize Rs.50000/- 258954
2nd Prize Rs.7000/- 71526
3rd Prize Rs.3500/-
14536 25628 36930 47145 58444
69323 69829 71216 82445 93346
4th Prize Rs.200/-
2120 3751 4339 4919 5544 6502 6862
7475 7732 8021
5th Prize Rs.100/-
0782 1464 1618 1981 3930 4148 5319
8701 9557 9700
6th Prize Rs.50/-
0006 1369 2578 4756 6054 7476 8915
0181 1474 2759 4814 6069 7559 8984
0331 1586 2833 4879 6157 7850 9118
0484 1616 2959 4918 6213 7880 9306
0648 1659 3133 4943 6230 7901 9324
0716 1852 3143 4955 6492 7935 9463
0783 1985 3214 5147 6521 7983 9492
0910 2170 3222 5197 6723 7988 9834
0940 2194 3372 5202 6838 8095 9954
1038 2283 3390 5244 6854 8101 9957
1046 2311 3404 5482 6949 8343
1191 2452 3410 5682 6973 8484
1212 2474 3927 5771 7108 8611
1333 2475 4173 5810 7269 8824
1366 2524 4708 5989 7359 8907

DAY - LION SERIES Dr No:29
1st Prize Rs.50000/- 135766
2nd Prize Rs.7000/- 68102
3rd Prize Rs.3500/-
13959 24378 35377 46315 46944
57666 68364 79619 81521 92432
4th Prize Rs.200/-
0222 0752 2166 4045 4189 4320 4750
4972 5509 9380
5th Prize Rs.100/-
0457 0895 4267 4482 5294 5405 6450
7414 7652 8663
6th Prize Rs.50/-
0066 1393 2890 4306 5679 7135 9149
0140 1556 2931 4384 5757 7164 9163
0159 1692 3060 4405 5817 7345 9165
0723 1698 3070 4634 5959 7503 9192
0900 1713 3239 4638 6050 7539 9263
1076 1725 3269 4668 6145 7596 9405
1167 1794 3332 4708 6327 7738 9454
1171 1937 3507 4744 6356 7777 9638
1191 2360 3527 4745 6492 8535 9732
1194 2456 3650 5018 6549 8641 9798
1207 2471 3902 5046 6809 8694
1291 2545 3971 5430 6825 8859
1297 2582 4011 5549 6834 8979
1305 2840 4098 5567 6996 9057
1378 2878 4238 5571 7064 9124

# భారత మాతకు మహాహారతి

ఏమాత్రం సందేహంలేదు. పీపుల్స్ ప్లాజాలో నేత్రపర్వం, అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత మాజీ ఉపరాష్ట్రపతి డా. ముప్పవరపు వెంకయ్యనాయుడు, విశిష్ట అతిథిగా ఫౌండర్ ఆర్ట్ ఆఫ్ లివింగ్ రవిశంకర్, చింతల రామచంద్రారెడ్డి, గౌతమ్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి.కిషన్‌రెడ్డి స్వాగతోపన్యాసంలో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో ఒకటైన వసుదైక కుటుంబ స్ఫూర్తిని భారతమాత మహాహారతి మరోమారు ప్రపంచానికి కళ్లకుకట్టిందన్నారు. అనంతరం ఎం.వెంకయ్యనాయుడు ప్రసంగిస్తూ భారతీయులు ఏనాడూ దేశవిస్తీర్ణ కోసం యుద్ధాలు చేయలేదని, కళాసంపద ప్రపంచానికి ఒక తల్లిలాంటిదని, మన దేశానికి వ్యాపారం కోసం వచ్చిన బ్రిటిష్ వారు మన సంపదను దోచుకొని వెళ్లారని, ఆర్థిక సంబంధాలను, భారత గొప్ప సంస్కృతిని నాశనం చేశారని వాపోయారు. యువత భారతదేశ ఉన్నత సంస్కృతిని తెలుసుకొని స్ఫూర్తినిపొందాలని వెంకయ్యనాయుడు పిలుపునిస్తూ కన్న తల్లిని, పుట్టిన భారత భూమిని, అమ్మభాషను ఎప్పుడూ మరవవద్దని హితవుపలికారు. మన చరిత్ర వాస్తవ పరిస్థితికి అనుగుణంగా తిరగరాసుకోవాలని, కులమత వర్గ పేరుతో ఉండే దుర్మార్గ శక్తులను దూరం పెట్టాలని, ఈ మహాహారతి 135కోట్ల జనాభాకు హారతి కార్యక్రమమని అభివర్ణించారు. మన మధ్య అసమానతలు విడనాడి సమైక్యంగా ముందుకుపోవడానికి అందరూ కృషిచేయాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమానికి నగరంలో వివిధ విద్యాసంస్థల నుండి అధికసంఖ్యలో తరలివచ్చిన విద్యార్థులు త్రివర్ణపతాకాన్ని చేతబూని ఎంతో ఆనందోత్సాహాలతో మహాహారతి కార్యక్రమంలో పాల్గొని తమ దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా 3వేలకుపైగా బాలబాలికలు భారతమాత వేషధారణతో పాల్గొనగా జాతీయస్థాయి వివిధరాష్ట్రాలకు చెందిన కళాకారులు దేశభక్తిని మేల్కొల్పేలా అనేక సాంస్కృతిక ప్రదర్శనలు అత్యంత శోభాయమానంగా ప్రదర్శింపబడి మంత్రముగ్ధులను చేశాయి. గత 5 సంవత్సరాలుగా జరుగుతున్న మహాహారతి కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకోవడమే కాకుండా విశ్వవ్యాప్తంగా ఉన్న యావత్ హిందువులు పెద్దయెత్తున ప్రశంసలు కురిపిస్తున్న ఈ కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటుదక్కించుకోవడం విశేషం.

# ప్రగతిభవన్ ముట్టడికి టీచర్ల యత్నం

తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 317 జీవో బాధిత ఉపాధ్యాయులు ఒక్కసారిగా ప్రగతి భవన్ ముట్టడికి చేరుకోవడంతో పోలీసులు వారిని అడ్డుకొని అరెస్టు చేశారు. ప్రగతి భవన్ ముట్టడికి ప్రయత్నించిన ఉపాధ్యాయులను అరెస్టు చేయడానికి పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. ఉపాధ్యాయుల ఆందోళన.. పోలీసుల అరెస్టులతో ప్రగతి భవన్ వద్ద కొద్దిసేపు ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఉపాధ్యాయుల ఆందోళనతో ట్రాఫిక్ జామైంది.ప్రగతి భవన్ ముట్టడికి వచ్చిన ఉపాధ్యాయులను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేసి ఉప్పల్‌తోపాటు వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. 317 జీవో మూలంగా జరిగిన బదలీల కారణంగా తాము తమ స్థానికతను కోల్పోయినట్టు తెలిపారు.

సీఎం కేసీఆర్ స్వయంగా అసెంబ్లీలో ఏ ప్రాంత ఉద్యోగి.. అదే ప్రాంతంలో ఉండేలా చూస్తామని చెప్పారని.. కానీ 317 జీవో మూలంగా తాము ఒక జిల్లాలో పుట్టిపెరిగి.. ఉద్యోగం సాధించిన తరువాత ఇప్పుడు 317 జీవో మూలంగా జరిగిన బదలీల్లో స్థానికత కోల్పోయి వేరే జిల్లాకు బదలీ చేయబడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల్లో భార్య ఒక జిల్లాకు.. భర్త ఒక జిల్లాకు కేటాయించబడిన వారు కూడా ఉన్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా కలగజేసుకొని తమకు న్యాయం జరిగేలా చూడాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# గణతంత్ర వేడుకలకు హైఅలర్ట్

వేస్తామని ఖలిస్తాన్ ఉగ్రవాదులు హెచ్చరించిన నేపథ్యంలో ఢిల్లీతో పా టు పంజాబ్‌లో భారీ భద్రతను ఏర్పాటు చేశారు. మరోవైపు కేంద్రం హెచ్చరికల నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా గణతంత్ర వేడుకలకు పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాట్లు చేసింది. దీంతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో జరిగే అధికారిక వేడుకలకు కూడా భద్రతను పెంచారు. మరోవైపు గణతంత్ర దినోత్సవాలను పురస్కరిం చుకుని విమానాశ్రయాలలో కూడా బందోబస్తును పెంచారు. హైదరాబాద్‌లో శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో తనిఖీలను పెంచారు. జా గిలాలచే భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

పేలుడు పదార్థాలను కనుగొనేందుకు తర్ఫీదు పొందిన జాగిలాలను రంగంలో దించారు. రన్‌వే ప్రాంతం, కార్గో సర్వీసు విభాగంతో పాటు విమానాశ్రయ సిబ్బందిని కూడా తనిఖీ చేశాకే అనుమతిస్తున్నారు. మరోవైపు శంషాబాద్‌తో పాటు బేగంపేట్, రక్షణ శాఖ ఆధీనంలోని దుండిగల్, హ కీంపేట్ విమానాశ్రయాల వద్ద కూడా భద్రతను పెంచారు. బేగంపేట్ విమానాశ్రయం లో వైమానిక దళం, నావికా దళానికి చెందిన విమానాలతో పాటు తెలంగాణ స ర్కారుకు చెందిన హెలికాప్టర్లు వుంచే హ్యాంగర్ల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు.

**మావోయిస్టుల బ్లాక్ డే సందర్భంగా సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం**


ఇదిలావుండగా గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకుని మావోయిస్టులు బ్లాక్ డే పాటించడం తెలిసిందే. ఇటీవల రాష్ట్ర సరిహద్దులో గల మహారాష్ట్ర, ఛత్తీస్‌గడ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్లలో పది మందికి పైగా నక్సలైట్లు మరణించడంతో నక్సలైట్లు ప్రతీకార చర్యలకు పాల్పడే వీలుందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. దీంతో మహా రాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర సరిహద్దుల్లో నక్సలైట్ల ప్రాబల్యం వున్న గ్రామాలలో పోలీసు శాఖ భద్రతను కట్టుదిట్టం చేసింది. గణతంత్ర దినోత్సవాల కోసం జరిగే భద్రతా ఏర్పాట్లను ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలిస్తున్నారు.

# హైదరాబాద్‌లో ఏపి కాపు నేతల భేటీ

టిడిపి,జనసేనకే ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి ఉండాలనేది కాపు సంక్షేమ సేన ప్రధాన డిమాండ్ అని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర జనాభాలో 22శాతం ఉన్న కాపు సామాజిక వర్గానికి రాజ్యాధికారం దక్కాలని అంటే సిఎం పదవేనని హరిరామ జోగయ్య పేర్కొన్నారు.

# ఇదే చివరి ఛాన్స్

రిజర్వేషన్లకు అమలు కాకుండా కుట్ర చేశారన్నారు. తండాలో నిధులు ఇవ్వకుండా ఆదివాసీప్రాంతాల అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. బిజెపి అధికారంలోకి వస్తే దేశం గర్వపడేలా నాగోబా జాతరను ఘనంగా నిర్వహిస్తామని ప్రకటించారు. నిలువనీడలేని వాళ్లందరికి ఇండ్లు నిర్మిస్తాం...



ఆదివారం జోడేఘాట్‌లో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న ప్రజలు

రైతులకు పంట నష్టపరిహారం అందిస్తామని చెప్పారు.

-కేంద్ర గిరిజన శాఖ మంత్రి అర్జున్ ముండాతో కలిసి ఈ రోజు ఉదయం నాగోబా జాతరకు విచ్చేసిన బండి సంజయ్ నాగోబా ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ వందనంతో అర్జున్ ముండా, బండి సంజయ్‌లకు అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. మెస్రం వంశం పక్షాన బండి సంజయ్‌కు, అర్జున్ ముండాకు ఆదివాసిలు స్వాగతం పలికారు. బండి సంజయ్ రాకతో నాగోబా జాతరకు పెద్ద ఎత్తున బిజేపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు.అనంతరం కేస్లాపూర్ నాగోబా జాతర దర్బార్ కు హాజరై ఆదివాసీలను ఉద్దేశించి ప్రసంగించారు.

**బహిరంగ సభలోని ముఖ్యాంశాలు...**

-అందరికి నాగోబా జాతర శుభాకాంక్షలు.

నాగోబాను సందర్శించి ఆశీర్వాదం తీసుకోవడానికి మేం ఇక్కడికి వచ్చాం.

-దేశంలోనే అతిపెద్ద 2వ జాతర నాగోబా. ఇక్కడికి వచ్చి నాగోబాను సందర్శించుకోవడం పూర్వ జనన్మసుక్రుతం.

-ప్రతి ఒక్కరిలో దేవాన్ని తలిచి కొలిచి పూజించే ధర్మమే హిందూ ధర్మం, సర్వేజన సుఃనోభవంతు అనే మన హిందూ ధర్మంలో పుట్టడం మన అదృష్టం.

-ఇంత పెద్ద నాగోబా జాతరకు 5 రాష్ట్రాల నుండి జనం వస్తున్నారు. ఆదివాసీలకు అత్యంత పవిత్రమైన పండుగకు ఎలాంటి ఏర్పాట్లు, సౌకర్యాలు లేకపోడం బాధాకరం. కనీసం ఈ జాతరకు సీఎం కేసిఆర్ ఎన్నడూ రాడు.ఎజల్ జమీన్ జంగల్ నినాదామిచ్చి కొమురం భీం వారసులు నిర్వహించుకునే గొప్ప పండుగకు సౌక ర్యాలు కల్పించడం లేదు.

-తెలంగాణ ప్రజలను రాచిరంపాన పెట్టిన నిజాం వారసుడు పరాయి దేశంలో చనిపోతే హైదరాబాద్‌కు తీసుకొచ్చి అత్యున్నత అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తున్న కేసిఆర్ ఆదివాసీలను ఎందుకు పట్టించుకోవడం లేదు?

-జోడేఘాట్‌కు రూ.100 కోట్లు ఇస్తానని హామీ ఇచ్చి మాట తప్పిన కేసిఆర్.. నాగోబా ఆలయ అభివృద్ధిని పూర్తిగా విస్మరించారు. మెస్రం వంశీయులే తలా రూ.5 వేల, 10వుల చొప్పున విరాళాలు సేకరించి ఆలయాన్ని నిరిన్మంచు కున్నారంటే కేసిఆర్‌కు ఆదివాసిలంటే ఎంత చులకనో అర్థమవుతుంది.

-ఈ జిల్లాలో మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు లేవు. ఆసుపత్రులు లేవు, కాళేశ్వరం పేరుతో మాత్రం దోచుకుతిన్నాడు.

-ఇక్కడ పోడు భూముల సమస్య తీవ్రంగా ఉంది. కుర్చీ వేసుకుని పట్టాలిస్తానని కేసిఆర్ పత్తా లేడు. అటవీ అధికారులకు, గిరిజనులకు మధ్య కొట్లాట పెడుతున్నాడు. పంట చేతికొచ్చే సమయానికి ఫారెస్ట్ అధికారులను ఉసిలిగొల్పి లాఠీఛార్జ్ చేసి కేసులు పెట్టి జైలుకు పంపిన దురాన్మర్గుడు కేసిఆర్.

-తండాలను గ్రామ పంచాయతీలను చేసిన కేసిఆర్ ఇప్పటికి అదనంగా పైసా ఇచ్చిన దాఖలాల్లేవు. పైగా పంచాయతీల్లో కేంద్రం నేరుగా నిధులు పంపితే... సర్పంచులకు తెలియకుండా ఆ నిధులను తస్కరించిన దొంగ కేసిఆర్. దండుపాళ్యం ముఠా నాయకుడు కేసిఆర్.

-కేసిఆర్ ప్రభుత్వం అన్ని వర్గాలను, జాతులను మోసం చేవారు. ప్రజలకు అర్థం కావడంతో దివాళా తీసిన కంపెనీ మాదిరిగా టీఆర్ఎస్ పేరున ఎత్తేసి బీఆర్ఎస్ పేరుతో కొత్త దుకాణం తెరిచారు. తెలంగాణ నినాదాన్ని వాడుకుని జ తెలంగాణ అని ఊతెత్తని ద్రోహి కేసిఆర్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి. ఒక్కసారి బిజేపికి అవకాశమివ్వండి. అధికారంలోకి వచ్చాక నాగోబా జాతరను దేశ ప్రజలు గర్వించేలా, గిరిజన జాతి అబ్బురపడేలా ఘనంగా నిర్వహించి తీరుతాం.వచ్చే ఏడాది బిజేపీ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే నాగోబా జాతరను అఇకారికంగా జరపడంతో పాటు ఆదివాసీలు గర్వపడేలా భక్తియుత ధార్మిక వాతవరణంలో ఘనంగా నిర్వహిస్తాం.. బిజేపీ అధికారంలోకి వచ్చాక పేదలందరికి ఉచితంగా నాణ్యమైనా విద్య, వైద్యంతోపాటు నిలువనీడలేని వాళ్లందరికి ఇండ్లను నిర్మిస్తాం. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తాం. గిరిజన జాతి ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తాం బిజేపిని గెలిపించండి అని తన ప్రసంగంలో చెప్పకనే చెప్పాడు.

## వారం - వర్జ్యం

**23-1-2023 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి ఉత్తరాషాఢ

విదియ రా.10-29; ధనిష్ఠ తె.04-35

వర్జ్యం ఉ.09-56 ల 11-25

రా.కా.ఉ.7-30 - 9-00 వ

యమగండం ఉ.10-30 ల 12-00 వ

దుర్ముహూర్తం మ.12-24 ల 1-12; మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** విద్యార్థులకు శుభ యోగం. విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**వృషభం:** సాహితీ మిత్రులను కలుస్తారు. ఆరోగ్య సలహాలు-సూచనలు పాటించండి.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కర్కాటకం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. శత్రువులు మిత్రులవుతారు.

**సింహం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. ఊహించని వార్తలు వింటారు.

**కన్య:** దేశాంతర ప్రయాణ సూచన. ఆలోచనలు స్థిరంగా ఉంటాయి. గృహ ప్రాప్తి.

**తుల:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. సాహిత్య సభల్లో పాల్గొంటారు.

**వృశ్చికం:** ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. చిరకాల కోరిక తీరుతుంది.

**ధనుస్సు:** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం. దుర్వ్యసనాలకు దూరంగా వుంటే మంచిది.

**మకరం:** మొండి బకాయిలు వసూలు. వృత్తి రంగాల్లో వున్నవారికి పోటీ.

**కుంభం:** చిరు వ్యాపారులకు సామాన్యం. కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం.

**మీనం:** వృధా ఖర్చులను నియంత్రిస్తారు. విద్యార్థులకు శుభ యోగం. గృహ యోగం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కాలిఫోర్నియాలో కాల్పులు, 10మంది మృతి

జరిగిన వీధిలో సియాంగ్ వాన్‌చాయి అనే వ్యక్తి రెస్టారెంట్‌ను నిర్వహిస్తున్నారు. రాత్రి ముగ్గురు వ్యక్తులు ప్రాణభయంతో రెస్టారెంట్లోకి వచ్చి తలుపులు వేసుకున్నారని, బయట నుంచి ఓ వ్యక్తి కాల్పులు జరిపాడని సియాంగ్ తెలిపారు.

ఆ సాయుధుడి వద్ద భారీగా మందుగుండు ఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఘటన జరిగిన వెంటనే పోలీసులు అక్కడికి చేరుకున్నారు. గాయపడినవారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు.

# ఐఎఎస్, ఐపిఎస్ అధికారులకు సైతం కానరాని భద్రత

## స్మితాసబర్వాల్ నివాసం వద్ద చొరబాటులో వెలుగు చూసిన భద్రతా వైఫల్యం

### ఇళ్లలో ఉండేవారు తాళాలు వేసుకోవాలి: ఐఎఎస్ అధికారిణి ట్వీట్

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** నగరంలో ఐఎఎస్, ఐపిఎస్ అధికారులతో పాటు ఇతర వివిఐపిలు వుండే గ్రేటెడ్ కమ్యూనిటీ విల్లాలలో భద్రత సవ్యంగా వుం డడం లేదని మరోమారు తేలిపోయింది. సిఎం కెసిఆర్ పేషీలో కార్యదర్శి హోదాలో వున్న సీనియర్ ఐఎఎస్ అధికారిణి స్మిత సబర్వాల్ వుంటున్న యూసుఫ్‌గూడలోని ప్లెజెంట్ వ్యాలీలో మూడు రోజుల క్రితం ఆమె ఇంట్లోకి అర్ధరాత్రి వేళ ఓ డిప్యూటీ తాహసీల్దార్ చొరబడిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ ఘటనపై వెంటనే స్పందించిన జూబ్లీహిల్స్ పోలీసులు స్మిత సబర్వాల్ ఇంట్లోకి చొరబడిన డిప్యూటీ తాహసీల్దార్‌తో పాటు అతని వెంట వున్న మరో వ్యక్తిని అరెస్టు చేశారు. ఆల స్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన ఇప్పుడు ప్రముఖులు వుండే ప్రాంతంలో అక్కడ వుండే ప్రైవేటు సెక్యూరిటీతో పాటు పోలీసు భద్రతను ప్రశ్నార్థకం చేసింది. స్మితసబర్వాల్ ఇంట్లోకి చొరబడిన వ్యక్తి ఏదైనా ఆయుధంతో వచ్చి వుంటే పరిస్థితి ఏమిటనే దానిపై పోలీసులే సమాధానం చెప్పాలి.

హైదరాబాద్ నగరంలో అనేకచోట్ల మంత్రులు, ఎంఎల్ఎలు, జడ్జిలు, ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్ అధికారుల నివాసాలు వుండడం తెలిసిందే. ఈ ప్రాంతాలలో పో లీసులు సొంతంగా భద్రత కల్పిస్తారు. ఇదే సమయంలో కొందరు మంత్రులు లేదా ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు ఇతర ప్రముఖులు సర్కారు ఏర్పాటు చేసిన అధికారిక నివాస ప్రాంగణాల్లో వుండకుండా సొంతంగా మరోచోట గ్రేటెడ్ కమ్యూనిటీ ప్రాంతాలు లేదా వ్యక్తిగతంగా నిర్మించుకున్న ఇళ్లలో వుంటే అక్కడ ప్రైవేటు సెక్యూరిటీతో పా టు సంబంధిత పోలీసు విభాగాలు భద్రత కల్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఉదాహరణకు గ్రేటెడ్ కమ్యూనిటీ ప్రాంతాలనే తీసుకుంటే జంట నగరాలు, శివారు ప్రాంతాలలో పదుల సంఖ్యలో ఇటువంటివి వున్నాయి. ఇక్కడ భద్రత వ్యవస్థ పటిష్టంగా వుంటుంది. ఇందులోకి వెళ్లేందుకు, వచ్చేందుకు ఒకే ప్రవేశ మార్గం వుంటుంది. ఈ మార్గం గుండానే ఎవరైనా రాకపోకలు సాగించాల్సి వుంటుంది. ఇక ఈ ప్రాంతాలకు బయటివారు ఎవరైనా వస్తే వారు ఎవరి కోసం వచ్చారనే విషయం తెలుసుకుని స ంబంధిత వ్యక్తులతో మాట్లాడి వారు సరేనంటేనే లోపలికి ఇక్కడి ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది అనుమతిస్తుంటారు. ఇదే సమయంలో ప్రవేశ మార్గం వద్ద గల ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా బయటివారిని గ్రేటెడ్ కమ్యూనిటీలో వుండే ప్రముఖులు లైవ్‌లో చూసే అవకాశం వుంటుంది. ఇక గ్రేటర్ కమ్యూనిటీలో సంపన్న వర్గాల వారు కాకుం డా బ్యూరోక్రాట్లు, మంత్రులు, ఎంఎల్ఎలు వుంటే తప్పనిసరిగా పోలీసు భద్రత వుంటుంది.

పోలీసు భద్రత గ్రేటెడ్ కమ్యూనిటీ ప్రవేశ ద్వారం వద్ద లేకున్నా ప్రముఖు లు వుండే ఇళ్ల వద్ద కచ్చితంగా వుంటుంది. ఈ క్రమంలో గ్రేటెడ్ కమ్యూనిటీల వద్ద గల ప్రవేశ ద్వారం దాటుకుని బ్యూరోక్రాట్లు, మంత్రులు, ఎంఎల్ఎలు వుండే నివా సాల వద్దకు ఎవరైనా వస్తే వారిని అక్కడ బందోబస్తులో వున్న పోలీసులు కచ్చితంగా ఆపి వివరాలు కనుక్కొని, ముందుగా పిఎను కలవాలని సూచిస్తారు. ఇదే సమయ ంలో వచ్చిన వారిని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు. వీరుండే ప్రాంతాలలో మెటల్ డిటెక్టర్లు వుండడంతో ఒకవేళ ఎవరైనా ఆయుధాలు వెంట తెస్తే దొరికిపోయే అ వకాశం వుంటుంది. బ్యూరోక్రాట్లు, మంత్రులు, ఎంఎల్ఎలు వుండే గ్రేటెడ్ కమ్యూనిటీలలో భద్రత ఇంత పగడ్బందీగా వుండే తరుణంలో యూసుఫ్‌గూడలోని ప్లెజెంట్ వ్యాలీలో వుంటున్న ఐఎఎస్ అధికారిణి స్మిత సబర్వాల్ ఇంట్లోకి అర్ధరాత్రి వేళ ఓ వ్యక్తి చొరబడడం అక్కడి భద్రతా వైఫల్యాన్ని ఎత్తి చూపింది. స్మిత సబర్వాల్ ఇంటి కి పక్కనే సిటీ పోలీసు కమిషనర్ సి.వి ఆనంద్ ఇల్లు కూడా వుండడం విశేషం. వీరిద్దరితో పాటు 25 మంది వరకు ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు ఇదే వ్యాలీలో వుం టున్నారు. వీరితో పాటు ఇంకొందరు ప్రముఖులు కూడా ఇక్కడే నివసిస్తున్నారు.

ఇంత మంది బ్యూరోక్రాట్లు, ప్రముఖులు వుంటున్న ప్లెజెంట్ వ్యాలీలో భద్రత గుండు సున్నా తరహాలో వుండడం ఇప్పుడు పెద్ద చర్చనీయాంశంగా మారింది. గ్రేటెడ్ కమ్యూనిటీ భద్రతను దాటుకుని వచ్చిన డిప్యూటీ తాహసీల్దార్ ఏకంగా స్మిత సబర్వాల్ ఇంట్లోకి అర్ధరాత్రి వేళ చొరబడడం సంచలనం రేపింది. ఈ సమయంలో స్మిత సబర్వాల్ ఇంటి వద్ద వుండే భద్రతా సిబ్బంది ఏం చేస్తున్నారనేది ప్రశ్నగా మారింది. సిఎంఓ పేషీలో కార్యదర్శి హోదాలో వున్న స్మిత సబర్వాల్ ఇంటి వద్ద భద్రత వుండడం సహజమే. ఈ క్రమంలో ఆమె ఇంట్లోకి డిప్యూటీ తాహసీల్దార్ స్థాయి వ్యక్తి చొరబడడం అక్కడి భద్రతా వైఫల్యాన్ని ఎత్తి చూపింది. స్మిత సబర్వాల్ ఇంట్లోకి చొరబడిన వ్యక్తి ఏదైనా ఆయుధంతో వచ్చి వుంటే పరిస్థితి ఏమిటనే దానిపై పోలీసులే సమాధానం చెప్పాలి.

**గతంలోనూ అనేక ఘటనలు**

ఇదిలావుండగా స్మిత సబర్వాల్ ఇంట్లోకి అర్ధరాత్రి వేళ జరిగిన చొరబాటు తరహాలో గతంలో కూడా ఇటువంటి ఘటనలు జరిగాయి. కొన్ని నెలల క్రితం బంజారా హిల్స్‌లోని మంత్రుల నివాసంలో కరీంనగర్ జిల్లాకు చెందిన ఓ మంత్రి ఇంట్లోకి ఓ వ్యక్తి ఏకంగా కత్తితో ప్రవేశించి ఆయన గదిలోకి రావడం సంచలనం రేపింది.

ఈ ఘటనలో కత్తితో వచ్చిన వ్యక్తిని అరెస్టు చేశారు. దీని తరువాత మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మరో మంత్రి ఇంట్లో కూడా ఇలాంటి చొరబాటే జరగగా దీనికి కార కుడైన వ్యక్తిని కూడా అరెస్టు చేశారు. ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల నివాసాల వద్ద కూడా గతంలో ఇలాంటి చొరబాట్లు జరిగాయి. ఈ ఘటనలన్నీ అక్కడి భద్రతా వైఫల్యాలను బహిర్గతం చేశాయి. కాగా తన ఇంట్లో జరిగిన చొరబాటుపై స్మిత సబర్వాల్ ట్విట్‌లో పోస్టింగ్ పెడుతూ ఇళ్లలో వుండే వారు జాగ్రత్తగా వుండాలని, తాళా లు వేసుకోవాలని, అవసరం అయితే 100కు ఫోన్ చేయాలని కోరారు.



అగ్నిప్రమాదానికి గురైన భవనం

## అగ్నిప్రమాద ఘటనలో గల్లంతైన వారికోసం గాలింపు

**హైదరాబాద్ (అడ్డగుట్ట), జనవరి 22, ప్రభాతవార్త:** సనత్‌నగర్ నియోజకవర్గం రాంగోపాల్‌పేట్ డివిజన్ మినిస్టర్ రోడ్డులోని రాధా ఆర్కెడ్ భవనం (డెక్కన్ మాల్) అగ్ని ప్రమాద ఘటనలో గల్లంతైన ముగ్గురి ఆచూకీ ఇంకా తెలియరాదు. శనివారం ఒకరి మృత దేహానికి సంబంధించిన ఎముకలు దొరు కగా మరో ఇద్దరి ఆచూకీ దొరకలేదు. ప్రమాదం జరిగి 4 రోజులు గడుస్తున్న గల్లంతైన వారి ఆచూకీ దొరకకపోవడంతో వారి బంధు వులు, భయాందోళన చెందుతున్నారు.

పోలీసులు, ఫైర్ అధికారులు, డిఆర్ఎఫ్ సిబ్బంది ఆదివారం అగ్ని ప్రమాదానికి గురైన భవనం మొత్తం గాలించినా ఏ చిన్న అవశేషాలు క్లూస్, ఆధారాలు కూడా దొరకలేదు. కూలిపోయిన నస్లాబులు, రెండు షెల్లార్లు, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు 6 అంతసస్థులతో ఉన్న భవనంలో నాలుగు స్లాబులు వెనుక వైపు కూలి పోయాయి. అయితే అగ్ని ప్రమాదంలో ఇద్దరు నస్లాబు శిథిలాల కింద ఉండే అవకాశం ఉండవచ్చని ఫైర్ అధికారులు తెలుపుతున్నారు. కానీ ఆ ఇద్దరి మృతదేహాల ఆనవాల్లు కనిపించడం లేదు. భవనం పూర్తిగా కాలిపోయి దెబ్బతినడం వల్ల ఎప్పుడైన కూలిపోయే అవకాశం ఉందని, అందు వల్ల జిహెచ్ఎంసి, ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారు. అలాంటి పరిస్థితుల్లో బారీ బుల్డోజర్లు, జేసీబిలాంటి మిషన్లతో తొలగించాలని అధికారులు భవిస్తున్నారు. అగ్ని ప్రమాదానికి గురైన భవనాన్ని ఏలా కూల్చివేయాలో అధికారులు వివిధ కోణాల్లో ఆలోచిస్తున్నారు.

## ఎపికి బదలాయించిన సిఎస్ఎస్ నిధులు రూ.495 కోట్లు ఇప్పించండి



**కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు లేఖ**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 22:** సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ (సిఎస్ ఎస్) కింద 2014-15లో తెలంగాణకు హక్కుగా రావాల్సిన నిదులు రూ.495.20 కోట్లు పొరబాటున ఆంధ్రప్రదేశ్‌కు జమ చేశారని, వాటిని తిరిగి ఇప్పించాలని ఆర్థిక,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు కేంద్రాన్ని మరోసారి కోరారు. ఈ విషయంలపై ఇప్పటికే పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. తెలంగాణకు రావాల్సిన నిధులు ఇప్పించాలని ఆదివారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు మరోసారి లేఖ రాశారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత మొదటి సంవత్సరంలో (2014-15) కేంద్రం నుంచి వచ్చే నిధులను ఆంధ్రప్రదేశ్,తెలంగాణ మధ్య జనాభా ప్రాతిపదికన విభజించారని,అయినా పొరపాటున మొత్తం సిఎస్ఎస్ నిధులను ఆంధ్రప్రదేశ్‌కు విడుదల చేశారని గుర్తు చేశారు.దీంతో తెలంగాణ నష్ట పోయిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో పాటు అకౌంటెంట్ జనరల్ దృష్టికి తీసుకువెళ్లిందని పేర్కొన్నారు. ఎనిమిదేళ్లు గడుస్తున్నా రూ. 495.20 కోట్లను తెలంగాణకు ఇంకా సర్దుబాటు చేయలేదని పేర్కొన్నారు. ఈ విష యంపై అనేకసార్లు కేంద్రానికి ఉత్తరాలు రాశామని చెప్పారు. ఇప్పటికైనా ఎపికి పొరబాటున విడుదలచేసిన రూ.495కోట్లను తిరిగి తెలంగాణకు విడుదల చేసేలా కృషి చేయాలని నిర్మలా సీతారామన్‌ను కోరారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-2

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 22:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు బాగా తగ్గాయి. ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 2 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,474పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 3011 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,83,66,736 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,341మంది కోలుకోగా (99.51శాతం) ఆదివారం ముగ్గురు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 22కు చేరింది.ఆదివారం జిహెచ్ఎంసి పరిధిలో ఒక్క పాజిటీవ్ కేసు నమోదైంది.

## గంగమ్మ తల్లి.. నా బిడ్డను నాకివ్వు

**తల్లి కళ్లముందే గోదావరిలో మునిగి మృతి చెందిన యువకుడు**

**కాపాడుకోలేకోయిన కుటుంబసభ్యులు**

**హాజీపూర్, ప్రభాతవార్త :** తల్లి, తండ్రి కండ్ల ముందే కొడుకు గోదావరిలో గల్లంతై, మృతి చెందిన ఘటన హాజీపూర్ మండలంలోని ముల్కల్ల పుష్కర ఘాట్‌లో చోటుచేసుకుంది. కొడుకు మునిగి పోతున్న కాపాడుకోలేని నిచ్చల స్థితిలో తల్లిదండ్రులు... పూర్తిగా మునిగిన కొడుకు కనపడకపోయేసరికి ఓ గంగమ్మ నా కొడుకును నాకీయమ్మూ అంటూ తల్లి రోదించిన తీరు అక్కడి వారిని కలచివేసింది. ఓ బిట్టు రా బిట్టు అంటూ తల్లడిల్లిన తల్లి. నానమ్మ కర్మకాండకు గోదావరికి వచ్చిన సల్లం హర్షవర్ధన్ (20) గోదావరిలో స్నానం కోసం మునిగి గల్లంతయ్యాడు. మందమర్రి మండలం ఊరి రామకృష్ణాపూర్‌కు చెందిన సల్లం నారాయణ సింగరేణి ఉద్యోగి, కాసిపేట గనిలో విధులు నిర్వహిస్తున్నాడు. తొమ్మిది రోజుల క్రితం తన తల్లి పోసమ్మ మృతి చెందగా ఆదివారం కర్మకార్యక్రమాల కోసం భార్య స్వరూప, కూతురు పావని, కొడుకు హర్షవర్ధన్, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి ముల్కల్ల గోదావరికి వచ్చారు. నారాయణ తన తల్లి కర్మ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సమయంలో కొడుకు హర్షవర్ధన్ స్నానం కోసం గోదావరిలో దిగగా లోతు ఎక్కువ ఉండడంతో అరుస్తూ నీటిలో మునిగిపోయాడు. కుటుంబ సభ్యులు తేరుకునేలోపే మునిగిపోయాడు. కళ్ల ముందే కొడుకు మునిగి పోతుండడంతో తట్టుకోలేక తల్లి హృదయం తల్లడిల్లింది. గంగమ్మ తల్లికి మొక్కులు మొక్కుతూ రోదిస్తున్న తీరు అక్కడి వారిని కలచివేసినంది. సంఘటన స్థలానికి చేరుకున్న ఎమ్మార్వో రాజలింగం, ఎస్సై ఉదయ్ కిరణ్, ఎంపిపి మందపల్ల స్వర్ణలత, సర్పంచ్ మంచాల శ్రీనివాస్‌లు గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టగా రాత్రి 7 గంటల సమయంలో హర్షవర్ధన్ మృతదేహం లభించింది. హర్షవర్ధన్ సిసిసి సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలలో మైనింగ్ డిప్లమా మూడో సంవత్సరం చదువుచున్నాడు.

**హెచ్చరిక బోర్డ్ లేకపోవడమే కారణమా..**

జిల్లా కేంద్రానికి దగ్గరలో ఉండటం, ఘాట్ వరకు రోడ్డు సౌకర్యం ఉండడం, దగ్గరలోనే నీళ్లు ఉండడంతో ముల్కల్ల పుష్కర ఘాట్‌కు నిత్యం వందల మంది పుణ్య స్నానాలు, కర్మ కార్యక్రమాల కోసం వస్తుంటారు. గోదావరిలో లోతు ఎక్కువ ఉండటంతో కనీసం అక్కడం హెచ్చరిక బోర్డ్ కూడా లేకపోవడంతోనే హర్షవర్ధన్ మృతి చెందాడని కుటుంబ సభ్యులు అంటున్నారు. లోకు ఎక్కువ ఉందని తెలియకపోవడంతో నా కొడుకు నీటిలో మునిగి చనిపోయాడని హర్షవర్ధన్ తల్లి ఆరోపిస్తుంది.

## ప్రపంచంలోకెల్లా గొప్ప విప్లవయోధుడు ‘చేగువేరా’

### వీరుడి కూతురు డా. అలైదా గువేరా

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జనవరి 22, ప్రభాతవార్త :** సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిద్దాం! ప్రపంచ శాంతిని కాపాడుకుందామని నినదిస్తూ ప్రపంచ విప్లవయోధుడు చే గువేరా కూతురు డా. అలైదా గువేరా, మనవరాలు ప్రొఫెసర్ ఎస్తేఫానియా గువేరాల హైదరాబాద్ పర్యటనను పురస్కరించుకొని నేషనల్ కమిటీ ఫర్ సాలిడారిటీ విత్ క్యూబా ఆధ్వర్యంలో క్యూబా సంఘీభావ సభ ఆదివారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా చే గువేరా కూతురు డా. అలైదా గువేరా, మనవరాలు ప్రొఫెసర్ ఎస్తేఫానియా గువేరా మాట్లాడుతూ క్యూబాపై చట్టవిరుద్ధమైన ఆర్థిక దిగ్బంధానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. క్యూబా ప్రజలపై జాతి పుట్టుకపై ఎలాంటి వివక్షత లేదని స్పష్టం చేస్తూ క్యూబాపై ఈ దురాగతం లేకపోతే క్యూబా మరింతగా అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. బలమైన సామ్రాజ్యవాద దేశ సరిహద్దుల దగ్గరున్న చిన్న దేశమైన క్యూబా ప్రపంచశాంతిని కాపాడడంలో ఊహించని దానికంటే ఎక్కువపాత్ర పోషించిందని పేర్కొన్నారు. ప్రజలతో ఎల్లవేళలా పరస్పర తత్సంబంధాల కోసం చే గువేరా స్వచ్ఛంద సేవలో కూడా పాల్గొనే వారిని వారు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. వినోద్‌కుమార్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు, వాగ్గేయకారుడు, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, అరుణోదయ సంస్థ అధ్యక్షురాలు, ప్రజాకళాకారిణి విమలక్క, ప్రజాయుద్ధనౌక గద్దర్, హరగోపాల్, పిఓడబ్ల్యు సంధ్య, డా. సుధాకర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డా. అలైదా గువేరాను ఘనంగా సత్కరించారు.




డా. అలైదా గువేరాను ఘనంగా సత్కరిస్తున్న వినోద్‌కుమార్, వీరభద్రం, వెంకన్న, సాంబశివరావు, విమలక్క తదితరులు

## ఐఎఎస్ అధికారి నివాసంలోకి చొరబాటుపై విచారణ

### నిందితులను కస్టడీలోకి తీసుకోనున్న పోలీసులు



**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** నగరంలోని యూసుఫ్‌గూడలో గల ప్లెజెంట్ వ్యాలీలో వుంటున్న సీనియర్ ఐఎఎస్ అధికారిణి స్మిత సబర్వాల్ ఇంట్లో మూ డు రోజుల క్రితం మేడ్చల్ జిల్లా పౌర సరఫరాల విభాగంలో డిప్యూటీ తహసీల్దార్‌గా వున్న ఆనంద్ బాబు అర్ధరాత్రి వేళ చొరబడిన ఘటనను పోలీసు శాఖ తీవ్రంగా ప రిగణించింది. ఈ ఘటనకు బాధ్యుడైన ఆనంద్ బాబుతో పాటు అతని వెంట వచ్చిన ఓ హోటల్ యజమానిని కూడా జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేయడం తెలిసిందే . వీరిని రిమాండుకు తరలించడం విదితమే.

ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపడంతో ఈ ఘటనపై మరిన్ని వివరాలు వెలికి తీసేందుకు అరెస్టయిన డిప్యూటీ తహసీల్దార్‌గా వున్న ఆనంద్ బాబుతో పాటు అతని అనుచరుడికి కస్టడీలోకి తీసుకోవాలని పశ్చిమ మండల పోలీసులు నిర్ణయించారు. స్మిత సబర్వాల్ సిఎం కెసిఆర్ పేషీలో కార్యదర్శి హోదాలో వుండడంతో ఆమె ఇంటి వద్ద భద్రత వుంది. ఇదే సమయంలో ఆమె నివసిస్తున్న ప్లెజెంట్ వ్యాలీ గ్రేటెడ్ క మ్యూనిటీకి ప్రైవేటు సెక్యూరిటీ కూడా వుంది. రాత్రి 11 గంటల సమయంలో ఆనంద్ బాబు కారులో తన అనుచరుడు హోటల్ యజమానితో ప్లెజెంట్ వ్యాలీకి వచ్చిన సమయంలో అక్కడి ప్రైవేటు సెక్యూరిటీ నిలువరించగా తాను తాను మేడ్చల్ జిల్లా పౌర సరఫరాల విభాగంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్నానని, లోపల వున్న ఓ ఉన్నతాధికారిని కలవాలని, తనకు అప్పాయింట్‌మెంట్ వుందని తన గుర్తింపు కార్డును చూపాడని పోలీసుల విచారణలో తేలింది. దీంతో అక్కడి ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది అతన్ని లోపలికి అనుమతించారు.

అయితే ఈ సమయంలో ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బందికి ఆనంద్ బాబు చెప్పిన ఉన్నతాధికారి స్మిత సబర్వాల్ కాదని పోలీ సుల విచారణలో తేలింది. అయితే వేరే అధికారి పేరు చెప్పుకుని లోపలికి వచ్చిన ఆనంద్ బాబు నేరుగా స్మిత సబర్వాల్ ఇంటికి చేరుకుని హంగామా చేశాడు. అయితే ఆనంద్ బాబు వచ్చిన సమయంలో అతను కలిసేందుకు అనుమతి వుందని చెప్పిన ఉన్నతాధికారితో ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది ఫోన్‌లో మాట్లాడి వుంటే పరిస్థితి ఇం తవరకు వచ్చి వుండేది కాదు. అయితే ఈ విషయంలో ప్లెజెంట్ వ్యాలీ ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది నిర్లక్ష్యం వహించడంతో ఆనంద్ బాబు వేరే అధికారి పేరు చెప్పు కుని నేరుగా స్మిత సబర్వాల్ ఇంటికి వచ్చాడు.

అయితే ఆ సమయంలో ఆనంద్ బాబుతో పాటు అతని వెంట వచ్చిన అనుచరుడు మద్యం సేవించి లేడని పోలీసుల వి చారణలో తేలింది. కాగా ఈ ఘటనలో కుట్ర కోణం ఏమైనా వుందా...? అ నే అంశాలను వెలికి తీసేందుకు ఆనంద్ బాబును, అతని అనుచరుడిని పోలీసులు కస్టడీ లోకి తీసుకోవాలని నిర్ణయించారు. దీనిపై సోమవారం నాడు నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు. అనంతరం కోర్టు అనుమతితో చంచల్‌గూడ జైల్లో వున్న ఆనంద్ బాబు, అతని అనుచరుడికి కస్టడీలోకి తీసుకుని విచారించ నున్నారు. ఇదే సమయంలో ఆనంద్ బాబును, అతని అనుచరుడికి ప్లెజెంట్ వ్యాలీలోకి ప్రైవేటు సెకూ ్యరిటీ అనుమతించడం వెనుక వేరే కారణాలు వున్నాయా...? అనే అంశంపైనా పోలీసులు విచారణ చేబట్టారు.

## ఫిష్ మార్కెట్ విషయంలోనూ బిఆర్ఎస్ నేతలవి అబద్ధాలే

**ఫిషర్‌మెన్ కాంగ్రెస్ కమిటీ ఛైర్మన్ మెట్టు సాయికుమార్**

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలో బేగంబజార్ ఫిష్ మార్కెట్ విషయంలో టిఆర్ఎస్ నాయకులు పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని ఫిషర్‌మెన్ కమిటీ ఛైర్మన్ మెట్టుసాయికుమార్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. బేగంబజార్ అభివృద్ధి ముఖేష్‌గౌడ్ మంత్రిగా ఉన్నప్పుడు ఆయన చొరవతోనే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిందన్నారు. టిఆర్ఎస్ నాయకులతో మాటలతో మూటలు గట్టి ఆ పేరును తమ నాయకులను వచ్చే విధంగా నిత్యం పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు.

బేగంబజార్ మార్కెట్‌లో ఉన్న వ్యాపారులను అధికార పార్టీకి సంబంధించిన నేతలు మోసం చేయాలని చూస్తున్నారన్నారు. ఇది ఓట్ల కోసమే టిఆర్ఎస్ రాజకీయం చేస్తుందన్నారు. ముఖేష్‌గౌడ్ శ్రమతోనే ఇప్పుడు ఆధునికకరించిన ఫిష్ మార్కెట్ టిఆర్ఎస్ నాయకులు సిగ్గులేని మాటలు మాట్లాడుతున్నారన్నారు. ముమ్మాటికి 100శాతం బేగంబజార్ అభివృద్ధి కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖేష్‌గౌడ్ చొరవతో జరిగిందన్నారు. అధికారి పార్టీ బిఆర్ఎస్ నాయకులు బుద్ధి తెచ్చుకుని అబదా ్దలు మానుకోవాలన్నారు. ముఖేష్‌గౌడ్ చొరవతోనే వందల మంది మత్స్యకారులు జీవితాలు బాగుపడ్డాయన్నారు. అధికార పార్టీ నేతలు సమస్యలు పరిష్కరించకపోగా కొత్త సమస్యలు తీసుకని వస్తున్నారన్నారు. కావాలని ఇక్కడి వ్యాపారులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు.

## ట్రాక్టర్ బోల్తాపడి తమ్ముడు మృతి

**అన్న పరిస్థితి విషమం**

**బెల్లంపల్లి, ప్రభాతవార్త:** భీమని మండలం, మల్లిడి గ్రామంలో అప్పటిదాకా ఇద్దరూ కలిసే ఉన్నారు. కలిసే పనులను చేశాడు. విధి వక్రీకరించి ఒకే ప్రమాదంలో తమ్ముడు మృతి చెందగా, అన్నయ్య తీవ్ర గాయాల పాలయ్యాడు. ఈ విషాదకర సంఘటన మల్లిడి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు తెలపిన వివరాల ప్రకారం మల్లిడి గ్రామ శివారులో ఉన్న మణికంఠ రైస్ మిల్లుకు వడ్లను పట్టించేందుకు ఇద్దరు అన్నదమ్ముడు ట్రాక్టర్‌పై బయలుదేరారు. సరిగ్గా రైస్ మిల్లు సమీపానికి రాగానే ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలోతమ్ముడు గుర్రాల గిరి (28) ట్రాక్టర్ ట్రాలీ క్రింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. అన్న రాజకుమార్‌కు తీవ్ర గాయాలు అవడంతో వెంటనె బెల్లంపల్లి ప్రభుత్వ ఆసపత్రికి 108 ద్వారా తరలించినట్లు తెలిపారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన వద్దకు చేరుకొని పోలీసులు వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కన్నెపల్లి ఎస్సై సురేష్ వర్మ తెలిపారు. కాగా సంఘటన స్థలంలో మృతుని తల్లిదండ్రుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి. గ్రామంలో అందరితో కలిసిమెలిసి ఉండే యువకుడు గుర్రాల గిరి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. యువకుడు పోలీసు కావాలనే పట్టుదలతో ఈమధ్యనే కానిస్టేబుల్ ఈవెంట్స్‌కి ప్రిపేర్ కావడం, సెలక్షన్ జరగకముందే యువకుడు మృతి చెందడంతో గ్రామంలో ఒక్కసారిగా విషాదకరఘటన చోటు చేసుకోవడం పట్ల పలువురు కన్నీటి పర్యంతమయ్యారు. గుర్రాల రాజకుమార్‌కు వివాహం జరిగి మూడు సంవత్స రాలు అవుతుందని, అతనికి భార్య కవిత ఉన్నట్లు తెలిపారు.

# రాష్ట్రంలో మహిళలకు భద్రత కరవు

- రోజురోజుకు వారిపై పెరుగుతున్న నేరాలు
- ప్రభుత్వం తీరుపై బిజెపి నేత గూడూరు ఆగ్రహం

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సీనియర్ ఐఎఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ నివాసంలో భద్రతా లోపంపై బిజెపి నేత గూడూరు నారాయణరెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సీనియర్ ఐఎఎస్ అధికారి నివాసంలోని వ్యక్తం చొరబడటం రాష్ట్రంలోని మహిళలకు భద్రతలో ఉన్న లోపాన్ని బహిర్గం చేసిందన్నారు. ఈ మేరకు ఆదివారం ఒకనప్రకటన విడుదల చేశారు. సీనియర్ ఐపిఎస్ అధికారి భార్య అయిన సీనియర్ ఐఎఎస్ అధికారిని నివాసంలోకి ఒక వ్యక్తి నిర్భయంగా ప్రవేశించగలిగితే, రాష్ట్రంలోనిఒక సాధారణ మహిళల పరిస్థితి ఏమిటన్నారు. రాష్ట్రంలో పాలనా లోపానిన ఈ ఘటన ఎత్తిచూపుతుందన్నారు. ప్రతి రోజు కనీసం ఒక కేసు నమోదుతున్నప్పటికీ మహిళలపై నేరాలపై సమీక్ష జరగడం లేదన్నారు. మేడ్చేల్ జిల్లాకు చెందిన డిప్యూటీ తహశీల్దార్ ఐఎఎస్ అధికారిణి ఇంట్లోకి అర్ధరాత్రి చొరబడి భయభ్రాంతులకు గురిచేశారన్నారు. ఆమె భద్రత సిబ్బందిని అప్రమత్తం చేసి అగంతకుడిని పట్టుకునేలా ధైర్యాన్ని ప్రదర్శిస్తుందన్నారు.

తెలంగాణ పోలీసుల రూపొందించిన నివేదిక ప్రకారం 2022లో తెలంగాణలో మహిళలపై నేరాల పరిస్థితి అంతకుముందు యేడాదితో పోలిస్తే 3.8 శాతం పెరిగిందన్నారు. 2022లో 17,908 కేసులు నమోదు అయ్యాయని, 2021లో 17,253 కేసులు నమోదు అయ్యాయన్నారు. 2022లో మహిళలపై జరిగిన మొత్తం నేరాల్లో 9071 కేసులు వరకట్న వేధింపులు కింద నమోదదయ్యాయని, 4964 కేసులు అగౌరపరిచేలా నమోదు అయ్యాయన్నారు.

అత్యాచారం కింద 2126, హత్య కింద 181 వరకట్న మరణాలు కింద 126 వరకట్న హత్య కింద 40 కేసులు నమోదు అయ్యాయన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో మహిళలపైనేరాల సంఖ్య 2021లో 7459 నుంచి 2022 నాటికి 7578కి పెరిగింద న్నారు. వాటిలో అట్రాసిటీ కింద 984 కేసులు, కిడ్నాప్ కింద 360 కేసులు నమోదు అయ్యాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలోని అత్యంత సీనియర్ అధికారి నివాసంలో భద్రత ఉల్లంఘటన జరిగితే, దుద్దంగుల అడ్డంకులు లేకుండా నివాసంలో ప్రవేశిస్తే, రాష్ట్రంలో ఒంటిరి మహిళలు, బాలికలు భద్రత ఏమిటన్నారు. సీనియర్ ఐఎఎస్ అధికారి ముఖ్యమంత్రి కార్యాలయంలో పనిచేస్తున్నారని, అలాంటప్పుడు రాష్ట్రంలోని మహిళల భద్రతకు సిఎం ఎలా హామి ఇస్తారని ప్రశ్నించారు.

వార్త

మేధ అనేది నది వంటిది. నది ఎంత లోతుగా ఉంటే అది అంత గంభీరంగా సాగిపోతుంది.

-హాలిఫాక్స్

# భారత పాస్‌పోర్టుకు పెరుగుతున్న గుర్తింపు

ప్రపంచదేశాల్లో అత్యున్నతస్థాయిలో గౌరవింపబడేది, పౌరులను ధృవీకరించేదికూడా ఆదేశ పౌరసత్వం లేదా ఆ వ్యక్తికి ఉన్న పాస్‌పోర్టు కారణం అనిచెప్పుకోవచ్చు. దేశవిదేశాల్లో ఒక వ్యక్తికి ఉన్న పాస్‌పోర్టు సాయంతో లెక్కకుమించిన దేశాల్లో పర్యటించే అవకాశం ఉంటుంది. వీసా ఆన్ అరైవల్, వీసారహిత ప్రయాణాలకు కూడా కొన్ని దేశాలు అనుమతిస్తున్నాయి.ప్రపంచంలో ఈదిశగా చెప్పాలంటే ఇపుడు భారత్ పాస్‌పోర్టు అత్యంత విలువైనదిగానే పరిగణింపబడుతోంది.మరో రెండేళ్లకు ఐదులక్షలకోట్ల ఆర్థికవ్యవస్థగా రూపొందించేక్రమంలో భారత పాలకులు ఆదిశగా పావులు కదుపుతున్నారు. ఉత్పత్తిరంగ హబ్‌గా మార్చేందుకు మేకిన్‌ఇండియా వచ్చింది. విదేశీ పెట్టుబడులకు ఊతం ఇస్తూ పలుసంస్కరణలు,సడలింపులు కూడా తెచ్చినభారత్‌పై ఇపుడు ఆసియా, యూరోప్‌దేశాలు ఎక్కువ ఫోకస్‌పెట్టాయని ప్రత్యేకించి చెప్పనవసరంలేదు. పాస్‌పోర్టు విలువలను సర్వేచేసే హెన్లీ పాస్‌పోర్ట్ సర్వే ప్రకారంచూస్తే భారత్ రెండుస్థానాలు ఎగబాకి 85వ స్థానంలోకి వచ్చింది. అలాగే భారత్ పాస్‌పోర్టుతో 60 దేశాల్లో పర్యటించే వెసులుబాటు ఉంది. ఆదేశానికి చేరుకున్న తర్వాత వీసాపొందడం,కొన్ని దేశాలకు వీసారహిత ప్రయాణాలకు అనుమతులు వస్తున్నాయంటే భారత్‌కు ప్రపంచదేశాల్లో పెరుగుతున్న ప్రతిష్ట అని చెప్పుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం జపాన్ పాస్‌పోర్టు అత్యంత విలువైనదిగా పరిగణింపబడుతోంది. 193దేశాల్లో ఈ పాస్‌పోర్టుకు గుర్తింపు ఉంది. ఆ తర్వాత సింగపూర్, దక్షిణకొరియా దేశాల పాస్‌పోర్టులుంటే జర్మనీ, స్పెయిన్ వంటి అగ్రరాజ్యాల పాస్‌పోర్టులకు 190దేశాల్లో గుర్తింపు ఉంది. ఇక ఫిన్‌ల్యాండ్, ఇటలీ, లగ్జెంబర్గ్ వంటి దేశాల పాస్ట్‌పోర్టులతో 189 దేశాల్లో పర్యటించే వెసులుబాటు ఉంది. ఆస్ట్రేలియా, డెన్‌మార్క్, నెదర్లాండ్స్, స్వీడన్ దేశాల పాస్‌పోర్టులను ఇపుడు 188 దేశాలు గుర్తిస్తున్నాయి.ఈ పాస్‌పోర్టులపరంగా జపాన్ అగ్రస్థానంలో ఉంటే అఫ్ఘానిస్థాన్ చివరిస్థానంలో నిలిచింది. కేవలం 27 దేశాలకు మాత్రమే వెళ్లే వీలుంటుంది. ఇక భారత్‌పరంగా చూస్తే 87వ స్థానంలోఉంది. ఇప్పటివరకూ భారత్ పరంగా చూస్తే59దేశాల్లో పర్యటించవచ్చు. ప్రపంచదేశాల్లో అత్యధిక విలువలున్న పాస్‌పోర్టులపరంగాచూస్తే జపాన్‌కే చెందుతుంది. 193 దేశాలకు ప్రయాణించే వీలుంది. ఈపాస్ట్‌పోర్టు ఉన్నవ్యక్తులు ఆదేశాలకు వెళ్లిన తర్వాత, లేదా ఉచిత వీసాప్రయాణాలు కూడా వెసులుబాటు ఉంది. అంటే ప్రపంచంలోని 85శాతం ప్రాంతాన్ని జపాన్‌వాసులు చుట్టేసిరావచ్చు. కనీసం 185 దేశాలకు తగ్గకుండా పాస్‌పోర్టులు జారీచేసే దేశాలు యూరోపియన్ కూటమి దేశాల్లో ఎక్కువ ఉన్నాయి.ఆసియాలోనే అగ్రరాజ్యంగా భాసిల్లుతూ కరోనాతో సతమతం అవుతూ ప్రపంచాన్ని సైతం వైరస్‌తో సతమతం చేస్తున్న చైనాను చూస్తే టాప్ పది దేశాల్లో ఎక్కడా చోటు సాధించలేకపోయింది. వివిధ దేశాలతో ఉన్న దౌత్యసంబంధాలు, చొరబాట్లు,ఆక్రమణలు, సరిహద్దుల్లో సైనికీకరణ వంటి చర్యలతో చైనా ఇపుడు ప్రపంచానికి అనుకూల శత్రువుగా మారుతోంది. పెట్టుబడులతో విదేశాల్లో పాదం మోపుతున్నప్పటికీ చైనా పాస్‌పోర్టుకు అంతగా ప్రాముఖ్యత లభించకపోవడం ఆదేశంలో ఉన్న పరిమితులు, ఆంక్షలేనని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఇక రష్యా, ఉక్రెయిన్ దేశాల పరంగా చూస్తే ఉక్రెయిన్‌పై దండయాత్ర ప్రారంభించిన తర్వాత రష్యా పర్యాటకులపై ఆంక్షలు కూడా పెరిగాయి. దుబాయి, ఇస్తాంబుల్ వంటి ప్రాంతాల్లో మినహాయింపులున్నా ఎక్కువదేశాల్లో రష్యాపౌరుల ప్రయాణాలపై ఆంక్షలు ఉన్నాయి. ప్రపంచంలో ఇపుడు ఉక్రెయిన్ పౌరులకు సడలింపులు కూడా పెరిగాయనే చెప్పాలి. యూరోపియన్ యూనియన్ దేశాల్లో ఉక్రెయిన్‌పౌరులు తమకున్న పాస్‌పోర్టులతో కనీసం మూడేళ్లపాటు నివసించవచ్చు. అత్యవసర ప్రణాళికకింద ఐరోపాకూటమి ఈ వ్యక్తులను అనుమతిస్తోంది. యూరోపియన్‌యూనియన్‌లో కొనసాగిన పక్షంలో ఉక్రెయిన్ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన పది పాస్‌పోర్టులున్న దేశాల్లో ఒకటిగా మారుతుంది.ఇక భారత్‌పరంగా మరిన్నిదేశాల్లో తమ సంబంధాలను సమీక్షించుకోవాల్సిన అవసరాన్నిఇపుడు నొక్కిచెపుతోంది. కేవలం 59దేశాల్లోమాత్రమే స్వేచ్ఛగా పర్యటించే అవకాశం ఉన్నభారత్‌పౌరులకు ప్రపంచంలో ఎక్కడఉన్నాఏమూలన ఉన్నాకూడా వివిధ వీసాలపై నివసిస్తున్నారు.మేధావులు, ఆర్థికరంగ నిపుణులు,సాఫ్ట్‌వేర్,న్యాయశాఖ ఇలా ఏరంగంలో చూసినా ప్రపంచంలో ఎక్కడ ఏదో ఒకదేశంలో భారతీయుల మూలాలున్నాయి.అత్యంత ఉన్నతస్థాయి పదవుల్లోను భారతీయులే కొనసాగుతున్నారు.అయితేపాస్ట్‌పోర్టు విలువల గుణాత్మకతపై మరింతగా పెరగాల్సిన అవసరం ఎంతోఉంది. ఐక్యరాజ్యసమితి లెక్కలప్రకారం ప్రపంచంలోని 199 దేశాల్లో ఇపుడు భారత్‌కు ఉన్న 85వస్థానం మరింత మెరుగుపరుచుకుంటే భారతీయ యువత మేధాశక్తి ప్రపంచంనలుదిశలా వ్యాపింపచేసే అవకాశాలు మరింతగా అందిపుచ్చుకుంటారని చెప్పవచ్చు.కొన్ని అగ్రరాజ్యాల్లో ఉన్న వెసులుబాటు నుచూస్తే పాస్‌పోర్టు ఉండి వీసా లేకున్నా ఆదేశానికి వెళ్లి అక్కడ వీసాపొందే సౌకర్యాలను కూడా అనుభవిస్తున్నారు. ఇలాంటి దేశాల్లో క్షుణ్ణంగా, సమగ్ర తనిఖీల తర్వాతనే వీరికి వీసా వెసులుబాటు,ఆ పౌరుడి స్వదేశం పాస్‌పోర్టును అనుమతిస్తున్నారు. ఈ పాస్ట్‌పోర్టుల ర్యాంకింగ్ పరంగాచూస్తే గల్ఫ్‌దేశాల్లో ఏ ఒక్కటి కూడాటాప్ పదిజాబితాలో లేకపోవడంగమనార్హం. అయినా కూడా ఎక్కు వగాఉపాధి నిమిత్తం గల్ఫ్‌దేశాలకే వలసలుపోతున్నారు. ప్రపంచంలో అమెరికా తర్వాత ఎక్కువగా గల్ఫ్‌దేశాలకే వలసలు ఎక్కువ అన్న సంగతి తెలిసిందే. మొత్తంగా చూస్తే భారతీయ పాస్‌పోర్టుకు ఉన్న వివిధ దేశాల సన్నిహితత్వాన్ని మరింతగా పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సూచీలు తేటతెల్లం చేస్తున్నాయనడంలో ఎలాంటి సందేహంలేదు.

గతాన్ని సమీక్షించుకొననివాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.



పెంట్రో

వ్యర్థమైన మాటలు వేలాదిగా చెప్పడం కన్నా శాంతిని, కాంతిని ప్రసాదించే ప్రయోజనకరమైన మాట ఒక్కటి చాలు.



గౌతమ బుద్ధుడు

## ప్రజావాక్కు



### అనుమతి పరిశ్రమలపై చర్యలేవి?

సికింద్రాబాద్ డెక్కన్‌స్టోర్స్‌లో నిన్నఉదయం భారీ అగ్నిప్రమాదం జరిగి ముగ్గురు మృత్యువాత పడడం జరిగిందని వార్తలు వస్తున్నాయి. అగ్నిమాపక సిబ్బంది కొన్ని గంటలుగా మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు శ్రమిస్తున్న మంటలు అదుపులోకి రాలేదు.మంత్రులు,సహాయక చర్యలను పర్యవేక్షించారు. అగ్నిప్రమాదం ఘటనలో ఇప్పటివరకు ఎవరూ గాయపడలేదని వారుచెప్పారు. భవనంపై చిక్కుకున్న ఐదుగురిని అగ్నిమాపక సిబ్బంది సురక్షితంగా కాపాడారు. అనుమతులు లేకుండా నిర్వహించడం వల్లనే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతూ ఉన్నాయి. ఇండ్లమధ్య గోదాములు,పరిశ్రమలు ఉండడం దురదృష్టకరం.వీటితో ప్రజలప్రాణాలకు ముప్పువస్తోంది. అక్రమ గోదాములు, పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### క్షమాపణలకు హేతుబద్ధత ఉందా?

పలువురు రాష్ట్రప్రభుత్వ అధికారులు కోర్టు ధిక్కరణకు పాల్పడడం, ఆపైన న్యాయమూర్తుల చివాట్లతో క్షమాపణలు చెప్పడం నిత్యం జరుగుతున్నది. అసలుకోర్టుకు రావడమే అన్యాయానికి గురైన వారుమరల వారికి న్యాయస్థానం తీర్పుచెప్పిన తర్వాత కూడా తీర్పుఅమలుకాకపోతే వారు కోర్టుకురావడం ఎందుకు? మరల అమలు జరగలేదని మొరపెట్టుకోవడం,ఎంత వ్యయప్రయాసాలకు లోనవుతున్నారో ఊహాకందదు. ఒకటి, రెండు కాదు,ఇలా కోర్టుధిక్కారం వ్యాజ్యాలు వేలసంఖ్యలో ఉన్నాయి. అసలు కోర్టుకు రాని వ్యధలుఎన్నో తెలియదు? మంచం దిగలేని అనారోగ్యంతో ఉన్నాని కోర్టుకు తప్పుడు సమాచారం ఇస్తున్నారంటే ఈ అధికారులు ఎంతగా బరి తెగించారో అర్థం చేసుకోవచ్చు. వారు క్షమార్హులు కాదు. కోర్టు ఖర్చులతో పాటు భారీ జరిమానాలు వేసి రాబట్టాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పుస్తకాల కొరత లేకుండా చూడండి

తెలంగాణ ప్రభుత్వం వివిధ పోస్టులకు సంబంధించి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. వివిధ నోటిఫికేషన్లకు సంబంధించి ప్రామాణికంగా తెలుసు అకాడమీ పుస్తకాలను ప్రామాణికంగా తీసుకోబడుతుంది.కానీ చాలావరకు తెలుగుఅకాడమీలో పుస్తకాలను నిరుద్యోగులకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు తెలుగు అకాడమీ పుస్తకాలను కొనడానికి వెళ్లినప్పుడు అందుబాటులో లేవు. కావున నిరుద్యోగులు, గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చి పుస్తకాలు కొనుగోలు చేస్తామంటే అకాడమీ పుస్తకాలు లేనందున చాలా ఇబ్బంది పడవలసి ఉంటుంది.

-దేవులపల్లి రమేష్, నంగునూరు, సిద్దిపేట జిల్లా

### పిల్లల చదువుకు గ్రహణం?

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల పఠనాసామర్థ్యం చాలా పేవలంగా ఉన్నట్లు ప్రథమ్ సంస్థ సర్వేలో వెల్లడయింది.అలాగే పాఠశాలల్లో మౌలికసదుపాయాలు, నిర్వహణ కూడా అధ్వాన్నంగా ఉన్నట్లు తేలింది. ఇప్పటివరకు పాలకులు చెబుతున్న దానికి వాస్తవ పరిస్థితి భిన్నంగా ఉన్నట్లు మరోసారి ధృవపడింది. నాడు-నేడు, విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు, ఆంగ్ల బోధనతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు అంటూ భారీ ప్రకటనలతో రంగుల ప్రపంచాన్ని చూపించారు మన పాలకులు. నిజానికి తగినంత మంది ఉపాధ్యాయులు లేరు. పుస్తకాలు సకాలంలో అందవు. బడ్జెట్ కేటాయింపులు అంతంత మాత్రమే. చిత్తశుద్ధి లేని ఆర్భాటపు ప్రచారం మాని విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినకుండా తరగతి గదుల్లో గట్టి పునాదికి తగు చర్యలు తీసుకోవాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ఆర్‌బికెల మూణ్ణాళ్ల ముచ్చట!

కేంద్రప్రభుత్వ నిధులతో ఏర్పాటు అయిన ఆర్‌బికెలు (రైతు భరోసా కేంద్రాలు)ఆశించిన ఫలితాలు ఇవ్వని పరిస్థితి నెలకొంది. పలుచోట్ల భవన యజమానులకు నెలల తరబడి అద్దె చెల్లించకపోవడంతో మూతపడుతున్నాయి. సిబ్బంది సేవలు కూడా అంతంత మాత్రమే. కర్షకుల పంట నమోదులో కూడా ఘోరంగా విఫలం అయ్యారు. ఎరువులు, విత్తనాల సరఫరా మాటలకే పరిమితం. సిబ్బంది కొరత, ఆ ఉన్న సిబ్బంది కూడా అమూల్ పాల సేకరణకు పరిమితమయ్యారు. పాలకుల ప్రచారానికి తప్పితే ఈ ఆర్‌బికెల వలన రైతులకు ఒనగూడిన ప్రయోజనం శూన్యం అనే చెప్పాలి.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### పరీక్షల తర్వాత బోధనా?

రాష్ట్రవ్యాప్తంగా గిరిజన గురుకుల పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలను ఔట్‌సోర్సింగ్ విధానంలో భర్తీచేయాలని ఉపముఖ్యమంత్రిరాజన్నదొర, తాపీగా విద్యార్థులకు పరీక్షలు దగ్గరపడుతున్న సమయంలో ఆదేశాలు జారీ చేశారు. ఈ భర్తీ ప్రక్రియ ముగిసి,వారువిధుల్లో చేరేసమయానికివిద్యాసంవత్సరం ముగుస్తుంది. ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యార్థుల పఠనాసామర్థ్యం చాలా తక్కువగా ఉన్నట్లు తాజా సర్వే ఫలితాలు ధృవపరుస్తున్నాయి.ఒక్కగురుకులాలే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలను యుద్ధప్రాతిపదికన భర్తీ చేయాలి. పాలకుల తప్పిదాలతో విద్యార్థుల భవిష్యత్తు నాశనం కాకూడదు.

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారం

ప్రభుత్వ విద్యుత్పత్తి, పంపిణీ విధానాలతోపాటు తెలంగాణ రాష్ట్ర విద్యు చ్ఛక్తి రెగ్యులేషన్ కమిషన్ నిర్వహణా తీరును సైతం ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ వాటిని మెరుగుపరచడానికి అవసరమైన చర్యలతో లాభాల బాటపట్టిస్తూ ముందుకు సాగాలే తప్ప విద్యుత్ రంగ నష్టాన్ని పదేపదే ఛార్జీల పెంపుదల రూపంలో వినియోగదారులపై రుద్దితే గాంధేయ మార్గంలో విద్యుచ్ఛక్తి ఛార్జీల పెంపుదలకి వ్యతిరేకంగా మరోసారి ఓ విస్తృతమైన ప్రజా ఉద్యమ నిర్మాణం తప్పకపోవచ్చనే విద్యుచ్ఛక్తిరంగ నిపుణుల అభిప్రాయం ఏ మేరకు నిజమవుతుందో కాలమే తేల్చి చెప్పాల్సి ఉంది.



నీలం సంపత్

వర్తమాన ప్రపంచంలో చీకటి తెరలను చీల్చుకుంటూ వెలుగు విరజిమ్మే శక్తితో పాటు ఈ దేశానికి, రాష్ట్రానికి వెన్నెముకగా కొనసాగుతున్నవ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి అవసరమైన మోటివ్ పవర్‌గా, వాటిఅభివృద్ధి ఓ వాహకంగా విద్యుచ్ఛక్తి నిర్వర్తిస్తున్న పాత్ర లోక విదితమే. మానవ మనుగడను సుస్థిరం చేస్తున్న వివిధ రంగాలతో పోల్చినప్పుడు విద్యుచ్ఛక్తిరంగం వాటికి ఎంతో భిన్నంగా కన్పడుతోంది.విద్యుత్‌ను ఉత్పత్తిచేసి నిల్వచేయలేం. అదే విధంగా దాని వినియోగం పెరిగి ఉత్పత్తి తగ్గితే కోతలు అనివార్యమై అభివృద్ధి ఆగిపోతుంది. వినియోగదారులు సమస్యల్లో చిక్కుకుపోతారు. ఒకవేళ వినియోగంకన్నా ఉత్పత్తి ఎక్కువ జరిగితే దానికి సంబంధించిన స్థిర వ్యయాలను అనివార్యంగా భరించకతప్పదు. ఈ నేపథ్యంలో విద్యుచ్ఛక్తి డిమాండ్‌నూ,దానిని సంతృప్తి పరచాల్సిన స్థాయిలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని సమన్వయం చేస్తూముందుకు సాగడం ద్వారానే విద్యుచ్ఛక్తి రంగం తన మనుగడను సుస్థిరం చేసుకుంటూ రాష్ట్రాభివృద్ధికి మూలంగా మారుతుందని చెప్పకతప్పదు.దేశంలో సరళీకరణ విధానాల అమలుకన్నా ముందు ప్రభుత్వ విద్యుత్‌ఉత్పత్తి సంస్థలైన జెన్‌కోలు తక్కువ స్థిర వ్యయాలతోనే అత్యంత సమర్థవంతంగా,చౌకగా విద్యుత్‌ని ఉత్పత్తి చేసి పంపిణీ చేసేవి.విద్యుత్‌ఉత్పత్తిలో రాజకీయనాయకుల బినామీలు ప్రవేశించి వారి స్వార్థప్రయోజనాల కోసం జెన్‌కోల పనితీరుకు నష్టాన్ని చేకూరుస్తూ పరోక్షంగా ప్రభుత్వరంగ విద్యుత్ ఉత్పత్తి సంస్థలైన జెన్‌కోలు సామర్థ్యంలేమితో నిర్వీర్యమవుతున్నందున ప్రైవేట్ రంగంలోనే కరెంట్ ఉత్పత్తి చేయాల్సివస్తోందని ప్రచారం చేస్తున్న వైనం బహిరంగ రహస్యమే.ప్రభుత్వం ప్రజాసంక్షేమ కార్యక్రమాలలో అనునిత్యం బిజీగా ఉండాల్సిన నేపథ్యంలో విద్యుత్ ఉత్పత్తి తోసహా అన్ని ఉత్పత్తిరంగాల నుండి ప్రభుత్వం వైదొలుగుతూ సదరు ఉత్పత్తిరంగాలను ప్రైవేట్‌పరం చేస్తున్నామనే ప్రభుత్వాల వాదన దురదృష్టకరమేకాదు గుప్పెడు పెట్టుబడిదారుల చేతుల్లోకి గంపగుత్తగా ఈ దేశ ఆర్థికవ్యవస్థను అప్పగించడమేనని మేధావులు అనుకుంటున్నారు. వినియోగదారుల విద్యుత్ వినియోగం ఒక స్లాబ్‌నుండి మరొక శ్లాబ్‌లోకి మారినప్పుడు టెలిస్కోపిక్ పద్ధతిలో గతంలో అదనపు ఛార్జీలను అదనపు వినియోగానికే వర్తింప చేసేవారు. కాని నేడు తెలంగాణ ఈ.ఆర్.సిమాత్రం అలా కాకుండా నాన్ టెలిస్కోపిక్ పద్ధతిలో మొత్తం వినియోగించుకున్న యూనిట్లపై అదనపు ఛార్జీల వసూలు చేస్తుండడం మధ్యతరగతి వినియోగదారులకు నిస్సందేహంగా నష్టాన్ని కలిగించేదేనని చెప్పక తప్పదు. ఈ నేపథ్యంలో 100నుండి 200 యూనిట్లలోపు విద్యుచ్ఛక్తిని 200 నుండి300 యూనిట్ల విద్యుచ్ఛక్తిని వాడుకునే వినియోగదారులు నాన్‌టెలిస్కోపిక్ పద్ధతి పుణ్యమాని 28.70 శాతం నుండి 23.66శాతం అధికఛార్జీల వలలో చిక్కుకుని విలవిల్లాడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నివేదిక ప్రకారం విద్యుత్ సంస్థలు 45వేల కోట్లరూపాయల నష్టాలతో కొట్టుమిట్టాడుతున్నవి. అందులో దాదాపు 21వేల కోట్లరూపాయలు తెలంగాణ ప్రభుత్వ సంస్థల నుండే రావాల్సినవి కావడం బాధాకరం. దీనికి అదనంగా సబ్సిడీల రూపంలో డిస్కంలకు చెల్లించాల్సిన వేలకోట్ల రూపాయలను చెల్లించకపోవడం, వ్యవసాయ రంగానికి పంపిణీ చేస్తున్న ఉచిత కరెంట్‌ని లెక్కలోకి తీసుకోకపోవడం కూడా నష్టాలకు కారణమవుతున్నాయి. విద్యుచ్ఛక్తి చట్టం 2003 అమలులోకి వచ్చిన తర్వాత విద్యుత్ సంస్థలకు అధిక ఆదాయాన్ని సమకూర్చే పరిశ్రమలు, వ్యాపార సంస్థలు డిస్కంల నుండి కాకుండా నేరుగా బహిరంగ మార్కెట్లో విద్యుత్‌ని కొనుగోలుచేసే వెసులుబాటు ఫలితంగా ఛార్జీల పెంపుదలతో సదరు వినియోగదారులు డిస్కంలకు దూరమవడంతో వాటి నష్టాలు మరింత పెరిగే అవకాశముంది. మరోవైపు నిఘాలోపంతో భారీమొత్తంలో కొనసాగుతున్న విద్యుత్ చౌర్యాన్ని అరికట్టలేకపోవడం కూడా విద్యుత్ రంగంలో నష్టాలకు



కారణమవుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. విద్యుత్ సంస్థల ఖర్చుల్లో 85శాతం కొనుగోలు ఖర్చే కావడంతోపాటు గత కొన్ని సంవత్సరాలుగా ఇది శరవేగంగా పెరుగుతోంది. తక్కువ ధరకు నాణ్యమైన విద్యుత్‌ను పొందేవీలుని కలిగించే పోటీ బిడ్డింగ్ పద్ధతి స్థానంలో నామినేషన్ పద్ధతితో కమిషన్ల కక్కుర్తికోసం యమ్.ఓ.యూలు చేసుకోవడం ద్వారా కరెంట్‌కొనుగోలు ప్రక్రియతో ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయనే విద్యుత్ రంగ నిపుణుల నిశ్చితాభిప్రాయాన్ని తోసిరాజనడానికి వీల్లేదు.మరోవైపు పిట్-హెడ్‌ప్లాంట్ల నిర్మాణంపై దృష్టి పెట్టకపోవడం వల్ల రవాణా ఖర్చులు పెరిగి కరెంట్ ఉత్పత్తి కాస్లీగా మారుతోంది. వ్యవసాయ రంగానికి ఉచిత కరెంట్‌పథకంలో భాగంగా రైతులకు ఎన్నిగంటలు కరెంట్ అవసరమో తెలుసుకోకుండా సప్లయ్‌చేయడం మూలాన దుబారా పెరుగుతుందనే అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోకతప్పదు. ఈ క్రమంలో యేటా విద్యుచ్ఛక్తిశాఖ తయారు చేసే అగ్రిగేట్ రెవెన్యూ రిక్వైర్‌మెంట్‌లో భాగంగా కాబోయే ఖర్చులు, రాబోయే ఆదాయం. ఒకవేళ రెవెన్యూలోటు ఎదురైతే దాన్ని పూడ్చుకోవడానికి సామర్థ్యాన్ని పెంచుకోవడం, ప్రభుత్వ సబ్సిడీలు చివరగా ఛార్జీలపెంపుదలపై ఆధారపడడం గమనార్హం. ఈక్రమంలో మొదటి రెండు వర్గాలను వదిలేసి ఛార్జీలపెంపుదలతో వినియోగదారుల నడ్డివిరుస్తున్న వైనం బాధాకరం.ఈ నేపథ్యంలో ప్రభుత్వం నిన్నటికి నిన్న ఇక నుండి ఇంధన సర్దుబాటులో భాగంగా డిస్కమ్, ఈ.ఆర్.సి.లకు ఎలాంటి అనుమతి లేకుండానే వినియోగదారుల నుండి నెలనెలా విద్యుచ్ఛక్తి ఛార్జీలను పెంచుకునే వెసులుబాటును కలిగించడం రాబోయే కాలంలో వారిపై విద్యుచ్ఛక్తి ఛార్జీల పెంపు పెనుభారం పడే ప్రమాదముందని చెప్పకతప్పదు. ఈ నేపథ్యంలో 12 శాతం నష్టాలతో కునారిల్లుతున్న డిస్కమ్‌లను లాభాలబాట పట్టించడానికి టారిఫ్ పెంపుదలతో వినియోగదారులను బలిపశువులుగా మార్చడం సహేతుకం కాదని బుద్ధిజీవులనుకుంటున్నారు. మరోవైపు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెల్లించాల్సిన వేలకోట్ల రూపాయల బకాయిలను చెల్లించకుండా వాయిదావేస్తున్నందున విద్యుచ్ఛక్తి సరఫరాను నిలుపుదలచేసే అవకాశం లేకపోలేదు. అదే జరిగితే మళ్లీ విద్యుత్ కోతల ప్రమాదం తప్పదు. ప్రభుత్వం గత ఏడాది ఈ.ఆర్.సి అనుమతి లేకుండానే ట్రాన్స్‌ఫార్మర్లతోసహా, కరెంట్ స్తంభాలు, క్రాసారాలు,విద్యుత్ లైన్లలాంటి విద్యుత్‌ని నిరంతరం వినియోదారులకు అందించే వివిధ పరికరాలను కాలానుగుణంగా మార్చి వాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటుచేయడం కోసం అవసరమైన ఆర్థిక వనరుల సేకరణలో భాగంగానే డెవలప్‌మెంట్ ఛార్జీలు వసూలు చేయాలనే నిర్ణయాన్ని తీసుకొని చరిత్రలో ఎన్నడూలేని విధంగా ఆరువేల కోట్లరూపాయలను వినియోగదారుల ముక్కుపిండి వసూలు చేసినవైనం బహిరంగరహస్యమే.దీనికి కొనసాగింపుగా 'ట్రూ-అప్ పేరుతోఈ సంవత్సరంలో మరో16వేల కోట్ల రూపాయలను ఛార్జీల పెంపుదలతో వినియోగదారుల నుండి వసూలు చేయడానికి ఈ.ఆర్.సి సిద్ధమవుతున్నవైనం ఆందోళనకలిగిస్తోంది. ఓవైపు కరోనా కల్లోలంతో ఉన్న ఉపాధిఅవకాశాలను కోల్పోయి, జీరో ఆదాయంతో జీవితాన్ని గడుపుతున్న సందర్భంలో సగటు విద్యుచ్ఛక్తి వినియోగదారులపై డెవలప్‌మెంట్‌ఛార్జీల విధింపు అశనిపాతంగా అభివర్ణించకతప్పదు.ఆ షాక్ నుండి తేరుకోక ముందే ఇదివరకు కేవలం కమర్షియల్ వినియోగదారుల నుండి మాత్రమే వసూలు చేస్తున్న ఎ.సి.డి.ని ఈ నెల నుండి డొమెస్టిక్ వినియోగదారుల నుండివసూలు చేయాలనే ఈ.ఆర్.సి నిర్ణయం గోరుచుట్టుపై రోకటిపోటు లాంటిదే.ఎ.సి.డి రూపంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఛార్జీల రెగ్యులేటరీ కమిషన్ అత్యున్నత అధికారి సదరు డిపాజిట్ వసూళ్లకు సంబంధించి 6-2004 సర్క్యులర్‌ను ఉటంకిస్తూ విద్యుచ్ఛక్తి వినియోగదారులు గత సంవత్సరకాలంలో వాడుకున్న విద్యుత్‌వినియోగం ఆధారంగానే ఈఎ.సి.డి వసూలు చేస్తున్నామని,ఇది రీఫండబుల్ డిపాజిట్‌మాత్రమే అయినందున సదరు మొత్తాన్ని కరెంట్ కనెక్షన్ రద్దు చేసుకున్నప్పుడు లేదా వెనక్కితీసుకున్నప్పుడు తిరిగి వాపస్‌చేస్తామని చెప్పడంగమనార్హం. ఏ వినియోగదారుడైనా ఒకసారి విద్యుత్ కనెక్షన్ తీసుకుంటే ఆయన జీవిత కాలపర్యంతరం ఆ కనెక్షన్ కొనసాగడమే కాకుండా ఆయన మరణానంతరం కూడా ఆయన లీగల్ హేర్‌కు బదిలీ అవుతుంది. కరెంట్ కనెక్షన్‌వాపస్ లేదా రద్దు ఊహాజనితమే తప్ప నిజంకాదు. అలాంటప్పుడు ఎ.సి.డి తిరిగి వాపస్ చేయబడేదేనని టి.యస్.ఇ.ఆర్.సి ఉన్నతాధికారుల మాటలు సత్యదూరాలేనని బుద్ధిజీవుల మాటలతో ఏకీభవించకతప్పదు.ప్రత్యేక రాష్ట్రఆవిర్భావసమయంలో వేరు పడితే తెలంగాణ చీకటి పాలే అనే సవాల్‌ను స్వీకరించి కరెంట్‌కోతలే లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడం అభినందనీయ మే. కానీ అందుకు కొనసాగింపుగా భరించలేని స్థాయిలో మధ్యతరగతి వినియోగదారులపై విద్యుచ్ఛక్తి ఛార్జీలు విధించడమే బాధాకరం. ●

# నేరస్తులకు సరైన కౌన్సెలింగ్ అవసరం

ప్రసాదరావు

ప్రస్తుత ఆధునిక కాలంలో కూడా భారతదేశంలో నేరస్తులు పెరగడం అటు న్యాయస్థానాలకు, ఇటు పోలీసుజైళ్ల యంత్రాంగానికి పనిభారం పెరుగుతుంది. శిక్షపడిన ఖైదీలు కంటే, నేరారోపణ ఎదుర్కొంటున్న ఖైదీలే సుమారు77 శాతం మంది జైళ్లో మగ్గుతున్నారు. నేరాలకు పాల్పడుతున్న వ్యక్తుల్లో ముఖ్యంగా సమాజంలో కుల,మత, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారే అధికంగా ఉండుట జరుగుతుంది. జైళ్లో ఉన్నవారిలో 20.9శాతం ఎస్సీలు,11.24 శాతం ఎస్టీలు, ఓబిసి వర్గాలకు చెందిన వారు 35.06 శాతం, ముస్లింలు 20 శాతం, క్రైస్తవులు 2.47 శాతం, సిక్కు మతానికి చెందిన వారు 3.24 శాతం ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. నూతన జైళ్ల నిర్మించాలి అనేమాటలు వినబడుతున్నాయి.అసలు ఈ ఆధునిక కాలంలో జైళ్లు, ఖైదీలసంఖ్య రోజురోజుకు తగ్గుముఖం పట్టాలి. కానీ పెరుగుదల పట్లఆందోళన కలిగిస్తుంది.లోటుపాట్లు సరిచేసుకోవాలి. 2020 నుంచి 2021 కాలానికి సుమారు 15 శాతం నేరాలు, నేరస్తుల సంఖ్య పెరగడం బాధాకరం. దీనికి ప్రధాన కారణం విద్యలేకపోవడం. ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకపోవడం.రాజ్యాంగం ప్రకారం ప్రతీఒక్కరికీ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య అందరికీ అందేటట్లు, అందుబాటులో ఉండేటట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలుచేయాలి.కానీ రకరకాల జీవోలు, యన్ఈపి-2020 ద్వారా నాణ్యత కలిగిన విద్యను దూరం చేస్తున్నారు. అందరికీ అందుబాటులోకి వచ్చేటట్లు చేయడం లేదు. రాష్ట్రంలో ఇంగ్లీష్ మీడియం, మెర్జింగ్ పేరుతో ప్రాథమిక విద్యదూరంగా ఉండబోతుంది.బాలికలను పై చదువులకుదూరం చేస్తుంది.నూతన విద్యాప్రణాళిక ప్రకారం చిన్నతరగతుల నుండి పరీక్షలకు ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా డ్రాప్ అవుట్స్ పెరుగుతారు.సంస్కృతం, వృత్తివిద్యలు,వాస్తు విద్యలకుఎక్కువగా చోటు కల్పించారు. దీంతో డ్రాప్ అవుట్స్ పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దాంతో సరైన విజ్ఞానం లేక ఉపాధి కోసం వక్రమార్గాలు పడుతూ,అసాంఘిక శక్తులుగా మారే అవకాశం కనపడుతుంది. పేదరికం, కుటుంబ, ఆర్థిక, సామాజిక, ఆరోగ్య పరిస్థితులు కూడా కొన్ని సందర్భాల్లో నేర ప్రవృత్తి పెరగడానికి కారణం అవుతున్నది. అలాగే సెల్‌ఫోన్లు, సోషల్ మీడియా ద్వారా హింసా ప్రవృత్తి, మహిళలపై అఘాయిత్యాలు, సైబర్ క్రైమ్ వంటివి పెరుగుతూ జైళ్లు, ఖైదీలు, నేరారోపణ ఎదుర్కొంటున్న వారితో కిక్కిరిసిపోతున్నాయి. దీంతో ఖైదీల్లో అనారోగ్యాలకు గురవుతున్నారు.2020లో కొన్ని జైలల్లో ఉన్న ఖైదీలు మరణించారు అని నివేదికలు చెబుతున్నాయి. ఖైదీల సంఖ్య తగ్గుముఖం పట్టాలి అంటే ముఖ్యంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులపాత్ర కీలకం. పిల్లల పెంపకంలో తల్లిదండ్రులు ఎక్కువ సమయం కేటాయించాలి. వారి జీవన విధానంపై పిల్లల స్నేహాలు, పిల్లలు చూసే వెబ్‌సైట్ల మీద దృష్టిసారించాలి. టీచర్స్ చక్కటి కౌన్సిలింగ్ ఇవ్వాలి. చదువు పూర్తయిన యువతకు ప్రభుత్వాలు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలి. ●

# జాతిని నడిపించిన నేతాజీ ఉద్యమం

డా. దేవులపల్లి పద్మజ

ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ ప్రభావతీదేవి, జానకీనాథ్‌బోస్ దంపతులకు 1897 జనవరి 23న భారతదేశంలోని కటక్ ప్రాంతంలో జన్మించెను. తండ్రి జానకీనాథ్ ధనవంతుడు, తీవ్రమైన జాతీయవాది. బెంగాల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి కూడా ఎన్నికైనాడు. బోస్ బాల్యం,విద్యాభ్యాసం కటక్‌లో, రావెన్షా కాలేజియేట్ స్కూలులోను, కోల్‌కత్తాలోని స్కాటిష్ చర్చి కాలేజీలోను, ఫిడ్జ్ విలియమ్ కళాశాలలోను, జి.కె యూనివర్సిటీలోను సాగింది.1920లో బోస్ భారతీయ సివిల్ సర్వీసు పరీక్షలకు హాజరై నాల్గవస్థానంలో నిలిచారు. ఆంగ్లం అత్యధిక మార్కులతో సాధించినా 1921 ఏప్రిల్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ సివిల్ సర్వీసు నుండి వైదొలగి భారత స్వాతంత్ర్య సంగ్రామంవైపు అడుగులువేశారు.తండ్రి నుంచి వచ్చిన జాతీయవాదం బోసును స్వాతంత్ర్యసంగ్రామంలో ప్రధాన పాత్ర వహించేలా చేసింది. బ్రిటిష్ తమ యుద్ధ సమస్యలు పరిష్కారమైనాక స్వాతంత్ర్యం ఇచ్చెదరని గాంధీ, నెహ్రూ వంటివారు భావించారు. అయితే 2వ ప్రపంచ యుద్ధంలో బ్రిటిష్‌వారి పరిస్థితిని అవకాశంగా తీసుకొని త్వరగా స్వాతంత్ర్యం సంపాదించాలని బోసు బలంగా వాదించారు.ఈ వాదనలకు ఇటాలియన్ రాజనీతిజ్ఞులు గారిబాల్డీ, మాజినీ సమర్థించారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారతదేశం ముస్తఫా కమాల్ పాషా అతాతుర్క్ నాయకత్వంలోని టర్కీదేశం వలె కనీసం రెండు దశాబ్దాల కాలం సోషలిస్ట్ నియంతృత్వ పాలనలో ఉండాలని కూడా బోస్ అభిప్రాయం. ఈ సందర్భంగా బోసు అనేకమంది బ్రిటిష్ లేబర్‌పార్టీ నాయకులను కలుసుకొనెను.అయితే అప్పుడు అధికారంలో ఉన్న కంజర్వేటివ్ పార్టీ నాయకులెవరూ బోసుతో సమావేశానికి సుముఖత చూపలేదు. తరువాతకాలంలో అట్లీ నాయకత్వంలోని లేబర్‌పార్టీ ప్రభుత్వ కాలంలోనే భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినదని మనం గమనించవలసిన విషయం. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో సుభాష్‌చంద్రబోసు భారత స్వాతంత్ర్యసమరానికి మద్దతు కూడగట్టుకునేందుకు జర్మనీ వెళ్లారు.ఆ సమయంలో జర్మనీ - బ్రిటన్ యుద్ధం జరుగుతోంది. బోసు రెండుసార్లు భారతీయ జాతీయ కాంగ్రెసుకు అధ్యక్షుడిగా ఎన్నికైనా గాంధీతో సిద్ధాంత పరమైన అభిప్రాయబేధాల వలన ఆ పదవికి రాజీనామా చేశారు. అహింస, సంఘీభావాలతో భారతదేశం దాస్యశృంఖలాల నుండి విముక్తి కాలేదని గ్రహించి పోరుబాట కూడా ముఖ్యమని, దానికి తగిన మద్దతు పొరుగుదేశాల నుంచి సంపాదించుటకు విరామమెరుగని కృషి చేశారు. ఆ సమయంలో 'ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్' దేశభక్తి జాతీయవాదం సుభాష్ రక్తంలో జీర్ణించుకుపోయి ఎటువంటి ఒత్తిడులైనా వెరవకుండా ఎదురునిలిచేవాడు. 1939లో రెండవ ప్రపంచ యుద్ధం మొదలైన కారణంగా ఆంగ్లేయులను దెబ్బతీయుటకు సువర్ణావకాశంగా భావించాడు. తన మద్దతుకు రష్యా,జర్మనీ, జపాను దేశాలలోని భారత యుద్ధ ఖైదీలు, రబ్బరు తోట కూలీలు,ఔత్సాహికులతో భారత జాతీయసైన్యాన్ని ప్రణాళిక బద్ధంగా ఏర్పాటు చేశారు. జపాను ప్రభుత్వం అందించిన సైనిక, ఆర్థిక,దౌత్య సహకారాలతో ఆజాద్ హింద్ ఫౌజ్‌ను సింగపూరులో ఏర్పాటు చేశారు. బోసు రాజకీయ అభిప్రాయాలు, జర్మనీ, జపానుతో అతని మిత్రత్వంపై చరిత్రకారుల్లో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. కొందరు విమర్శిస్తే మరికొందరు వాస్తవిక దృష్టితోచేసిన ప్రయత్నాలుగా బోసును అభిమానిస్తారు. మాతృదేశం నుండి బ్రిటిష్ పాలకులను తరిమికొట్టేందుకు సాగిన సుదీర్ఘ స్వాతంత్ర్య పోరాట చరిత్రలో చివరి దశలో ఆజాద్ హింద్ ఫౌజ్ భారతజాతీయసైన్యం సాగించిన సాయుధ పోరాటంలో ఆదినుండి అంతంవరకు ముస్లిం పోరాట యోధులు ప్రధానపాత్ర పోషించారు.1941లో జనవరి 16,17 తేదీలలో సుభాష్ ఆంగ్ల ప్రభుత్వ గూఢాచారి వ్యవస్థకు కళ్లుగప్పి మహమ్మద్ జియావుద్దీన్ పేరుతో కోల్‌కత్తాలోని తన గృహం నుండి తప్పించుకున్నప్పుడు ఆ 'గ్రేట్ ఎస్కేప్' కోసం అవసరమైన ఏర్పాట్లను నేతాజీసహచరుడు మియా అక్బర్‌షా స్వయంగా నిర్వహించారు.పఠాన్ వేషంలో నేతాజీ అఫ్ఘాన్ గుండా ప్రయాణం సాగించాల్సి వచ్చినప్పుడు ఆంగ్ల గుఢాచారులు,వారి తొత్తులు ఆయనను ఏమాత్రం గుర్తుపట్టకుండా ఆజాద్ ఖాన్ తోడ్పడ్డారు. ఆ తరువాత సుభాష్ అఫ్ఘాన్ సరిహద్దులు దాటేవరకు మియా అక్బర్ షా ఏర్పాటుచేసిన పఠాన్‌యువకులు,చంద్రబోసు అంగరక్షకులుగా కళ్లలో పెట్టుకుని కాపాడుతూ ముందుకు తీసుకెళ్లగా,ఆయనజర్మనీ చేరేంతవరకు మహమ్మద్ షరీఫ్ వంటి ప్రముఖులు తోడ్పాటునిచ్చారు.దీంతో ముస్లింలతో బోసుకు ఎంతటి అవినాభావ సంబంధం ఉందో పరస్పర సహకార మైత్రివుండేదో మనం తెలుసుకోవచ్చును. 1941 మార్చి 27వ తేదీన జర్మనీ రాజధాని బెర్లిన్ చేరుకున్న నేతాజీ తొలుత స్వేచ్ఛా భారత కేంద్రం (ఫ్రీ ఇండియా సెంటర్)ను ప్రారంభించారు. ఆ క్రమంలో నేతాజీకి పరిచయం అయిన ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్‌కు చెందిన అబిద్ హసన్ సఫ్రానీ 1941 నవంబరులో సుభాష్ ఏర్పాటు చేసిన భారతీయ కమాండో దళంశిక్షకులుగా వ్యవహరించారు.ఆజాద్ హింద్ రేడియో ద్వారా నేతాజీచేసిన ప్రసంగాల ప్రసారంలో బహుభాషలలోప్రవేశం ఉన్న అబిద్ సహకరించేవారు. స్వాతంత్ర్యోద్యమ సాహిత్య చరిత్రలో చిరస్మరణీయంగా నిలచిపోయిన నేతాజీ -జైహింద్ పదాలు అబిద్ సృజనాత్మక సామర్థ్యంనుండి జనించినవే. బ్రిటిష్ ప్రభుత్వం ఏకపక్షంగా కాంగ్రెస్‌నుసంప్రదించకుండా భారతదేశం తరపున యుద్ధాన్ని ప్రకటించింది.కనుక బ్రిటిష్ వైస్రాయ్ లార్డ్‌లిన్ విత్‌గోనిర్ణయం పట్ల బోసు పెద్దఎత్తున నిరసనప్రదర్శనలు ప్రారంభించారు.వెంటనే బ్రిటిష్ వారు బోసును కారాగారంలో నిర్బంధించారు.ఏడు రోజుల నిరాహార దీక్షఅనంతరం విడిచిపెట్టారు. కానీ అతనిని ఇంటి పర్యవేక్షణలో ఉంచారు. ఇక అప్పట్లో తనను దేశం వదలి వెళ్లనివ్వరని గ్రహించిన బోసు 1941 జనవరి 19న ఒక పఠాన్‌వేషంలో తన మేనల్లుడు శిశిర్‌కుమార్ బోసుతోడుగా ఇంటినుండి తప్పించుకున్నాడు. ముందుగా పెషావర్ చేరుకున్నాడు. అక్కడ అతనికి అక్బర్ షా,మొహమ్మద్ షా,భగత్ రామ్ తల్వార్ మొదలైనవారితో పరిచయమైంది.1941జనవరి 26న గడ్డంపెంచి ఒక మూగ, చెవిటి వానిలాగ నటిస్తూ, అఫ్ఘానిస్థాన్ వాయువ్య సరిహద్దు ప్రాంతం ద్వారా మియా అక్బర్ షా, ఆగాఖాన్ సహకారంతో అఫ్ఘానిస్థాన్ సరిహద్దులకు చేరుకున్నాడు.రష్యాకు, బ్రిటన్‌తో ఉన్న వైరం వల్ల బోసును మాస్కోకుపంపి జర్మనీ రాయబారిఘూలెన్‌బర్గ్కి అప్పగించారు.అక్కడ విదేశీవ్యవహారాల శాఖాధిపతుల వద్ద కొంత సఖ్యత దొరికింది.తమ శత్రువుల కూటమి అయిన అగ్రరాజ్యాల సహకారంతో బోసు తప్పించుకున్నాడని తెలియగానే అతనిని జర్మనీ చేరకముందే హత్యచేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం తమ రహస్యఏజెంట్లను నియమించింది. బ్రిటిష్ గూఢాచారి దళానికి చెందిన స్పెషల్ ఆపరేషన్స్ఎగ్జిక్యూటివ్ ఈ పనిని చేపట్టింది.1945 ఆగస్టు18,19 తైవాన్ విమానప్రమాదంలో మరణించినట్లు ప్రకటించారు. ఈ మహనీయుని దేశభక్తిని గుర్తించి సుభాష్ చంద్రబోసు జన్మదినాన్ని పరాక్రమ్ దివస్‌గా ప్రకటించడం సంతోషించవలసిన విషయం. ●



నేడు నేతాజీ సుభాష్ చంద్రబోసు జయంతి

# వారంరోజుల్లో 13 వేల మందికి కరోనా కాటు!

## అంతకుముందు వారంలోనే 60వేల మంది మృత్యువాత, చైనాలో పతాకస్థాయికి చేరిన కరోనా మరణమృదంగం



**బీజింగ్, జనవరి 22:** చైనాలో ఈనెల 13నుంచి 19 తేదీలమధ్య వారంరోజుల్లోనే 13 వేలకుపైగా కొవిడ్ మరణాలు సంభవించినట్లు తేలింది. జనాభాలో అత్యధిక శాతానికి కొవిడ్ వైరస్ సోకిందని వైద్యరంగ అధికారులే చెపుతున్నారు. చైనాలో ఒక వారం రోజులకుముందు సుమారు 60వేలమంది కొవిడ్ ఆసుపత్రుల్లో చనిపోయినట్లు వార్తలు వెలువడ్డాయి. ఈనెల 12వ తేదీనే ఈ మరణాల సంఖ్య వెలుగులోకి వచ్చింది. గతనెలనుంచి వైరస్ కట్టడి కార్యాచరణ మరింత కఠినంగా అమలుచేయడంతో బీజింగ్‌ఈ గణాంకాలను అంగీకరించడంలేదు.చైనాకు చెందిన సెంటర్‌ఫర్ డిసీజ్ కంట్రోల్(సిడిసి)ఒక ప్రకటనచేస్తూ శనివారం ఒక్కరోజే 681 మంది ఆసుపత్రుల్లో చేరారని, వీరంతాకూడా శ్వాసకోశ ఇబ్బందులతో వైరస్‌కారణంగా మృతిచెందారని వెల్లడించింది. అంతేకాకుండా 11,977 మంది కొవిడ్ తోపాటు ఇతరత్రా వ్యాధులతోమృతిచెందినట్లు వెల్లడించింది. ఇవికాకుండా ఇళ్లవద్దనే ఉంటూ మృతి చెందిన వారు కూడా ఉన్నట్లు తేలింది. ఎయిర్‌ఫినిటి అనే స్వతంత్ర అధ్యయనసంస్థ చైనాలో రోజువారి కరోనా మరణాలు కొత్త సంవత్సరం రోజునే 36వేలుగా ఉన్నట్లు వెల్ల డించింది. జీరోకొవిడ్ పాలసీని డిసెంబరులో సడలించిన తర్వాతనుంచి ఇప్పటివరకూ సుమారు ఆరులక్షలమందికిపైగా చనిపోయి ఉంటారని అంచనా వేసింది. ఇటీవలికాలంలోనే కోటిమందికిపైగా దేశవ్యాప్తంగా రాకపోకలు సాగించారు. దీర్ఘకాలంపాటు తమ కుటుంబానికి దూరంగా ఉన్నవీరంతా కొత్తసంవత్సరం సందర్భంగా ఆదివారం ఇళ్లకువెళ్లేందుకు భారీ సంఖ్యలో రాకపోకలు సాగించారు. దీనివల్లనే వైరస్ మరోసారి విజృంభించిందని వైద్యనిపుణుల అంచనా. దేశంలోని వైద్యనిపుణులు మాత్రం చాంద్రామన కొత్తసంవత్సరం సందర్భంగా ఇళ్లకుభారీ సంఖ్యలో వస్తున్నప్పటికీ మరోవేవ్ కొవిడ్ ఉండకపోవచ్చునిచెపుతున్నారు. ఈ శీతాకాలం వేడుకలకోసం భారీ సంఖ్యలో వస్తుండటంవల్ల మరోసారి కరోనావేవ్ ఉంటుందన్న భయాలున్నాయి. ఈమహమ్మారి ఇప్పటికే దేశంలోని 80శాతం మందికి సోకిందని సిడిసి వ్యాధినిర్ధారణ నిపుణుడు వూ జున్యోయు తెలిపారు. అయితే రానున్న రెండుమూడు నెలల్లో మరో వేవ్ వస్తుందన్నది మాత్రం ఊహాజనితమేనని ఆయన అన్నారు. ఫిబ్రవరి ఒకటవ తేదీనాటికి ఇళ్లకు చేరుకునేందుకుగాను అత్యధికసంఖ్యలోప్రజలు రాకపోకలుసాగించారు. చైనా రవాణాఅధికారులు కూడా కనీసం 200 కోట్ల ట్రిప్పులు నడిపించవచ్చని అంచనా వేసారు. అయితే దీనివల్ల కరోనా వేవ్‌కూడా మరోసారి ఉధృతం అవుతుందన్న భయాలు కూడా లేకపోలేదు.

## న్యూజిలాండ్ ఉపప్రధానిగా కార్మెల్ సెపులోని



**వెల్లింగ్టన్,జనవరి 22:** న్యూజిలాండ్ కొత్తప్రధానమంత్రిగా క్రిస్‌హిప్కిన్స్ నియామకం ధ్రువీకరించిన తర్వాత ఆయన తన ఉప ప్రధానమంత్రిగా కార్మెల్ సెపులోనిని ఎంపిక చేసినట్లు ప్రకటించారు. 44 ఏళ్ల హిప్కిన్స్ ప్రధానిగా జెసిండా ఆర్డర్న్ నుంచి బాధ్యతలు స్వీకరిస్తున్నారు. ఆయనొక్కరిను అధికార లేబర్‌పార్టీ ప్రకటించిన తర్వాత నిర్వహించిన మీడియా సమావేశంలో కార్మెల్ సెపులోనిని ఉపప్రధానిగా ఎంపికచేసినట్లు వెల్లడించారు. ప్రధానిగా జెసిండా ఆర్డర్న్ ఎన్నికలకన్నాముందే రాజీనామాచేస్తున్నట్లు ప్రకటించారు. ఎనిమి దినెలల్లో ఎన్నికలకు వెళుతున్న న్యూజిలాండ్‌లో ఎదురయ్యే రాజకీయ సం క్షోభం అధిగమించేందుకు అధికారంలోని లేబర్‌పార్టీ దశాబ్యంగా అడుగులు వేసింది. ప్రతిపక్షంలోని నేషనల్‌పార్టీకి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా వెనువెంటనే సమావేశం నిర్వహించి 44 ఏళ్లక్రిస్ హిప్కిన్స్‌ను ఎంపిక చేసింది. జెసిండా కేబినెట్‌లో విద్యాశాఖ, ప్రజావ్యవహారాలు, పోలీసుశాఖలను పర్యవేక్షించిన అనుభవంతో లేబర్‌పార్టీ ఆయన్నే ప్రధాని అభ్యర్థిగా ఎంపికచేసి ప్రకటించింది.



## జమ్మూలో మూడో పేలుడు, గాయపడ్డ ఓ పోలీస్

**జమ్ము, జనవరి 22:** జమ్మూలో జంట పేలుళ్ల ఘటన మరువకముందే మూడో పేలుడు జరిగింది. శనివారం అర్ధరాత్రి తర్వాత జమ్మూలోని బజల్టాలోని సిద్రా చౌక్‌వద్ద మూడో పేలుడు జరిగింది. ఈ ఘటనలో పోలీస్ ఒకరు గాయపడ్డారు. సిద్రా చౌక్ వద్ద సురేందర్‌సింగ్ అనే కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తుండగా..ఓ ఇసుక ట్రక్కు అక్కడికి వచ్చింది. తనిఖీల్లో భాగంగా ఆ ట్రక్కును ఆపగా..దానిలోని యూరియా ట్యాంక్ ఒక్కసారిగా పేలింది. ఈ ఘటనలో కానిస్టేబుల్ గాయపడ్డారు. ఆ తర్వాత అక్కడికి చేరిన అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అది ప్రమాదవశాత్తు జరిగిన ఘటన కాదని, గుర్తు తెలియని వ్యక్తులు ఎవరో ఈ పేలుడుకి పాల్పడి ఉంటారని నిర్ధారించారు.

### సర్వాల్‌లో ఘటనా ప్రాంతాన్ని పరిశీలించిన ఎన్ఐఎ

దీనికన్నా ముందు శనివారం ఉదయం జమ్మూలోని నర్వాల్ పారిశ్రామిక ప్రాంతంలో జరిగిన జంట బాంబు పేలుళ్లలో 9మంది గాయపడిన విషయం తెలిసిందే. ఈ ఘటనల్లో అక్కడి గ్యారేజీలో నిలిపి ఉంచిన ఎస్‌యువి, ఆ పక్కనే ట్రాన్స్‌పోర్టునగర్‌లో ఆపిన మరో వాహనం పేలిపోయాయి. ఈ పేలుళ్లకు ఐఇడి వాడినట్టు అనుమానిస్తున్నారు. ఈ పేలుళ్ల వెనక ఎవరున్నారన్నది తెలుసుకునేందుకు జాతీయ దర్యాప్తు ఏజెన్సీ(ఎన్ఐఎ) అధికారులు ఆదివారం నర్వాల్ ప్రాంతానికి చేరుకున్నారు. పేలుళ్ల జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 140, ముగ్గురు మృతి

### దేశంలో మొత్తం బాధితులు 4,46,81,921

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి22:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 140 కేసులు నమోదయ్యాయి. మృతి ముగ్గురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,81,921కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,49,228 మంది కోలుకోగా 1960మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,733కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగాఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనాపాజిటివ్ కేసులసంఖ్య 81,37,045కి చేరగా, 79,88,505 మంది వరకు కోలుకున్నారు.1,48,420మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసులసంఖ్య 68,29,426కి చేరింది. అందులో 67,56,620మంది కోలుకున్నారు.71,571మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,72,677 చేరింది.అందులో 40,32,222మంది కోలుకున్నారు.40,309మంది మరణించారు. తమిళనాడులో కరోనాబాధితుల సంఖ్య35,94,598కి చేరింది. అందులో 35,56,509 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# 67.33కోట్లకు పైగా పెరిగిన కరోనా కేసులు

## 67.45లక్షలకు చేరుకున్న వైరస్ మరణాలు

**జెనీవా, జనవరి 22:** ప్రపంచదేశాల్లో కరోనా ఇప్పటికీ తన ఉనికిని చాటుకుంటూ వస్తోంది పూర్తిగా తొలగిపోయిందనడానికి వీలులేకుండా రకరకాల వేరియంట్లతోప్రజలను భయపెడుతోంది. ప్రపంచ వ్యాప్తంగా ఆదివారం నాటికి 67.33 కోట్లమందికి కరోనాసోకి వారిలో 67.45 లక్షలమందిచనిపోయారు. మరో 44,636 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 64.48 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.17కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.44 కోట్లమందికికరోనాసోకి వారిలో 20 లక్షలమందిచనిపోయారు. మరో 6801 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.97 కోట్లకుపైగా నమోదయితే మరో 26.99 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.29 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.91 లక్షలమందిచనిపోయారు. మరో 9332 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.77 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.32 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో 21.79 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.24 లక్షలమందిచనిపోయారు. మరో 17,264 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.62 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.40 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.75 కోట్లమందికికరోనాసోకి వారిలో 13.46 లక్షలమందిచనిపోయారు. మరో 10,293 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 6.55 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7.37 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 2,58,440 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,53,994 మంది ఇప్పటికీమృత్యువుతోపోరాటం చేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.38 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 24,604 మందిచనిపోయారు. రికవరీలు 1.36 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.69 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

# అసెంబ్లీ ఎన్నికలకు రాజకీయ వలసలు షురూ



## బిజెపి గూటికి నాగాలాండ్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే

**కోహిమా,జనవరి 22:** ఈశాన్యరాష్ట్రాల్లో ఎన్నికల నగారా మోగడంతో రాజకీయ పార్టీల్లో చురుకుదనం పెరిగింది. అవగాహనలు, పొత్తులతోపాటు పార్టీ ఫిరాయింపులు కూడా ప్రారంభం అయ్యాయి. నాగాలాండ్‌లో కూడా పార్టీ ఫిరాయింపులు ప్రారంభం అయ్యాయని చెప్పవచ్చు. మేఘాలయ, త్రిపుర ఎమ్మెల్యేలు అసెంబ్లీనుంచి రాజీనామాచేసి ఇతర పార్టీల్లోచేరి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి సిద్ధం అవుతున్నారు. సొంతపార్టీనుంచి ఇతర పార్టీలకు వలసలు పోతున్నారు. నాగాలాండ్‌లోకూడా ఈ ఫిరాయింపులు షురూ అయ్యాయి. నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికైన సిట్టింగ్ ఎమ్మెల్యే ఇంకాంగ్ ఎల్ ఇంచెన్ అసెంబ్లీస్థానానికి రాజీనామాచేసి తన ఎన్‌డిపిపి సభ్యత్వానికి కూడా రాజీనామాచేసారు. ఈసారి ఎన్నికల్లో ఆయన భారతీయ జనతాపార్టీతరపున పోటీచేస్తున్నారు. నాగాలాండ్‌పార్టీ ఫిరాయింపులపరంగా మొట్టమొదటి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఇంకాంగ్ నిలిచారు. మోకాక్‌చంగ్‌జిల్లాలోని కొరిడాంగ్ నియోజ కవర్గంనుంచి ఆయన ఎన్నికవుతూ వస్తున్నారు. ఆయన మాజీ మంత్రికూడా. తాను ఎన్‌డిపిపికి రాజీనామాచేసి బిజెపిలో చేరానని, బిజెపి విధానాలు తనకు ఎంతో నచ్చాయని, ప్రధానిమోడీ ఆధ్వర్యంలో అమలవుతున్న అభివృద్ధిపథకాలే తమ నియోజకవర్గానికి కావాలని, ఆయన అధ్వర్యంలోనే తాను పనిచేయాలని నిర్ణయించుకున్నానని, ఒక చిత్తశుద్ధికలిగిన పార్టీకార్యకర్తగాపనిచేస్తానని తెలిపారు. రాష్ట్రంలో 60 నియోజకవర్గాలున్నాయి. ఎన్‌డిపిపి, బిజెపి మిత్ర పక్షాలుగా కొనసాగుతున్నాయి. 2018 ఎన్నికల్లో అదే విధంగా నడిచింది. ఎన్‌డి పిపి 40 స్థానాలకు, బిజెపి 20స్థానాల్లో పోటీచేసింది. ఈసారి ఎన్నికల్లో కూడా ఇదేవిధానం అనుసరిస్తోంది. ఏఏస్థానాల్లో ఏఏ పార్టీ అభ్యర్థులు పోటీచేస్తారన్నది స్పష్టతలేకపోయినా ఇంకాంగ్‌మాత్రం తాను బిజెపి అభ్యర్థిగా కొరిడాంగ్‌స్థానంనుంచేపోటీచేస్తానని చెప్పారు. కొరిడాంగ్‌స్థానం బిజెపికి ఇస్తారని చెప్పారని, అయితే బిజెపి ఇప్పటివరకూ తనకు టికెట్ ఇస్తామన్న హామీ ఇవ్వలేదన్నారు. 2018 ఎన్నికల్లో నాగా పీపుల్స్ ఫ్రంట్ ఏకైక అతిపెద్దపార్టీగా అవతరించింది. 26 స్థానాలు గెలిచింది. అయితే బిజెపని ఎన్‌డిపిపి ఆధ్వర్యంలోని సంకీర్ణం ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఎన్‌పిఎఫ్ అభ్యర్థిగా ఇంచెన్ గెలిచారు. గత ఏడాది ఏప్రిల్‌లో 21 మంది ఎన్‌పిఎఫ్ ఎమ్మెల్యేలు ఇంచెన్‌తో సహా ఎన్‌డిపిపికి ఫిరాయించారు. దీనితో ఆపార్టీ ప్రస్తుతం ఒక్క ఎమ్మెల్యేకూడా లేరు. అలాగే ప్రతిపక్షం అనేదే కనిపించకుడా పోయింది. ముఖ్యమంత్రి నైఫ్యూ రియో ఎన్‌డిపిపి ప్రభుత్వాన్ని ప్రతిపక్షమే లేకుండా నడపగలిగారు. అధికా రపార్టీకిచెందిన బిజెపి, ఎన్‌డిపిపి, ఎన్‌పిఎఫ్‌లు అందరూ అధికారాన్ని పంచుకున్నారు. గత ఏడాదే ఎన్‌పిఎఫ్‌ను కూడా ప్రభుత్వంలో చేర్చుకున్నారు.వచ్చేనెల 27వ తేదీ ఎన్నికలు జరగనున్న సందర్భంగా నాగాలాండ్‌లో ఇపుడిపుడే రాజకీయవలసలు ప్రారంభం అయ్యాయి.

# లీలాప్యాలెస్ బిల్లు ఎగ్గొట్టిన బోగస్ బిజినెస్‌మ్యాన్

## ఎట్టకేలకు దక్షిణకన్నడలో పోలీసులకు చిక్కిన నిందితుడు



**న్యూఢిల్లీ, జనవరి 22:** యునైటెడ్ అరబ్‌ఎమిరేట్స్ ప్రభుత్వ అధికారిగా పేర్కొంటూ దేశరాజధాని ఒక స్టార్ హోటల్‌లో బసచేసి 23 లక్షలు బిల్లు ఎగ్గొట్టిన ఘరానా మోసగాడిని పోలీసులు అరెస్టు చేసారు. హోటల్ జనరల్ మేనేజర్ అనుపమ్‌దాస్ గుప్తా ఇచ్చిన ఫిర్యాదుమేరకు పోలీసులు గాలింపు చేపట్టారు. ఐపిసి 419/420/380 సెక్షన్లకింద కేసునమోదుచేసి సరోజిని నగర్‌పోలీసులు వెంటనే గాలింపు బృందాలు ఏర్పాటుచేసారు. ది లీలా హోటల్ పాలెస్‌లో బసచేసిన ఈ ఆగతంకుడిని ఎట్టకేలకు పోలీసులు అరెస్టుచేసారు. మహ్మద్‌షరీఫ్ పేరుతో ఈ వ్యక్తి గత ఏడాది ఆగస్టు 1వ తేదీనుంచి నవంబరు 20వ తేదీవరకూ బసచేసాడు. బిల్లులపరంగా 23 లక్షలరూపాయలు బకాయి పడ్డాడు. అంతేకాకుండా హోటల్‌లో విలువైన వస్తువులను కూడా దొంగిలించుకుపోయినట్లు తేలింది. కర్ణాటకలోని దక్షిణ్‌కన్నడ ప్రనాంతానికి చెందిన షరీఫ్ బోగస్ బిజినెస్ కార్డునుచూపించి లీలాప్యాలెస్ హోటల్‌లో మూడు నెలలపాటు బసచేసి 23,46,413 రూపాయలు ఎగ్గొట్టాడు. యుఎఇలో అత్యున్నతస్థాయి ప్రభుత్వ ఉద్యోగిగా బోగస్ బిజినెస్‌కార్డునుచూపించి హోటల్‌లోకి ప్రవేశించాడు. యుఎఇకి సంబంధించి రెసిడెంట్‌కార్డును కూడా చూపించాడు. 2022 ఆగస్టు ఒకటవ తేదీ వచ్చినట్లుతేలిపాడు. 3.5 నెలలపాటు హోటల్‌లోబసచేసిన నిందితులు హోటల్‌లో విలువైన వాటిని తీసుకుని మరీ ఉడాయించాడు. అంతేకాకుండా ఒకపోస్టు డేటెడ్ చెక్కును ఇచ్చాడు. చెక్కుపై 20లక్షలకు మొత్తంరాసారు. అయితే చెక్కు క్లియరెన్స్‌కు పంపిస్తే నిల్వసరిపడా లేదని బౌన్స్ అయింది. దీనితో నిందితుడు ఉద్దేశ్యపూర్వకంగానే ఇలా వ్యవహరించాడని తెలిసి హోటల్ అధికారులు పోలీసులకు ఫిర్యాదుచేసారు.

# కారుబానెట్‌పై 8 కిలోమీటర్లు ఈడ్చుకెళ్లి వృద్ధుడి హత్య



**పాట్నా, జనవరి 22:** కారుబాన్నెట్‌పై కిలోమీటరుదూరం ఈడ్చుకువెళ్లిన బెంగళూరు సంఘటన మరువకముందే బీహార్‌లో కూడా అదే సంఘటన చోటుచేసుకుంది. 70 ఏళ్ల వ్యక్తిని ఒక కారుఢీకొట్టి ఆతడిని బాన్నెట్‌పై వేసుకుని ఎనిమిది కిలోమీటర్ల దూరం పరుగులుతీసింది. ఆతర్వాత డ్రైవరు బ్రేకులు వేయడంతో ఆ వృద్ధుడు బానెట్‌పైనుంచి కిందపడి మృతిచెందాడు. మృతుడు 70 ఏళ్ల శంకర్‌చౌదరిగా గుర్తించారు. కోత్వాపోలీస్ స్టేషన్‌పరిధిలోని బాంగ్రా గ్రామస్తుడని పోలీసులు గుర్తించారు. కోత్వాసమీపంలోని ఎన్‌హెచ్27పై చౌదరి బాంగ్రా రోడ్డును దాటుకుని వెళుతుండగా ఈస:గటన జరిగింది. తన సైకిల్‌పై వెళుతుండగానే ఈసంఘటన జరిగింది. బాధితుడు బాన్నెట్‌పైనుంచి డ్రైవర్‌ను కారును నిలపాలని పదేపదే ప్రాధేయపడినా డ్రైవర్ అదే స్పీడులో పోవడం కూడా సిసిఫుటేజిలో కనిపించింది. రోడ్డుపై వెళుతున్నవారు ఈసంఘటన చూసి అడ్డుకట్టకు ప్రయత్నించడంతో డ్రైవర్ బ్రేకులువేసాడు. దీనితో బానెట్‌పై ఉన్న శంకర్ వెంటనే కిందపడిపోయాడు. డ్రైవర్ ఆప్రాంతం నుంచి పరారీ కావడానికి వృద్ధుడిపైనుంచి కారునుపోనిచ్చాడు. దీనితో శంకర్‌చౌదరి చనిపోయాడు. కోత్వాపోలీస్ హెడ్ అనుజ్‌కుమార్ మాట్లాడుతూ కారును పిప్రాకోఠిపోలీసులు పట్టుకున్నారని, డ్రైవరు, కారులోని అందరుప్రయాణీకులు తప్పించుకున్నారని తెలిపారు. శంకర్ ఘోరమృతికి తీవ్రనిరసన తెలిపిన గ్రామస్తులు,స్థానికులు ఎన్‌హెచ్27ను దిగ్బంధించి బైఠాయింపు జరిపారు. కొన్నిరోజులక్రితమే 29 ఏళ్ల బిజినెస్‌మాన్‌ను ఎస్‌యువి బాన్నెట్‌పైనే మూడు కిలోమీటర్ల దూరం ఈడ్చుకుపోయారు. అదే బెంగళూరునగరంలో ఒక బైకర్ 71 ఏళ్ల వృద్ధుడిని కిలోమీటరు దూరంమేర ఈడ్చుకుపోయాడు. అలాగే ఢిల్లీలో అంజలిసింగ్ అనే 20 ఏళ్ల యువతి తెల్లవారుతున్న సమయంలో కొత్తసంవత్సరం ప్రారంబంలోనే ఇదేరీతిలో చనిపోయింది. తన స్కూటర్‌పై ఆమె ఇంటికి వస్తుండగా ఒక కారుఢీకొట్టి ఆమెను సుమారు 12 కిలోమీటర్లు దూరం ఈడ్చుకుపోయవడంతో మృతిచెందింది. ఈ కారును సుల్తాన్‌పూర్‌నుంచి కంఝివాలావరకూ పోనిచ్చాడు. ఇలాంటి సంఘటనలు ఇపుడు ఎక్కువగా ఉత్తరభారతంలోనే జరుగుతున్నాయి.

# పటిష్ట భద్రత మధ్య కథువా జిల్లాలో పునఃప్రారంభమైన భారత్ జోడో యాత్ర



**కథువా/జమ్మూ, జనవరి 22:** జమ్మూకాశ్మీర్‌లోని కథువా జిల్లా హీరానగర్ నుంచి ఆదివారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నేతృత్వంలోని భారత్ జోడో యాత్ర పటిష్ట భద్రత మధ్య పునఃప్రారంభమైంది. జమ్ములో రెండు పేలుడు సంఘటనలు జరిగిన దృష్ట్యా జోడోయాత్రకు గట్టి భద్రత కల్పించారు. ఒకరోజు విరామం తర్వాత హీరానగర్ నుంచి ముందుగా నిర్ణయించిన సమయం ప్రకారం ఉదయం ఏడు గంటలకు రాహుల్ గాంధీ పాదయాత్ర మొదలైంది. జమ్మూ-పఠాన్‌కోట్ జాతీయ రహదారి పొడవునా ఉన్నా అంతర్జాతీయ సరిహద్దును పోలీసులు, ఇతర భద్రతా సిబ్బంది మూసివేశారు. ఈ అంతర్జాతీయ సరిహద్దుకు సమీపంలోని హీరానగర్ ఉన్నది. జమ్మూ కాశ్మీర్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు వికార్ రసూల్‌వని, వర్కింగ్ ప్రెసిండెంట్ రామన్‌భల్లాలు సహా వందలాది మంది పార్టీ కార్య కర్తలు త్రివర్ణపతాకాలను చేబూని వెంట నడవగా రాహుల్‌గాంధీ దాదాపు 8 గంటలకు లోండి చెక్‌పాయింట్ దాటి సాంబ జిల్లాలోని తప్యాల్- గగ్‌వాల్‌లోకి ప్రవేశించారు. అప్పటికే ఆ ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు జోడో యాత్రకు స్వాగతం పలికారు. కాగా, జోడో యాత్ర దాదాపు 25 కి.మీ. దూరం చేరిన తర్వాత చక్‌నానక్ వద్ద రాత్రిపూట ఆగుతారు. తర్వాత సాంబాకు చెదిన విజయ్‌పూర్ నుంచి జమ్మూకు బయలుదేరే పాదయాత్ర అక్కడికి సోమవారం నాటికి చేరుతుంది. జోడోయాత్ర శాంతియుతంగా జరిగేందుకు గట్టి నిఘాతోపాటు పోలీసులు, సిఆర్‌పిఎఫ్, ఇతర భద్రతా బృందాలు రాహుల్‌గాంధీకి తగిన విధంగా భద్రతా ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. శనివారం జమ్మూ నగర శివార్లలోని నర్వాల్ ప్రాంతంలో రెండు బాంబుపేలుడు ఘటనలు జరిగిన దృష్ట్యా జమ్మూ కాశ్మీర్ అంతటా భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. కాగా ఈ బాంబుపేలుడు ఘటనల్లో తొమ్మిది మంది గాయపడిన విషయం విదితమే. కారు రిపేరు షాప్ ద్ద పార్కు చేసిన ఎస్‌యువి వాహనం, నర్వాల్ ప్రాంతంలోని ట్రాన్స్‌పోర్టు నగర్ సమీపంలోని జంక్‌యార్డ్ వద్ద ఓ వాహనం వద్ద జరిగిన రెండు పేలుడు ఘటనల్లో ఐఇడి పేలుడు పదార్థాలు ఉపయోగించి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. రాహుల్‌గాంధీ జోడోయాత్ర, త్వరలో జరగనున్న గణతంత్ర దినోత్సవాల నేపథ్యంలో ఈ ప్రాంతంలో భద్రతా సంస్థలు కట్టుదిట్టమైన ఏర్పాటు చేసినప్పటికీ ఉగ్రదాడి జరిగింది.

గత యేడాది సెప్టెంబరు 7న కన్యాకుమారి నుంచి ప్రారంభమైన రాహుల్‌గాంధీ జోడో యాత్ర గురువారం నాడు పంజాబ్ నుంచి జమ్మూ కాశ్మీర్‌లోకి ప్రవేశించింది. షెడ్యూల్ ప్రకారం.. జోడో యాత్ర ఈ నెల 30న కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో రాహుల్‌గాంధీ జాతీయ పతాకాన్ని ఎగురవేయడంతో శ్రీనగర్‌లో పరిసమాప్తం అవుతుంది.

# మోడీ హైసెక్యూరిటీ జోన్‌లోకి బోగస్ ఎన్‌ఎస్‌జి గార్డు

## వెంబడించి పట్టుకున్న ముంబయి పోలీసులు

**న్యూఢిల్లీ, జనవరి 22:** నేషనల్ సెక్యూరిటీ గార్డ్ కమాండో వేషంలో ఒక ఆగంతకుడు ప్రధాని నరేంద్రమోడీ భద్రతకు సంబంధించిన హైసెక్యూరిటీజోన్‌లోకి ప్రవేశించేందుకుప్రయత్నించి పట్టుబడ్డాడు. పోలీసులు భద్రతా సిబ్బంది అప్రమత్తం అయి ప్రధాని మోడీ పర్యటనకు 90 నిమిషాలముందే ఆతడిని అరెస్టుచేసారు. బాంద్రాకుర్లా కాంప్లెక్స్‌లోని హైసెక్యూరిటీ వివిఐపి జోన్‌లోకి రామేశ్వర్‌మిశ్రా అనే వ్యక్తిప్రవేశించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు నవీముంబయి ప్రాంతానికి చెందినవాడని, ఎన్‌ఎస్‌జి గార్డుగా నటిస్తూ ప్రధానిమోడీకి భద్రత కల్పించిన బికెసి ప్రాంతంలోకి ప్రవేశించే యత్నంచేసాడని చెప్పారు. భారత సైన్యంలో నాయక్ కేడర్‌లోపనిచేస్తున్నట్లు నిందితుడు చెప్పాడు. ఆతడి వద్ద నకిలీ ఎన్‌ఎస్‌జి ఐడి కార్డునుకూడా స్వాధీనంచేసుకున్నట్లు అధికారులు తెలిపారు. సెక్యూరిటీజోన్‌వద్ద ఆతని వైఖరి అనుమానాస్పదంగా కనిపించడంతో కాసేపు అనుసరించి అదుపులోకి తీసుకున్నట్లు ముంబయి పోలీసులు తెలిపారు. రామేశ్వర్‌మిశ్రాను ఐపిసి సెక్షన్ 171, 465, 468, 471 కింద అరెస్టుచేసినట్లు పోలీసులు తెలిపారు. బాంద్రాకోర్టులో హాజరుపరిచి కస్టడీ కోరినట్లు తెలిపారు. కోర్టు ఆతడిని జనవరి 24వరకూ పోలీస్‌కస్టడీకి అనుమతించింది. ఆతడు చెప్పిన వివరాలను మరింతలోతుగా పరిశీలన చేస్తున్నట్లు ముంబయి పోలీసులు తెలిపారు.



# అసోం సిఎంకు షారుఖ్ ఫోన్



## ఆందోళన వద్దని సిఎం హామీ

**గువాహతి, జనవరి 22:** బాలివుడ్ మెగాస్టార్ షారూఖ్ ఖాన్ నటించిన పఠాన్ విడుదలసందర్భంగా ఎలాంటి సంఘటనలు జరగనీయబోమని అస్సాం ముఖ్యమంత్రి హిమంతబిశ్వశర్మ షారూఖ్‌కు హామీ ఇచ్చారు. ఎలాంటి సంఘటనలు, ఉద్రిక్తతలకు తావులేకుండా శాంతిభద్రతలు పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని, ఆందోళన వద్దని ఆయన భరోసా ఇచ్చారు. అంతకుముందురోజే షారూక్ ఎవరు, పఠాన్ ఏమిటి అని ప్రశ్నించిన అస్సాం ముఖ్యమంత్రి అదేరోజు రాత్రి షారూఖ్ ఖాన్ తనతో ఫోన్‌లో మాట్లాడారని, తన చిత్రం ప్రదర్శిస్తున్న థియేటర్‌వద్ద కొనసాగుతున్న అలజడులను ప్రస్తావించారని ట్వీట్‌చేసారు. థియేటర్‌వద్ద జరిగిన ఒక సంఘటనపై ఆయన మాట్లాడారని, తాను ఎలాంటి ఆందోళన వద్దని భరోసాచ్చినట్లు తెలిపారు. తాము విచారణజరిపి చర్యలు తీసుకుంటామని చెప్పారు. షారూక్ ఎవరు, ఆయన చిత్రం పఠాన్‌గురించి కూడా తనకు ఏమీ తెలియదని, అస్సాంలోని ప్రజలు కేవలం అస్సామీ చిత్రాలపైనే ఆందోళన వ్యక్తంచేస్తారని, బాలివుడ్‌పై కాదని అన్నారు. షారూక్‌నుంచి తనకేమీ ఫోన్‌రాలేదని వస్తే పరిశీలిస్తామని శాంతిభద్రతలు ఉల్లంఘిస్తేఎవరిపైన అయినాచర్యలు తీసుకుంటామని చెప్పారు. గువాహతిలోని చిత్రం ప్రదర్శిస్తున్న థియేటర్‌వద్ద భజరంగ్‌దళ్‌కు చెందిన కార్యకర్తలు చిత్రంపోస్టర్లను చించిఉద్రిక్తతలు సృష్టించారని బాద్‌షాకు తెలిసింది. దీనిపై ఆయన అస్సాం ముఖ్యమంత్రితో ఫోన్‌లో మాట్లాడి సహకారం కోరారు. సినిమా థియేటర్ యజమానికూడా తనకు షారుక్‌నుంచి ఫోన్‌కాల్ వచ్చిందని చెప్పారు. థియేటర్‌వద్ద ఏం జరిగిందన్నది అడిగి తెలుసుకున్నారని, ఆయన ఆందోళనతో ఉన్నట్లుగోల్డ్‌సినిమా సిఇఒ రాజీవ్‌బోరా తెలిపారు. పఠాన్‌చిత్రంలోని బేషరమ్‌రంగ్‌పాటకు సంబంధించి దేశవ్యాప్తంగా నిరసనలు ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ చిత్రం ఈనెల 25వ తేదీ విడుదలకావాల్సి ఉంది. విహెచ్‌పి అయితే ఈచిత్రాన్ని నిషేధించాలని పట్టుబడుతోంది.

# శ్రద్ధావాకర్ హత్యకేసులో 3 వేల పేజీల ఛార్జిషీట్



**న్యూఢిల్లీ, జనవరి 22:** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన శ్రద్ధా వాకర్ హత్య కేసులో మూడువేల పేజీల ఛార్జిషీట్‌ను పోలీసులు సిద్ధం చేశారు. అందులో ఫోరెన్సిక్, ఎలక్ట్రానిక్ ఆధారాల గురించి పేర్కొన్నారు. 100 మంది సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేశారు. వీటి ఆధారంగా తుది ఛార్జిషీట్‌ను రూపొం దించనున్నారు. ఈ హత్య కేసులో నేరస్తుల్ని గుర్తించేదిశగా దర్యాప్తు సాగు తున్నదని భావిస్తున్నారు. పోలీసులు ఇప్పటికే కీలక ఆధారాలను సేకరించినట్లు తెలుస్తోంది. ఈ కేసులో నిందితుడైన ఆఫ్తాబ్ అంగీకార వాంగ్మూలం, నార్కో పరీక్షల నివేదికను కూడా ఛార్జిషీట్‌కు జత చేయనున్నారు. ప్రస్తుతం అది న్యాయ నిపుణుల సమీక్షలో ఉంది. ఈ నెలాఖరుకు ఛార్జిషీట్‌ను దాఖలు చేసే అవకాశాలున్నాయి. ఆఫ్తాబ్ నుంచి రాబట్టిన వివరాల ఆధారంగా దక్షిణ ఢిల్లీలోని పలు ప్రాంతాల నుంచి 13 మానవ ఎముకలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటి డిఎన్‌ఎలు శ్రద్ధా తండ్రి డిఎన్‌ఎతో సరిపోలాయి. ఆఫ్తాబ్ ఎప్పటి నుంచో తమ కుమార్తెను హింసిస్తున్నాడని, తాము ఫిర్యాదు చేసినా పోలీసులు చర్యలు తీసుకోలేదని శ్రద్ధా తండ్రి వికాస్ ఆరోపించారు. 2020లో శ్రద్ధా తొలిసారి ఫిర్యాదు చేసినపుడే చర్యలు తీసుకొని ఉంటే ఈ పరిస్థితి తలెత్తకపోయేదని ఆయన అన్నారు. శ్రద్ధా అదృశ్యంపై తాను కూడా మనిక్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా..పోలీసులు స్పందించలేదని ఆయన వాపోయారు. ఈ అంశాల్ని ఉటంకిస్తూ వికాస్ పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.

# త్రిపురలో కాంగ్రెస్, సిపిఎం కూటమితో కలిసేది లేదు : టిఎంసి స్పష్టీకరణ

**అగర్తలా, జనవరి 22:** త్రిపుర అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఐ(ఎం)..కాంగ్రెస్ కూటమితో పొత్తుపై మమతాబెనర్జీనేతృత్వంలోని టిఎంసి స్పష్టతనిచ్చింది. సిపిఐ(ఎం), కాంగ్రెస్ కూటమితో ఎలాంటి అవగాహన కుదుర్చుకునేది లేదని టిఎంసి త్రిపుర అధ్యక్షుడు పీయూష్‌కాంటీబిశ్వాస్ తెలిపారు. కమ్యూనిస్టుల హయాంలో త్రిపురలోని కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, వారిపుడు కాంగ్రెస్‌కు కూడా ఓటువేయరని ఆయనఅన్నారు. సిపిఐ(ఎం), కాంగ్రెస్‌కూటమికి 2021లో బెంగాల్‌లో జరిగిన ఎన్నికల్లో ఎలాంటి ఫలితాలువచ్చాయో, అలాంటి ఫలితాలే త్రిపురలోనూఉంటాయన్నారు.అందుకే తాము ఆకూటమిలో చేరబోమని స్పష్టం చేశారు.తమ పార్టీఅధినేత్రి మమతాబెనర్జీ ఫిబ్రవరి 6న త్రిపురకు వస్తారని, రెండు రోజులపాటు ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. తమ పార్టీ ఆలిండియా కార్యదర్శి అభిషేక్ బెనర్జీ ఫిబ్రవరి 2న ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని బిశ్వాస్ తెలిపారు. త్రిపుర అసెంబ్లీకి ఫిబ్రవరి 16న ఎన్నికలు జరగనున్నాయి.

# నేడు ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల షెడ్యూల్ జారీ

హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల ప్రక్రియకు సంబంధించిన షెడ్యూల్ నేడు(సోమవారం) వెలువడే అవకాశం ఉంది. ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల ప్రక్రియను ప్రారంభించిన 37 రోజుల్లో పూర్తి చేసేలా షెడ్యూల్‌ను రూపొందించినట్లు తెలుస్తోంది. ఖాళీల వివరాలను ప్రకటించడం మొదలు.. బదలీలకు దరఖాస్తులు.. వెరిఫికేషన్ అనంతరం బదలీలు. అలాగే పదోన్నతులకు సంబంధించిన ప్రక్రియ సంబంధించి కూడా ప్రమోషన్లు పొందేవారి సంఖ్య.. దరఖాస్తు.. వెరిఫికేషన్ అనంతరం పదోన్నతులు జారీ. ఇలా మొత్తం ప్రక్రియను 37 రోజులలోనే పూర్తి చేసేలా షెడ్యూల్‌ను జారీచేసే అవకాశం ఉన్నట్టు తెలిసింది. బదలీలకు సంబంధించిన మార్గదర్శకాలను సైతం జారీ చేసే అవకాశం ఉంది.

**2008 డిఎస్సీ వరకు ఉన్న ఎస్‌జిటిలకు ఎస్‌ఎలుగా పదోన్నతులు**

జుపస్తు ప్రస్తుతం ఇస్తున్న పదోన్నతుల్లో సెకండరీ గ్రేడ్ టీచర్ల నుంచి స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు పొందనున్నారు. ఇలా ఎస్‌జిటీ నుంచి ఎస్‌ఏలుగా పదోన్నతులు పొందే వారిలో 2008 డీఎస్సీ ద్వారా ఎస్‌జీటీలు ఉద్యోగాలు పొందిన వారి వరకు ఎస్‌ఏలుగా పదోన్నతులు పొందే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. స్కూల్ అసిస్టెంట్ నుంచి గెజిటెడ్ హెడ్మాష్టర్లుగా పదోన్నతులు పొందనున్నారు. గెజిటెడ్ హెడ్మాష్టర్లుగా

**37 రోజుల్లో ప్రక్రియ పూర్తి**

**బదలీలకు మార్గదర్శకాలు సైతం జారీచేసే అవకాశం**

పదోన్నతులు పొందే వారిలో 2002 డీఎస్సీ ద్వారా స్కూల్ అసిస్టెంట్లుగా ఉద్యోగాలు పొందిన వారు.. అలాగే 2003 డీఎస్సీ ద్వారా ఎస్‌ఏలుగా ఉద్యోగాలు పొందిన రిజర్వేషన్ కేటగిరిలకు చెందిన వారికి గెజిటెడ్ హెడ్మాష్టర్లుగా పదోన్నతులు పొందే అవకాశం ఉన్నట్టు తెలిసింది.

**బదలీలపై..**

బదలీలకు ఎన్ని సంవత్సరాల వారు అర్హులు.. ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నవారు అర్హులనే వాటిపై కూడా మార్గదర్శకాలను జారీ చేసే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను పాఠశాల విద్యా శాఖ అధికారులు రూపొందించారు.. వాటిని షెడ్యూల్‌తో పాటు జారీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. 37 రోజుల్లో మొత్తం ప్రక్రియను పూర్తి చేయనున్నారు. ఏ రోజు నుంచి బదలీలు, పదోన్నతులకు సంబంధించిన ప్రక్రియలో భాగంగా.. పాఠశాలల్లో క్లియర్ వెకెన్సీ లిస్టును, గ్రేడ్-2 హెడ్మాష్టర్స్ మరియు స్కూల్ అసిస్టెంట్ వెకెన్సీ లిస్టును ఒక రోజు ప్రకటిస్తారు. ఆన్‌లైన్‌లో బదలీల కోసం దరఖాస్తులను స్వీకరించడానికి 4 రోజుల సమయం కేటాయిస్తారు. వాటికి సంబంధించిన హార్డ్ కాపీలను సమర్పించడానికి 3 రోజుల సమయం ఇవ్వనున్నారు. ఉపాధ్యాయులు సమర్పించిన సర్టిఫికెట్స్‌ను వెరిఫికేషన్‌ను 3 రోజుల్లో పూర్తి చేస్తారు. డీఈవో ఆఫీసులో సీనియారిటీ లిస్టుతోపాటు ప్రమోషన్లకు అర్హులైన వారి లిస్టును ప్రకటిస్తారు. వాటిపై అభ్యంతరాలను ఒక రోజు స్వీకరిస్తారు. వాటిని ఆర్‌జెడీ స్థాయిలో ఒక రోజు పరిశీలించి పరిష్కరిస్తారు. మరో రోజు ఫైనల్ సీనియారిటీ, ప్రమోషన్ లిస్టును ప్రకటిస్తారు. గ్రేడ్-2 హెడ్మాష్టర్స్ బదలీలకు వెబ్ ఆప్షన్లకు ఒక రోజు సమయం ఇస్తారు. ఒక రోజు బదలీలు చేస్తారు. రెండు రోజులు ఎస్‌ఏలు బదలీలకు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి మరో రెండు రోజులు బదలీలకు అవకాశం ఇస్తారు. ఎస్‌ఏల బదలీల అనంతరం ఎస్‌ఏలుగా పదోన్నతులు పొందడానికి వెకెన్సీల లిస్టును ప్రకటిస్తారు. ఎస్‌జీటీ నుంచి ఎస్‌ఏలుగా పదోన్నతులు పొందేవారి నుంచి దరఖాస్తులు. బదలీలకు అవకాశం ఉన్న ఎస్‌జీటీల లిస్టు ఒక రోజు ప్రకటిస్తారు. తరువాత 2 రోజులపాటు బదలీల కోసం దరఖాస్తులను స్వీకరిస్తారు. ఇలా మొత్తం 32 రోజులలోన ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులకు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేయనున్నారు. వీటికి సంబంధించిన షెడ్యూల్‌ను ఒకటి, రెండు రోజుల్లో ప్రకటించనున్నారు.

## ఆడబిడ్డలు.. తస్మాత్ జాగ్రత్త

ట్విట్టర్‌లో పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త: సింగరేణి కాలనీలో ఆరు సంవత్సరాల పసిబిడ్డకే కాదు, ముఖ్యమంత్రి కార్యాలయంలో పనిచేసే మహిళా ఉన్నతాధికారికి భద్రత లేదని పాలనలో ఉన్నామని టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి అన్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారి స్మిత సభర్వాల్ చేసిన ట్వీట్‌పై పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి స్పందించారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. సిఎం కెసిఆర్ పాలనలో మినిమమ్ గవర్నెన్స్, మ్యాగ్జిమమ్ పాలిటిక్స్ ఫలితం ఇది అన్నారు. ఆడబిడ్డలు తస్మాత్ జాగ్రత్త అంటూ ట్వీట్ చేశారు.

**మరో ట్వీట్‌లో కుంభకోణాలపై సిబిఐ విచారణ జరిపించాలి**

విద్యుత్ సంస్థల కుంభకోణాలపై కేంద్రం సిబిఐ విచారణ జరిపించాలంటూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మరో ట్వీట్ చేశారు. చత్తీస్‌ఘడ్ విద్యుత్ ఒప్పందంలోనూ, యాదాద్రి-భద్రాద్రి నిర్మాణంలో కుంభకోణాలు విద్యుత్ సంస్థల పతనానికి కారణం కాబోతున్నాయని తాము ముందునుంచే చెబుతున్నామన్నారు. ఇదే విషయాన్ని సంస్థల సిఎండి ప్రభాకర్‌రావు, రఘుమా రెడ్డిలు చెప్పకనే చెప్పారని, ఇప్పటికైనా విద్యుత్ సంస్థల కుంభకోణాలపై కేంద్రం సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## గ్రేటర్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత

ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్‌గవర్నెన్స్ కాన్ఫరెన్సులో డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్ వాసులకు మౌలిక సదుపాయాల కల్పన విషయంలో ప్రాధాన్యత ఇస్తున్నామని డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి అన్నారు. ఆల్ ఇడియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నెన్స్ కాన్ఫరెన్సులో డిప్యూటీ మేయర్ పాల్గొన్నారు. గోవా పర్యటనలో భాగంగా అక్కడ జరుగుతున్న పలుకార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కాన్ఫరెన్సులో డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి కెటిఆర్ అభివృద్ధి ఆలోచన, ఆదేశాలకు అనుగుణంగా కొనసాగుతున్నాయన్నారు. రహదారులు, నాలాల అభివృద్ధి తదితర అంశాలపై సమావేశంలో వివరించారు. ట్రాఫిక్ సంబందించి ఎస్‌ఆర్‌డిపి పనులు చేపడుతున్నామని, అందులోన భాగంగా రెండు లైన్ల నుంచి నాలుగు లైన్ల ఫ్లైఓవర్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అండర్‌పాస్‌లు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలను రూపొందించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచనలకు అనుగుణంగా పర్యవరణాన్ని రక్షించేందుకు హరితహారం కార్యక్రమాన్నిన రూపొందించినట్లు తెలిపారు. ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని, ఎన్నో అవార్డులు వచ్చాయన్నారు.



## గవర్నర్‌ను అవమానపరచడం సరికాదు

ప్రతిసారి ప్రోటోకాల్ ఉల్లంఘన : మాజీ ఎమ్మెల్సీ రామ్‌చందర్‌రావు

హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త: రాష్ట్రంలో యేడాదికి నాలుగు సార్లు జరగాల్సిన అసెంబ్లీ రెండు సార్లు మాత్రమే జరుగుతుందని, ప్రతి బడ్జెట్ ప్రసంగం గవర్నర్‌తో మొదలు పెడతారని, పార్లమెంటు ఉభయ సభల్లో స్పీకర్ మాట్లాడారని కానీ ఇక్కడ అందుకు భిన్నంగా జరుగుతుందని మాజీ ఎమ్మెల్సీ రాంచదర్‌రావు అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రతి బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రభుత్వం తీసుకుంటున్న పాలసీ వివరాలను వెల్లడిస్తారన్నారు. ప్రభుత్వం ఇచ్చే స్టేట్‌మెంట్‌ను ప్రభుత్వం తరుపున చదువుతారన్నారు. తెలంగాణలోన మాత్రం గవర్నర్‌కు అవమానపరుస్తున్నారు. గతంలో జరిగిన అసెంబ్లీ సమావేశాలు గవర్నర్ లేకుండానే బడ్జెట్ సమావేశాలను నిర్వహించారన్నారు. ఈసారి రెండవ సారి అన్నారు. ఈసారి కూడా గవర్నర్ ప్రసంగం లేకుండానే అసెంబ్లీ సమావేశాలు నడిచేందుకు సిద్ధమవుతుందన్నారు. గవర్నర్ సైతం నా ప్రభుత్వం అని చెప్తారన్నారు. గవర్నకు బడ్జెట్‌కు పిలవకుండా అవమాన పరుస్తున్నారన్నారు. ఆర్థిక పరమైన బిల్లులను ఆపేది లేదని, తెలంగాణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఎలాంటి నిర్ణయం తీసుకోనని గవర్నర్‌న స్పష్టం చేశారన్నారు. అసెంబ్లీని ప్రోరోగ్ చేయకుండా, గవర్నర్ ప్రసంగం అవసరం లేదని చెప్తున్నారన్నారు. గవర్నన్ టార్గెట్ చేస్తున్నారన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను సస్పెండ్ చేస్తున్నారన్నారు. గత అసెంబ్లీ సమావేశంలో ఈటల రాజేందర్‌తో పాటు పలువురుని సస్పెండ్ చేస్తున్నారన్నారు. ఇష్టం వచ్చినట్లు అసెంబ్లీని నడుపుతున్నారన్నారు. ప్రతిపక్షాలు ఉండవద్దు, గవర్నర్ ప్రసంగం ఉండకుండా మీ సభ్యులతో నడుపుకుంటున్నారన్నారు. నిజాం, నిరంకుశ పాలన సాగుతుందన్నారు. తెలంగాణ ప్రజలు ప్రతిఘటిస్తారన్నారు. యాదగిరి గుట్టకు పోతే ప్రోటోకాల్ ఉండదు, సమ్మక్క సారలమ్మకు వద్దకు వెళితే ప్రోటోకాల్ ఉండదన్నారు. గవర్నర్‌కు ఎందుకు ప్రోటోకాల్ ఉండదన్నారు. గవర్నర్‌ను అవమానపరచడం మంచిది కాదని తాము భావిస్తున్నామన్నారు.

## ఎంఎల్‌సి కవిత పర్యటనలో నిరసనలు

శిలాఫలకంపై కనిపించని పేరు

జడ్పీ చైర్మన్ కించపరచారంటూ ఆగ్రహం

పోటాపోటీగా నినాదాల జోరు

భూపాలపల్లి, జనవరి 22, ప్రభాతవార్త: భూపాలపల్లి పర్యటనకు వచ్చిన ఎంఎల్‌సి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు నిరసనలు ఎదుర య్యాయి. భూపాలపల్లి పట్టణంలో టీబీజీకేఎస్ బ్రాంచీ కార్యాలయం నూతన భవన ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకంపై ఎంఎల్‌సి, మాజీ తెలంగాణ రాష్ట్ర తోలి సభాపతి సిరికొండ మదుసూదనాచారి పేరు లేకపోవటం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ అనుచరులు పెద్ద ఎత్తున నిరసన తెలుపుతూ నినాదాలు చేశారు. ఇందుకు ప్రతిగా భూపాలపల్లి ఎంఎల్‌ఎ గండ్ర వెంకటరమణారెడ్డికి చెందిన వర్గీయులు నినాదాలు చేయటం ఘర్షణ వాతావరణంకు దారితీసింది. శిలాఫలకంపై ఎందుకు ఎంఎల్‌సి పేరు లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన అనుచరులు పెద్ద ఎత్తున నినాదాలు చేయటంతో పర్యటనకు అవరోదం ఏర్పడింది. అంతేకాకుండా జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీచైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి వర్గీయులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో టీబీజీకేఎస్ ఆవరణ నిరసనలతో హోరెత్తింది.

**ఎంఎల్‌సి కవితకు ఇపి ఆపరేటర్ల వినతి పత్రం**

భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 03లో సింగరేణి సంస్థ ద్వారా బొగ్గు ఉత్పత్తి జరపాలని ఈపి ఆపరేటర్లు ఎంఎల్‌సి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు కవితకు వినతి పత్రం అందజేశారు. కేటికే ఓసీపీ 3లో సింగరేణి సంస్థ ద్వారానే బొగ్గు ఉత్పత్తి చేయాలని, ప్రవేట్ సంస్థలకు అప్పగించరాదని కోరుతూ వినతి పత్రం అందజేసినట్లు ఈపి ఆపరేటర్ల తరపున కుసుమ సుధాకర్ తెలిపారు.

# సినీకార్మికుల గృహాల్లో అక్రమాలు

● చిత్రపురి కాలనీపై నిగ్గుతేల్చిన సహకార శాఖ

హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త: తెలుగు సినీ పరిశ్రమకు చెందిన కార్మికుల గృహాలకు సంబంధించిన చిత్రపురి కాలనీలో జరిగిన అక్రమాలపై సహకార శాఖ అధికారులు నిగ్గు తేల్చారు. చిత్రపురి కాలనీ హౌసింగ్ సొసైటీలో నిధుల గోల్‌మాల్ జరిగినట్లు విచారణలో వెలుగు చూసింది. తెలుగు సినిమా పరిశ్రమలో పనిచేస్తున్న టెక్నీషియన్లు, ఆర్టిస్టులు, వర్కర్లు తదితర 24 క్రాఫ్ట్‌లకు చెందిన వారికి సొంత ఇల్లును సమకూర్చేందుకు తెలుగు సినీ వర్కర్స్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ (చిత్రపురి కాలనీ హౌసింగ్ సొసైటీ) ఏర్పాటు చేసుకున్నారు. ఈ సొసైటీలో 4,213 ప్లాట్లు ఉండగా, సహకార సొసైటీ బైలా ప్రకారం సొసైటీలో ఉన్న ప్లాట్ల కంటే 10 శాతానికి మించి ఎక్కువ సభ్యత్వాలు ఇవ్వకూడదనే నిబంధన ఉంది. అయితే ఈ నిబంధనలకు విరుద్ధంగా 5 వేలకు పైగా సభ్యత్వాలు ఇచ్చారు. అంతేకాకుండా అనర్హులైన సభ్యులకు ఇళ్లను కేటాయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సహకార శాఖ అధికారి 51 విచారణకు ఆదేశాలు ఇవ్వడంతో దీంతోపాటు, సెక్షన్ 60 ప్రకారం కూడా విచారణ జరగడంతో నిధుల గోల్‌మాల్ వ్యవహారం బయటపడింది. సినీ కార్మికులకు ఇళ్లను కేటాయించేందుకు ఏర్పాటు చేసిన ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీ ఎటువంటి ధృవీకరణ లేకుండానే 336 ప్లాట్లను అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసినట్లు సహకార శాఖ అధికారుల విచారణలో వెలుగులోకి వచ్చింది. తొలిదశలో 336 వరకూ అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగినట్లు గుర్తించారు. సినీ రంగంతో సంబంధం లేకుండా, కమిటీ సిఫార్సులు లేకుండా అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేశారని నిర్ధారణ చేశారు. బినామీ పేర్లు తదితర అవకతవకలకు పాల్పడి అక్రమంగా చేసిన ఈ 336 రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలంటూ సంబంధించిన సబ్ రిజిస్ట్రార్‌కు నోటీసులు జారీ చేశారు.

**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి:**

**తెలంగాణ మూవీ ఆర్టిస్టుల సంఘం**

చిత్రపురి కాలనీలో గృహాల కేటాయింపులో జరిగిన అవినీతి అక్రమాలకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ సినిమా అండ్ టీవీ స్టిల్ ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కర్ణేకోట వెంకటేశ్ డిమాండ్ చేశారు. చిత్రపురి కాలనీలో జరుగుతున్న మోసాలు, అక్రమాలపై ఇటీవలకాలంలో తాము ఆందోళనలు, అధికారులకు వినతిపత్రాలు సమర్పించామన్నారు. సినిమా కార్మికులతో సంబంధం లేని బయట వ్యక్తులైన కొందరు ప్రజా ప్రతినిధులు, పార్టీల నేతలు, పోలీసు కుటుంబీకులు వంటి అనర్హులైన వారికి ఇళ్లను కేటాయించడం జరిగిందని చెప్పారు. సినీ కార్మికులకు ఇళ్ల కేటాయింపు కోసం ఏర్పాటు చేయబడిన హౌసింగ్ సొసైటీ వారిని పక్కన పెట్టి చిత్ర పరిశ్రమతో సంబంధం లేని వ్యక్తులకు ఎలా కేటాయించారని, అటువంటి వారిపై చర్యలు తీసుకుని, అక్రమంగా కేటాయింపులు, రిజిస్ట్రేషన్లు జరిగిన ప్లాట్లు, విల్లాలను స్వాధీనం చేసుకుని వాటిని సినీ కార్మికులకు ఇవ్వాలని అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటేశ్ డిమాండ్ చేశారు.

## ఆశ్రమ పాఠశాల సమస్యలను పట్టించుకోవాలి

ఐటిడిఎ అధికారులు చొరవ చూపాలి

పాఠశాల నిర్వహకులు, ప్రధానోపాధ్యాయులు సమస్యలు చెబితే పరిష్కరించాలి

కేంద్ర సహాయ సహకార మంత్రి బి.ఎల్.వర్మ

తాడ్వాయి, ప్రభాతవార్త: ఏజెన్సీ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థుల అభివృద్ధి కోసం ఐటిడిఏ అధికారులు చొరవ చూపాలని కేంద్ర సహాయ సహాకార మంత్రి బిఎల్.వర్మ అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పాఠశాలను సందర్శించడం కోసం పర్యటించిన మంత్రి మండల కేంద్రమైన తాడ్వాయిలోని తాడ్వాయి ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయాలను మంజూరు చేస్తుందని అన్నారు. అదే విధంగా పాఠశాలలో నెలకొన్న సమస్యలను పాఠశాల నిర్వహకులు, ప్రధానోపాధ్యాయులు పలుదపాలుగా ఐటిడిఏ అధికారులకు చెప్పినప్పటికి పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేయడం ఏమిటని ప్రశ్నించారు. అంతేకాకుండా పాఠశాలలో సమస్యలు నెలకొనగా కేంద్ర మంత్రి పీఓకి ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంపై అగ్రహం వ్యక్తం చేశారు. గిరిజనుల అభివృద్ధి కోసం ఏటూరునాగారంలో ఐటిడిఏ కార్యాలయాన్ని నెలకొలిపి దానీ ద్వారా అభివృద్ధికి చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోగా ఆ లక్ష్యాన్ని నెరవేర్చకుండా ప్రాజెక్టు అధికారులు, విద్యా విభాగం అధికారులు తూట్లు పోడుస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మల్లెల రాంబాబు, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ, జిల్లా అధ్యక్షులు చింతలపూరి భాస్కర్‌రెడ్డి, గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాతోదు హుస్సేన్ నాయక్, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రధాన కార్యదర్శి శనగరపు రమేష్, గందుల కృష్ణ, జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కుందురి నరేష్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు చంద మహేష్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జంగ హనుమంతరెడ్డి, గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మదారి శ్రీకాంత్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి పురుషోత్తం, బిజెవైఎం మండల అధ్యక్షులు జిడి.ప్రశాంత్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు తాటి దిలిప్, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దల రఘు, జనతా పార్టీ నాయకులు గొప్ప స్వామి, పాయం నవీన్, గౌరబోయిన రాజు, పాయం రవి, ఆళ్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పాత కక్షలతో వెంటాడి వేట కోడవళ్లతో యువకుడి దారుణ హత్య

హైదరాబాద్ (గోషామహల్), జనవరి 22, ప్రభాతవార్త: పాత కక్షలతో ఓ యువకుడిని గుర్తు తెలియనివ్యక్తులు వెంటాడి, వేట కోడవళ్లతో అతి దారుణంగా దాడిచేసి హత్య చేసిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం కుల్సుంపురా పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. గోషామహల్ ఎసిపి సతీష్‌కుమార్ కథనం ప్రకారం.. అంబర్‌పేటకు చెందిన జంగం సాయినాథ్(30) గ్లాస్ పంబ్లర్‌గా కోఠి ఇసామియాబజార్‌లో పనిచేస్తున్నాడు. ఆదివారం జియాగూడకు వచ్చాడు.కొందరు గుర్తు తెలియనివ్యక్తులు సాయినాథ్‌ను వెంటాడి, పురానాపూల్ బైపాస్ న్యూరోడ్డుపై పట్టపగలు ముగ్గురు వ్యక్తులు వేటకోడవళ్లతో సాయినాథ్ తలపై, మెడపై దాడిచేశారు.

ఈ దాడిలో తీవ్రగాయాలకు గురై రక్తం మడుగులో పడి ఆ యువకుడు ప్రాణాలను విడిచాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు డాగ్‌స్క్వాడ్స్, క్లూస్ టిమ్ బృందాలను రంగంలోకి దింపారు. మృతదేహానికి శవ పంచనామ జరిపి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. ' డిసిపి జోయల్ డేవిస్, ఎసిపి సతీష్‌కుమార్ వచ్చి హత్యకు గల కారణాలను తెలుసుకున్నారు. ఈకేసును కుల్సుంపురా ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ దర్యాప్తు చేస్తున్నారు. కాగా హంతకుల కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణకు సిఎం కెసిఆర్ సానుకూలమే

● ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్

● తెలంగాణ ఆవిర్భావంలో మాదిగల పాత్ర అత్యంత కీలకం: మంద జగన్నాథం

హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 22, ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణ విషయంలో సిఎం కెసిఆర్ సానుకూలంగా ఉన్నారని ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజ్ స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ విషయంలో అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగిందని, కాని కేంద్రం ఇంతవరకు ఆ విషయంలో నిర్ణయం తీసుకోలేదని పేర్కొన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందర య్య విజ్ఞానకేంద్రంలో మాదిగ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో మాదిగ, మాదిగ ఉపకులాల మేధా వులకు సన్మానం, సదస్సు ఫోరం అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీని వాస్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్య క్రమంలో పాల్గొన్న గువ్వల బాల రాజు మాట్లాడుతూ మాదిగ జాతి బలోపేతం కావాలంటే ఈ వర్గం వారిలో ఉన్న ప్రతిభ బయటకు రావాలని, సమాజం గురించి అవ గాహన పెంచుకోవాలని అన్నారు.





సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజ్

సిఎం కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో మాదిగజాతి అభ్యున్నతి కోసం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరిగిం దని, మాదిగలకు నామినేటెడ్ పదవుల కేటాయింపు విషయంలో సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగే విధంగా చూస్తానని, కెసిఆర్‌తోనే మాదిగజాతికి న్యాయం జరుగుతుందని అన్నారు. మాజీ మంత్రి సదాలక్ష్మి విగ్రహాన్ని ఏర్పాటు చేసే విషయంలో ప్రత్యేక దృష్టిని సారిస్తానని అన్నారు. మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాడికొండ రాజయ్య, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేకప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో మాదిగల పాత్ర అత్యంత కీలకమైందన్నారు. తెలంగాణ తొలితరం ఉద్యమంలో టిఎన్.సదాలక్ష్మి క్రియాశీలక పాత్ర పోషించగా, బిల్లు ఆమోదం సమయంలో లోకసభ స్పీకర్‌గా మీరాకుమారి, కాంగ్రెస్ పార్టీ నాయకురాడు సుశీల్‌కుమార్ షిండేతో పాటు టిఆర్‌ఎస్ ప్రతినిధిగా నేను చేసిన కృషి దేశచరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, ఓయూ వర్సిటీ ప్రొఫెసర్ సి.ఖాసీం, ప్రముఖ రచయిత్రి జూపాక సుభద్ర, ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కృపాకర్ మాదిగ, మాదిగ సంఘాల యునైటెడ్ ఫోరం అధ్యక్షుడు భూమన్న, ఫోరం గౌరవ అధ్యక్షుడు పల్లెల వీరస్వామి, కార్యదర్శి ప్రొఫెసర్ వాసర్ల నతానియేలు, ఉపాధ్యక్షుడు లాయర్‌మల్లన్న, కోఆర్డినేటర్ బర్రె ఆనంద్, బెజ్జంకి రాంబాబు, ముక్కు నరసయ్య, చిలుకా భాస్కర్, జంగా సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రచయిత చిలుకా భాస్కర్ రచించిన 'తూరుపువాడ' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు డిమాండ్లను ఫోరం అధ్యక్షుడు డాక్టర్ చీమా శ్రీనివాస్ ప్రవేశ పెట్టారు. రూ.5వేలకోట్లతో లీడ్ క్యాప్ కార్పొరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని, కార్పొరేషన్ చైర్మన్ పదవిని మాదిగ ఉపకులాలకు కేటాయించాలని,రిజర్వేషన్‌ను 20శాతం పెం చాలని, ఎస్సీ కమిషన్ పదవిని వెంటనే భర్తీ చేసి మాదిగలకు కేటా యించాలని, నామినేటెడ్ పదవులలో మాదిగ, మాదిగ ఉపకులాలకు ప్రాధాన్యత కల్పించి మంత్రివర్గంలో మాదిగలకు చోటు కల్పించాలని సమావేశం తీర్మానించింది.



## సంతోషకర జీవనానికి ఆవాసం

వాసవీ గ్రూప్ ఆనంద నిలయం

హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త: సంతోషకరమైన జీవనానికి ఆవాసం ఆనంద నిలయమని దక్షిణ భారతదేశంలో అతి పెద్ద రియల్ ఎస్టేట్ గ్రూప్‌లలో ఒకటైన వాసవి గ్రూప్ వెల్లడించింది. అటువంటి ఆనంద నిలయాన్ని ఎల్‌బీనగర్ మెట్రో స్టేషన్ వద్ద ప్రారంభించినట్లు ఆదివారం ఒక ప్రకటనలో ఆ సంస్థ యాజమాన్యం తెలిపింది. ఈ ఆనంద నిలయం ప్రారంభోత్సవంలో నటులు శ్రీలీల, అనుపమ పరమేశ్వరన్, డీజె టిల్లు ఫేమ్ జె సిద్ధు పాల్గొనట్లు పేర్కొంది. దాదాపు 100కు పైగా ప్రపంచ శ్రేణి సదుపాయాలు, అత్యుత్తమ కనెక్టివిటీతో రెసిడెన్షియల్ డెవలప్‌మెంట్‌గా వాసవి ఆనంద నిలయాన్ని నప్రారంభించడం జరిగిందని పేర్కొంది. దాదాపు 29.3 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించిన ఈ ఆనంద నిలయంలో 11 టవర్లు, 33 అంతస్తుల ఎత్తు, 8 మిలియన్ చదరపు అడుగులతో 3576 అపార్ట్‌మెంట్లు, 2,3,4 బీహెచ్‌కె, స్కై విల్లాల రూపంలో ఉంటాయని వివరించింది. ఈ గేటెడ్ కమ్యూనిటీలో క్రికెట్, బాట్మింటన్ వంటి క్రీడా సదుపాయల, జిమ్‌లు, స్విమ్మింగ్ ఫూల్స్ ఉంటాయని చెప్పింది. పబ్లిక్ క్లబ్ హౌస్‌లు, బాంక్విట్ హాల్స్, రిక్రియేషనల్, మినీ థియేటర్, యోగా, మీటింగ్ రూమ్‌లు వంటివి ఉంటాయని తెలియచేసింది. ఈ సందర్భంగా వాసవీ గ్రూప్ సీఎండి వై విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఇది అత్యంత సౌకర్యవంతమైన ప్రాంతంలో ఉండటంతో పాటు, హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలకు సులభంగా చేరుకునే రీతిలో ఉంటుందన్నారు. సంస్థ డైరక్టర్లు అభిషేక్ చందా, సౌమ్య చందా మాట్లాడుతూ ఇది హైదరాబాద్ నగరానికి తలమానికంగా ఉంటుందన్నారు. ఈ నూతన డెవలప్‌మెంట్ కోసం బుకింగ్స్‌ను ప్రారభించామని, ప్రారంభోత్సవ ముందస్తు ధర అడుగు 6,799 రూపాయలకు మొదటి 100 బుకింగ్స్‌కు అందించనున్నామని తెలిపారు.

## ఎఇఇ పరీక్షలో మాల్‌ప్రాక్టీస్ కేసు నమోదు

మొబైల్‌ఫోన్‌తో పట్టుబడిన వైనం

పరీక్షకు 75 శాతం మంది హాజరు

హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త: రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లోని అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్(ఏఈఈ) పోస్టుల భర్తీకి సంబంధించిన పరీక్షను ఆదివారం తెలంగాణ వ్యాప్తంగా 7 జిల్లాల్లో నిర్వహించారు. పరీక్ష నిర్వహణ సందర్భంగా ఒక అభ్యర్థిపై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేశారు. మధ్యాహ్నం సెషన్‌లో ఒక అభ్యర్థి మొబైల్ ఫోన్‌తో పరీక్షా కేంద్రంలోనికి వెళ్లి పరీక్ష రాస్తుండగా.. అధికారులు గుర్తించి అతనిపై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేశారు. దీంతోపాటు పోలీసులకు తెలిపి కేసు నమోదు చేసినట్టు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) ప్రకటించింది. పరీక్షకు 75 శాతం మంది హాజర య్యారు. పరీక్షను 7 జిల్లా కేంద్రాల్లోని 176 కేంద్రాల్లో నిర్వహించినట్టు కమిషన్ ప్రకటించింది. వివిధ ప్రభుత్వ శాఖల్లోని 1540 ఏఈఈ పోస్టుల భర్తీ కోసం సెప్టెంబర్ 3న టీఎస్‌పీఎస్‌సీ నోటిఫికేషన్ నంబర్12/2022ను జారీ చేసిన విషయం తెలిసిందే. పరీక్షకు సంబంధించి 81,548 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 75,265 మంది తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నట్టు టీఎస్‌పీఎస్‌సీ ప్రకటించింది. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరిగిన పేపర్-1 పరీక్షకు 61,453 మంది (75.36శాతం) హాజరయ్యారు. మధ్యాహ్నం 2.30 గంల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన పేపర్-2 పరీక్షకు 61,279 మంది (75.14శాతం) హాజరయ్యారు. పరీక్షను ఓఎంఆర్ విధానంలో నిర్వహించారు. పరీక్షను టీఎస్‌పీఎస్‌సీ కమిషన్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన కమాండ్ సెంటర్ నుంచి కమిషన్ ఛైర్మన్ బి జనార్ధన్‌రెడ్డి ఇతర సభ్యులతో కలిసి సమీక్ష నిర్వహించారు.

## 25న జాతీయ ఓటరు దినోత్సవంనాడు ప్రతిజ్ఞ

జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్‌ఎంసి కమిషనర్ లోకేశ్‌కుమార్

హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త: జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా, ప్రభుత్వ, పబ్లిక్ రంగ కార్యాలయాలతో పాటు ప్రైవేటు, ప్రభుత్వ విద్యా సంస్థల్లో జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ నిర్వహించాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్‌ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్ తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ జనవరి 25వ తేదిన జాతీయ ఓటరు దినోత్సవం ప్రతి సంవత్సరం నిర్వహిస్తుందన్నారు. 13వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఓటు వేయడం లాంటిదేమి లేదు, నేను ఖచ్చితంగా ఓటు వస్తాను అనే థీమ్ ప్రకటించారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల కమిషన్ నేను భారతీయున్ని అనే సాంగ్‌ను కూడా విడుదల చేసిందన్నారు. ఎన్నికల కమిషన్ www.eci.gov.in, www.ecisveep.nic.in వెబ్‌సైట్‌లో వివరాలు లభ్యం అవుతాయన్నారు. భారత ఎన్నికల కమిషన్ సూచించి విధంగా తప్పని సరిగా ప్రతజ్ఞసాంగ్‌ను నిర్వహించిన తరువాత ఫోటోలను సామాజిక మీడియలో #main Bharath hoon , # vote dene jayege హ్యాష్‌ట్యాగ్‌తో పోస్టు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎలక్ట్రోలో రిజిస్ట్రేషన్ అధికారులు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఓటరుగా నమోదు అయిన వారికి ఓటరు గుర్తింపు కార్డు పంపిణీ, ఎన్నికల ప్రధాన అధికారి న్యూ ఢిల్లీ నుండి ఇచ్చే సందేశం, సీనియర్ సిటిజన్ ఓటర్లకు సన్మానం చేయాలని, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అదికారి జిహెచ్‌ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్ ఆదేశించారు.

# సింగరేణి పరిరక్షణ మనందరి బాధ్యత



తిరుపతి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ కవిత

- కార్మికుల హక్కులను సాధించాం
- టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలు కవిత

**భూపాలపల్లి, జనవరి 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కన్నతల్లి లాంటి సింగరేణి సంస్థను రక్షించుకోవటం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల పరిరక్షణకు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పనిచేస్తుందని ఆ సంఘం గౌరవ అధ్యక్షురాలు, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత అన్నారు. భూపాలపల్లి ఏరియా పర్యటనకు ఆదివారం వచ్చిన సందర్భంగా బిఆర్ఎస్, టీబీజీకేఎస్ అనుబంధ సంఘాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా ఇటీవల మృతి చెందిన బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ కొక్కుల తిరుపతి కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్, ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, రాష్ట్ర దివ్యాంగుల సంస్థ చైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ నాయకులు బి వెంకట్రావ్, మిర్యాల రాజిరెడ్డి, కెంగర్ల మల్లయ్యలతో కలసి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. అనంతరం టీబీజీకేఎస్ బ్రాంచీ కార్యాలయంలో బ్రాంచీ ఉపాధ్యక్షుడు కొక్కుల తిరుపతి ఇటీవల మరణించగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ప్రారంభిం చారు. అనంతరం జరిగిన సమావేశంకు ఎంఎల్‌సి, తెలంగాణ రాష్ట్ర తొలి సభాపతి సిరికొండ మదుసూదనాచారి, జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి హాజరయ్యారు. కవిత మాట్లాడుతూ తెలంగాణలోని సింగరేణి సంస్థకు 130 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర ఉందని, సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. దేశంలోనే సింగరేణి సంస్థను అగ్రగామిగా నిలిచేందుకు సిఎం కేసిఆర్, సింగరేణి సంస్థ సీఎండీతో పాటు పని చేస్తున్న ఉద్యోగుల సహకారంతో ముందుంచటం జరిగిందని వెల్లడించారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దశల వారిగా పోరాట ఆందోళన కార్యక్రమాలను చేపట్టి, సింగరేణి వ్యాప్తంగా సింగరేణి కార్మికుల కుటుంబాలకు చెందిన 18 వేల మందికి అనేక అవరోదాలు ఎదురయినా డిపెండెంట్ ఉద్యోగాలను కల్పించి వారి కుటుంబాల్లో వెలుగులను నింపిన ఘనత సీఎం కేసిఆర్‌కు దక్కుతుందని అన్నారు.

కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం దేశంలోని బొగ్గు బ్లాకులను బహిరంగ మార్కెట్‌లో విక్రయించుటకు పునాది వేయగా తెలంగాణ సర్కార్ అడ్డుకుంటుందని, సింగరేణిలోని ఏ ఒక్క బ్లాకును ఇతర ప్రవేట్ సంస్థలకు అప్పగించకుండా సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేస్తుందని కవిత ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, టీబీజీకేఎస్ కమిటీ మెంబర్‌లు బడితెల సమ్మయ్య, ఏబూసి ఆగయ్య, తుమ్మేటి రఘోత్తంరెడ్డి, చల్లా జక్కిరెడ్డి, మిరుపాల నర్సింగరావు, వారణాసి గౌరిపతిశర్మ, మొత్కుపల్లి సమ్మిరెడ్డి, సజ్జనపుస్వామి తదితరులు పాల్గొన్నారు.



## భారత్, పాక్ సరిహద్దుల్లో బిఎస్ఎఫ్ 'ఆపరేషన్ అలర్ట్'

**అహ్మదాబాద్, జనవరి 22:** భారత గణతంత్ర దినోత్సవాలను దృష్టిలో ఉంచుకొని భారత్..పాకిస్థాన్ సరిహద్దుల వద్ద బిఎస్ఎఫ్ ఏడు రోజుల ఆపరేషన్ అలర్ట్‌ను ప్రారంభించింది. గుజరాత్‌లోని కచ్, రాజస్థాన్‌లోని బర్మర్ జిల్లాల్లో బిఎస్ఎఫ్ జవాన్లు ఈ ఆపరేషన్ అలర్ట్‌లో పాల్గొంటున్నారు. ఇండో..పాక్ సరిహద్దు వెంబడి భద్రతను మరింత పెంచారు. ఈ నెల 28 వరకు ఈ ఆపరేషన్ అలర్ట్ కొనసాగుతుందని అధికారులు తెలిపారు. రిపబ్లిక్ డే ఉత్సవాల సందర్భంగా దేశ వ్యతిరేక శక్తుల దుశ్చర్యలను కట్టడి చేయడానికే ఈ ఆపరేషన్ అలర్ట్ అని గుజరాత్ ఫ్రాంటియర్ ఓ ప్రకటనలో తెలిపింది. ఇండో..పాక్ సరిహద్దున ఉన్న గుజరాత్‌లోని కచ్ ప్రాంతాన్ని అత్యంత సున్నితమైన ప్రాంతంగా పరిగణిస్తారు. చేపల వేట కోసం పడవలపై భారత జలాల్లోకి పాక్ జాతీయులు అనేకమార్లు ఆ ప్రాంతంలోకి రావడం, పట్టుబటడంవంటివి జరిగాయి. ఒక్క 2022లోనే గుజరాత్ ప్రాంతంలో 22మంది పాక్ మత్స్యకారులను పట్టుకోవడం జరిగింది. వారి నుంచి 79 పడవలను, రూ.250 కోట్లు విలువ చేసే హెరాయిన్. రూ.2.49 కోట్ల విలువైన చరాస్‌ను బిఎస్ఎఫ్ జప్తు చేసింది.

## ముఖ్యమంత్రి కెసిఆర్‌తో రామచంద్ర మిషన్ ప్రతినిధుల భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 22:** గ్రామీణ అభివృద్ధి,వ్యవసాయ రంగంతో పాటు పలు సామాజిక రంగాల్లో సేవలు అందిస్తున్న ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక సంస్థ, రామచంద్ర మిషన్ ప్రతినిధులు ఆదివారం ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. తాము హైదరాబాద్‌లో త్వరలో నిర్వహించనున్న ఆధ్యాత్మిక సమ్మేళనానికి హాజరు కావాల్సిందిగా మిషన్ ప్రస్తుత ఆధ్యాత్మిక గురువు కమలేష్ పటేల్ సిఎం కెసిఆర్‌ను ఆహ్వానించారు. తాము నిర్వహిస్తున్న సామాజిక సేవా ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఈ సందర్భంగా సిఎం కెసిఆర్‌కు వారు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇ-కెవైసి చేస్తేనే పిఎం కిసాన్ నిధులు

### రాష్ట్రాలకు స్పష్టం చేసిన వ్యవసాయ మంత్రిత్వ శాఖ

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేసిన రైతులకు మాత్రమే పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం కింద వ్యవసాయ పెట్టుబడి నిమిత్తం ఆర్థిక సాయాన్ని అందించడం జరుగుతుందని రాష్ట్రాలకు కేంద్రం స్పష్టం చేసింది. రైతుల బ్యాంకు ఖాతాలకు ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్రాలను ఆదేశించింది. ఈ నెల 28వ తేదీ లోపుగా పూర్తి చేయాలని లేకపోతే త్వరలో విడుదల చేయనున్న 13వ విడత పిఎం కిసాన్ సమ్మాన్ నిధులను నిలిపివేస్తామని హెచ్చరించింది. ఈ పథకం అమలులో వివిధ రాష్ట్రాల్లో అక్రమాలు జరిగడం, అనర్హులకు మంజూరు చేయడం వంటివి జరిగాయని ఈ నేపథ్యంలో ఈ కేవైసీ ప్రక్రియ ఉద్దేశ్యం రైతుల వాస్తవికతను ధృవీకరించుకోవడం కోసమేనని స్పష్టం చేసింది. ఎవరైతే ఇలా ఈ కేవైసీ చేసుకున్నారో అలాంటి రైతులకు మాత్రమే పిఎం కిసాన్ 13వ విడత డబ్బులు వస్తాయని, అది చేయకపోతే మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ రావని తేల్చిచెప్పింది. కాగా ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఇలా చాలా సార్లు పీఎం కిసాన్ ఈ కేవైసీ గడువును పొడిగిస్తూ వచ్చింది. డిసెంబరు నెలాఖరుతో ఈ కేవైసీ గడువు ముగియడంతో మరోసారి ఈ నెల 28వ తేదీ వరకూ పొడిగించింది. ఈ పథకం కింద కేంద్రం ఇప్పటి వరకూ 12 విడతల డబ్బులను రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేసింది.

ఇప్పుడు 13వ విడత సొమ్ము రావాల్సి ఉంది. సంక్రాంతి నాటికే పిఎం కిసాన్ సొమ్మును విడుదల చేయనున్నట్లు అధికారులు వెల్లడించినా, ఈ కేవైసీ గూర్చి జాప్యం చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. పిఎం కిసాన్ కింద ఏటా రైతులకు 6 వేల రూపాయలను విడతల వారీగా 2 వేల రూపాయల చొప్పున రైతుల బ్యాంక్ ఖాతాలకు జమ చేస్తోంది. ఈ విధంగా ఇప్పటి వరకూ 12 విడతలుగా రైతులకు ఆర్థిక సాయాన్ని అందించింది. తాజాగా 13వ విడతగా ఈ కేవైసీ చేసిన రైతుల బ్యాంకు ఖాతాల్లో త్వరలో 2 వేల రూపాయల చొప్పున జమ చేయనుంది.

## పాక్‌లో హిందూ మహిళలపై దారుణాలు

### మతం మారనందుకు ఓ మహిళ కిడ్నాప్, గ్యాంగ్ రేప్

**కరాచీ, జనవరి 22:** పాకిస్థాన్‌లో హిందూ మహిళలకు రక్షణ కరువైంది. మత మార్పిడి కోసం ఇస్లామిక్ మతోన్మాదులు దారుణాలకు పాల్పడుతున్నారు. సింధ్ ప్రావిన్స్‌లో ఓ వివాహిత మహిళపై కొందరు దుండగులు కిరాతక చర్యకు పాల్పడ్డారు. మతం మారాలని బెదిరించగా..అందుకు నిరాకరించడంతో కిడ్నాప్ చేసి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఉమర్‌కోట్ జిల్లాలోని సమరో పట్టణంలో జరిగిన ఈ ఘటనపై బాధితురాలు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకూ పోలీసులు కేసు నమోదు చేయలేదు. తనపై కొందరు వ్యక్తులు అత్యాచారానికి పాల్పడ్డారని బాధితురాలు చెప్పినా ఆదివారం వరకు కేసు నమోదు చేయడంలో మిర్‌పుర్‌ఖాస్ పోలీసులు విఫలమయ్యారని స్థానిక హిందూ నేత ఒకరు తెలిపారు. బాధితురాలితోపాటు ఆమె కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్ బయటే కూర్చున్నా కేసు నమోదు చేయకపోవడం గమనార్హం.

తనను ఇస్లాంలోకి మారాలని ఇబ్రహీం మాంగ్రియో, పున్నో మాంగ్రియో, వారి అనుచరులు బెదిరించారని, ఒప్పుకోనందుకు తనను కిడ్నాప్ చేసి మూడు రోజులపాటు అత్యాచారానికి పాల్పడ్డారని బాధితురాలు చెప్పిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. కిడ్నాపర్ల నుంచి తప్పించుకొని ఇంటికి చేరుకున్నానని ఆమె పేర్కొన్నారు. సింధ్ ప్రావిన్స్‌లో ఇటీవల ఇలాంటి ఘటనలు అధికమయ్యాయి. హిందూ యువతులు, మహిళల్ని కిడ్నాప్ చేయడం, బలవంతంగా మత మార్పిడులకు ఒప్పించడం, పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేయడంలాంటి ఘటనలు అక్కడ జరుగుతున్నాయి. హిందువులు అధికంగా ఉండే థార్, ఉమర్‌కోట్, మిర్‌పుర్‌ఖాస్, ఘోట్కీ, ఖైరాపూర్ ప్రాంతాల్లో పరిస్థితి దారుణంగా ఉంది. గతేడాది జూన్‌లో తనను బలవంతంగా ఇస్లాంలోకి మార్చి ఓ ముస్లిం పెళ్లి చేసుకున్నాడని కరీనాకుమారి అనే బాలిక కోర్టుకు తెలిపింది. గతేడాది మార్చిలో సత్రన్ ఓద్,కవితాభీల్, అనితభీల్ అనే బాలికలను కిడ్నాప్ చేసి బలవంతంగా మతమార్పిడికి పాల్పడ్డారు. 8 రోజుల తర్వాత ముస్లిం పురుషులతో వారికి పెళ్లి జరిపించారు. అదే నెలలో పూజాకుమారి అనే యువతి ఓ పాకిస్థానీని పెళ్లి చేసుకోవడానికి నిరాకరించడంతో రోహ్రీలో ఆమెను ఇంటి వద్దే తుపాకీతో కాల్చి చంపారు.

## ఉపాధ్యాయులకు పాఠశాల విద్య డైరెక్టర్ క్షమాపణ చెప్పాలి: ఎస్‌టియు డిమాండ్

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేన క్షమాపణలు చెప్పాలని ఎస్టీయూ టీఎస్ డిమాండ్ చేసింది. మహిళా జాతిని కించపరిచేలా ఉపాధ్యాయురాళ్లను ఉద్దేశించి దేవసేన చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనుకకు తీసుకుంటూ క్షమాపణ చెప్పాల్సిందేనని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి సదానందం గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎం పర్వత్‌రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి బి భుజంగరావు డిమాండ్ చేశారు. స్పౌజ్ టీచర్లుగా తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాటను నేరవేర్చాలని, భార్యాభర్తలను ఒకేచోటకు చేర్చి ప్రశాంతంగా బ్రతుకనివ్వాలని మొరపెట్టుకోవడానికి పాఠశాల విద్య డైరక్టర్ కార్యాలయం ముందు ఉపాధ్యాయులు మౌనంగా నిరసనను సత్యగ్రహ మార్గంలో తెలియజేస్తే.. తానూ ఒక మహిళనే అనే విషయాన్ని విస్మరించి డైరక్టర్ శ్రీదేవసేన టీచర్లా- రౌడీలా అంటూ వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామనానరు. గతంలో దేవసేన ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్‌గా ఉన్న 6 నెలల కాలానికే తన తల్లి అనారోగ్యం పాలైందని.. హైదరాబాద్‌కు పోస్టింగ్ తెచ్చుకున్నప్పుడు ఉపాధ్యాయులుగా తాము తోటి మహిళా అధికారిని అర్థం చేసుకున్నామని గుర్తు చేశారు. కానీ ఖమె మాత్రం సంస్కారం మరచి ఇలా మాట్లాడటం విద్యా శాఖకే అవమానకరమని సదానందం గౌడ్, పర్వత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

## ఉపాధ్యాయుల పదోన్నతుల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలి

### విద్యా మంత్రి సబితకు బిటిఎ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో ఉపాధ్యాయులకు చేపట్టబోయే బదలీలు, పదోన్నతుల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను అమలు చేయాలని బహుజన టీచర్స్ అసోసియేషన్(బీటీఏ) డిమాండ్ చేసింది.బదలీలు, పదోన్నతుల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయకపోతే ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతుందని బీటీఏ రాష్ట్ర అధ్యక్షులు కల్వదర్శి చైతన్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడీ గంగరాజు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని కోరుతూ విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డిని ఆదవారం తన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం ఇచ్చినట్టు బీటీఏ నాయకులు తెలిపారు. కామన్ రోస్టర్ మెథడ్‌లోనే ప్రమోషన్లను ఇవ్వాలని.. ఎస్సీ, ఎస్టీలకు అడిక్వసిని ఇంప్లిమెంట్ చేయరాదని మంత్రిని కోరారు. ప్రధానో పాధ్యా యుల బదలీలకు 5 సంవత్సరాలను.. మిగిలిన వారికి 8 సంవత్స రాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. పదోన్నతులు మ్యానువల్‌గా.. బదలీలు ఆన్‌లైన్‌లో జరిగేలా చూడాలని వారు మంత్రిని కోరారు.

## యువతకు అత్యధిక ప్రాధాన్యత కల్పించింది రాజీవ్‌గాంధీయే

- రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మాణిక్‌రావు ఠాక్రే



రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్ (సైఫాబాద్), జనవరి 22, ప్రభాతవార్త:** స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ దేశంలో యువతకు అత్యధిక ప్రాధాన్యత కల్పించారని ఎఐసిసి నేత టి-పిసిసి ఇన్‌ఛార్జి మాణిక్‌రావు ఠాక్రే చెప్పారు. 18 సంవత్సరాలు నిండినవారికే ఓటు హక్కు కల్పించి చరిత్రను సృష్టించారని తెలిపారు. రాజీవ్‌గాంధీ పేరిట పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు ప్రతి ఏడాది క్రికెట్ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. రాజీవ్‌గాంధీ మెమోరియల్ 40వ ఆల్ ఇండియ రాజీవ్‌గాంధీ యూ-19 టి 20 డే అండ్ నైట్ క్రికెట్ ఛాంపియన్ షిప్ 2023 సెమీ ఫైనల్‌ను ఆదివారం రాత్రి ఎల్‌బి స్టేడియంలో ప్రారంభించిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. టి-పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తూ 21 సంవత్సరాలు ఉన్నవారు చట్టసభలలో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలన్నారు. ప్రస్తుతం 25 సంవత్సరాలు నిండినవారికే అవకాశం ఉందని, తాము 21 సంవత్సరాలు ఉన్నవారికి అవకాశం కల్పించాలని కృషి చేస్తామని చెప్పారు. వి.హనుమంతరావు ఏమి డబ్బులు సంపాదించుకోలేదని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. వి.హనుమంతరావు మాట్లాడుతూ ఎఐసిసి నేత రాహుల్‌గాంధీ దేశంలో చేపట్టిన భారత్ జోడో యాత్రను స్ఫూరిగా తీసుకుని భారత్ జోడో అండర్ 19 టి 20 క్రికెట్ పోటీలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఎల్‌పి నేట భట్టి విక్రమార్క, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి శేషు, కాంగ్రెస్ నేతలు రోహిత్ చౌదరి, ఎం.కోదండరెడ్డి, కమలాకర్, శ్రీకాంత్‌గౌడ్, ఆర్.లక్ష్మణ్‌యాదవ్, యాదగిరిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### ట్రోఫీని కైవసం చేసుకున్న సిఎఫ్ఐ జట్టు

రాజీవ్‌గాంధీ మెమోరియల్ అండర్ 19 టి 20 క్రికెట్ ఛాంపియన్ సిఎఫ్ఐ జట్టు ఎల్‌బి స్టేడియంలో జరిగిన రాజీవ్‌గాంధీ మెమోరియల్ అండర్ 19 టి-20 ఛాంపియన్‌గా సిఎఫ్ఐ జట్టు నిలిచింది. ఫైనల్ పోటీలో హైదరాబాద్ జట్టుపై విజయం సాధించింది. ఫైనల్ పోటీలో తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 120 పరుగులు చేసింది. ఆ తరువాత బ్యాటింగ్‌కు దిగిన సిఎఫ్ఐ జట్టు నాలుగు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సేదించింది. 16 బాల్లు మిగిలియండగానే 121 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. అనంతరం వి.హనుమంతరావు సిఎఫ్ఐ జట్టుకు ట్రోఫిని అందజేశారు.

## ఓ పక్క ఆర్థిక సంక్షోభం.. మరోపక్క స్థానిక ఎన్నికలు

### వాయిదాకే మొగ్గుచూపిస్తున్న అధికారపక్ష కూటమి

**కొలంబో, జనవరి 22:** తీవ్ర ఆర్థికసంక్షోభంలో కూరుకుపోయిన శ్రీలంక ప్రభుత్వం ఓపక్క ఆర్థిక వ్యవస్థను గాడిలోపెట్టేప్రయత్నాలుచేస్తూనే స్థానికసంస్థల ఎన్నికలకు సిద్ధం అవుతోంది. శ్రీలంకలో స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే మార్చి తొమ్మిదవ తేదీ నిర్వహించాలని ఎన్నికల సంఘం ప్రకటించింది



ఆర్థిక పరిపుష్టి పూర్తిగా క్షీణించినస్థితిలో ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం ప్రకటించేంతవరకూ ఈ నిర్ణయం కొనసాగుతుందని వెల్లడించింది. స్థానిక ఎన్నికలు అంతకుముందు ఆరునెలలు వాయిదాపడ్డాయి. ఇందుకుకారణం దేశం అనూహ్యరీతిలో ఆర్థికసంక్షోభంలో కూరుకుపోవడం, రాజకీయ సంక్షోభం పతాకస్థాయికి చేరి మాజీ ప్రధాని గోటబయ రాజపక్షకు ఉద్వాసన పలికేస్థాయివరకూ వెళ్లినసంగతి తెలిసిందే. తదనంతర రాజకీయ పరిణామాల్లో రణిల్‌విక్రమ్‌సింఘే దేశ అధ్యక్షుడుగా బాధ్యతలుచేపట్టి సంక్షోభాన్ని చక్కదిద్దేందుకు ప్రయత్నాలుచేస్తున్నారు. రాజ్యాంగం నిర్దేశించిన విధంగా శ్రీలంకలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి. మొత్తం 340 మండళ్లకు వచ్చే మార్చి తొమ్మిదిన ఎన్నికలునిర్వహించేందుకుఎన్నికల సంఘం ప్రకటన జారీచేసింది. అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింగే, అధికారపార్టీ శ్రీలంక పోడుజన పెరమున పార్టీలపై దేశప్రజలు ఎంతో వ్యతిరేకతతో ఉన్నారు. కార్మికులు, యువత, గ్రామీణ ప్రజలు కూడా జీవన వ్యయం పెరిగిందని, వారి సామాజిక ప్రజాసామ్య హక్కులను హరిస్తోందని నిరసన వ్యక్తం అవుతోంది. ఈభావన ఇపుడు రానున్న స్థానిక ఎన్నికల్లో తమకు ప్రతికూలం కాగలదని ఎస్ఎల్‌పిపి భావిస్తోంది. షెడ్యూలుప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు జరగాల్సి ఉన్నప్పటికీ చివరినిమిషంలో ప్రభుత్వం స్తంభింపచేసే అవకాశం లేకపోలేదని చెపుతున్నారు. అధికార పార్టీకి ప్రజల్లో ఉన్న వ్యతిరేకత తమ ఓటుబ్యాంకుకు గండికొడుతుందన్న భావన వ్యక్తం అవుతోంది. ప్రతిపక్షాలు మాత్రం స్థానిక ఎన్నికలు నిర్వహించాల్సిందేనని పట్టుబడుతున్నాయి. దీనివల్ల ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తి తెలుస్తుందని వారి అంచనా. ఎన్నికల ప్రక్రియ సుమారుగా వెయ్యికోట్ల శ్రీలంక రూపాయలు ఖర్చవుతాయని ఇప్పటికే ఆర్థిక అస్థిరతలో ఉన్న శ్రీలంకకకు ఇదొక అదనపు వ్యయం అవుతుందని అధికార పార్టీ వాదిస్తోంది. 2018లో జరిగిన ఎన్నికల్లో ఎస్ఎల్‌పిపి మెజార్టీ మండళ్లను చేజిక్కించుకుంది. అయితే గడచిన జులైనుంచి పార్టీ మసకబారింది. పార్టీ అధ్యక్షుడు రాజపక్ష ఉద్వాసనకు గురయి దేశం వీడి వెళ్లడం వంటివి పార్టీని దెబ్బతీసాయి. ఇతరపార్టీలకు ఎన్నికల అవగాహనకోసం ఫిరాయింపులు కూడాపెరిగాయి. రాజపక్ష ఉద్వాసన తర్వాత శ్రీలంక పార్లమెంటు తాత్కాలిక అధ్యక్షుడుగా ఆరుసార్లుప్రధానిగాపనిచేసిన రణిల్ విక్రమ్‌సింఘేను ఎన్నుకుంది. ఎస్ఎల్‌పిపి మద్దతుతో ఆయన అధ్యక్షపదవి చేపట్టారు. ప్రధాన విపక్షం సమాగి జన బలవేగయా (ఎస్జెబి) ఈసారి స్థానిక ఎన్నికల్లో తాము మెజార్టీస్థానాలు సాధిస్తామని ధీమాతో ఉంది. ఆర్థికసంక్షోభం నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ సబబుకాదని పేర్కొంటూ శ్రీలంక సుప్రీంకోర్టులో పిటిషన్‌కూడా దాఖలుచేసారు. అంతేకాకుండా ఎన్నికలసంఘంలోని ఇద్దరు సభ్య అధికారులను రాజీనామాచేయాలంటూ వస్తున్న హెచ్చరికలు, ఒత్తిళ్లపై దర్యాప్తుచేస్తున్నట్లు పోలీసులు కూడా ప్రకటించారు.

## సిపిఐ రాష్ట్ర కార్యాలయాన్ని సందర్శించిన చే గువేరా కుమార్తె, మనవరాలు

### భారత్‌కు భగత్‌సింగ్ ఎలాగో.. ప్రపంచానికి చే గువేరా అలా

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త: లాటిన్ అమెరికా విప్లవ వీరుడు చే గువేరా కుమార్తె డాక్టర్ అలైదా గువేరా హైదరాబాద్ పర్యటకు వచ్చిన సందర్భంలో సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌ను సందర్శించారు. చే గువేరా కుమార్తెతోపాటు.. మనవరాలు ప్రొఫెసర్ ఎస్తేఫానియా కూడా హైదరాబాద్ పర్యటనకు వచ్చారు. సీపీఐ రాష్ట్ర కార్యాలయానికి వచ్చిన సందర్భంలో వారికి కార్యాలయం గేటు నుంచి కార్యాలయం లోపలి వరకు ఎర్రతివాచీ పరిచి స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యదర్శి అజీజ్‌పాష, జాతీయ కార్యవర్గసభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, స్వాతంత్ర సమరయోధుడు కందిమళ్ల ప్రతాప్‌రెడ్డి, నేషనల్ కమిటీ ఫర్ సాలిడారిటీ విత్ క్యూబా కో ఆర్డినేటర్లు ఎన్ బాలమల్లేష్, రాష్ట్ర కార్యదర్శిర్గ సభ్యులు పశ్యపద్మ, ఈటీ నరసింహ, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్టా లక్ష్మణ్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ యూసుఫ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు. చే గువేరా నమ్మిన సిద్ధాంతాలను ఆచరిస్తే ఆయనకు నిజమైన నివాళి ఇచ్చినట్టు అవుతుందని చే గువేరా కుమార్తె అలైదా గు వేరా అన్నారు. ఆయన ఆశయాల కోసం అందరం కృషి చేద్దామని అన్నారు. హైదరాబాద్‌కు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.

**సూర్యచంద్రులు ఉన్నంత వరకు చే గువేరా పేరు ఉంటుంది: కూనంనేని**

సూర్య, చంద్రులు ఉన్నంత వరకు చే గువేరా పేరు ప్రపంచంలో శాశ్వతంగా ఉంటుందని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. తన వీరోచిత పోరాటంతో ప్రపంచ విప్లవ వీరుడుగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారని కొనియాడారు. క్యూబా నుంచి మొదలుకొని లాటిన్ అమెరికాలోని ఒక్కో దేశానికి స్వాతంత్ర్యం కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. చే గువేరా పోరాటంతోనే లాటిన్ అమెరికా దేశాలకు విముక్తి లభించిందన్నారు.

## పాలమూరు బిడ్డగా పేదలకు అండగా ఉంటా

- లాల్చీ వేస్తే లాల్‌బహుదూర్ శాస్త్రి కాడు..
- పంచె కడితే రాజశేఖర్‌రెడ్డి కాడని మర్రి పంచె కట్టుపై ఎద్దేవా
- అధికార పార్టీలు, నేతల తీరుని ఎండగట్టిన పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి



దళిత గిరిజన ఆత్మగౌరవ సభలో మాట్లాడుతున్న పిసిసి అధ్యక్షుడు, మల్కాజ్‌గిరి ఎంపి రేవంత్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 23, ప్రభాతవార్త:** నల్లమల్ల ప్రాంత వాసిగా, పాలమూరు బిడ్డగా రాష్ట్రంలోని పేదలందరికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అండగా ఉంటానని టీపీసీసీ అధ్యక్షులు, మల్కాజ్‌గిరి ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన దళిత గిరిజన ఆత్మగౌరవ సభకు రాష్ట్ర వ్యవహారాల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రేతో కలిసి టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ బిజినపల్లి మండలంలో మార్కం డేయ రిజర్వాయర్ ఏడాది లోపే నిర్మిస్తామని హామీ ఇచ్చి నాలుగేళ్ల అయిన పూర్తి చేయలేదని, పరిశీలించేందుకు వెళ్లిన సీనియర్ నాయకులు మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి, ఆయన వెంట ఉన్న దళిత గిరిజన కాంగ్రెస్ నాయకులపై గొంతుపై కాలుపెట్టి భౌతికదాడులకు దిగినవారిని అరెస్ట్‌చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య దేశంలో అధికార పార్టీ ప్రజలకు హామీ ఇచ్చి పనిచేయకపోతే ప్రశ్నించి కొట్లాడి హక్కులను సాధించేందుకు ప్రతిపక్ష పార్టీగా నిలదీస్తే తట్టుకోలేక అధికార పార్టీ గుండాలు దళిత, గిరిజన నాయకులపై దాడికి పాల్పడటం అమానుష చర్యగా అభివర్ణించారు. నాగంతో పెట్టుకుంటే స్థానిక ఎమ్మెల్యే మర్రి పని అవుటేనని, నాగం జనా ర్దన్‌రెడ్డి రాజకీయ అనుభవం అంతా వయస్సులేని మర్రి జనార్దన్‌రెడ్డి నాగం జనార్దన్‌రెడ్డి గురించి మాట్లాడటం సిగ్గుచేటుకరన్నారు. నాగం జనార్దన్‌రెడ్డి చేసిన అభివృద్ధి స్థానిక ప్రజా ప్రతినిధులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. నాగం జనార్ధన్‌రెడ్డిపై విమర్శలు చేసే ముందు స్థాయి, అర్హత గుర్తించుకొని మాట్లాడాలని ఎమ్మెల్యేకు కితాబిచ్చారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ చలువతోనే ప్రత్యేక రాష్ట్రం సిద్ధిస్తే ఈ రాష్ట్రం అధికారంలోకి వచ్చిన కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రాష్ట్రాన్ని అన్ని విధాల నాశనం చేశారని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి నల్లమట్టి అక్రమ ఇసుక వ్యాపారాలతో కలిసి దోచుకుంటున్నారన్నారు. 8 నెలల్లోనే సాధారణ ఎన్నికలు వస్తాయని, ఎన్నికల్లో అధికార పార్టీ నాయకులకు ఓటు హక్కు ద్వారా బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. దళిత గిరిజన వెనుకబడిన తరగతులకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని, ఎవ్వరికి భయపడాల్సిన అవసరం లేదని భరోసానిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేసినటువంటి ఆరోగ్యశ్రీ 108, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం వంటి ప్రాజెక్టుల ద్వారా తాగు, సాగునీరు అందుతున్నాయన్నారు. ఎనిమిదేళ్ల కాలంలో రైతుబంధు పేరుతో అన్ని రకాల వ్యవసాయ ఎరువులపై సబ్సిడీలను ఎత్తేయడమే కాకుండా ఇన్‌పుట్ సబ్సిడీలను కూడా ఇవ్వకుండా కేవలం ఎకరాకు రూ.10వేలు ఇస్తూ పేద రైతులకు రూ.30వేల వరకు నష్టం కలిగిస్తున్నారని వివరించారు . వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారం ఇస్తే బతుకులు మారుతాయని, అందుకు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వ నాయకులు తదితరులు ఉన్నారు.

# 'సలార్' షూటింగ్‌పై నిర్ణయం



పాన్ఇండియా స్టార్ హీరో ప్రభాస్ భారీ క్రేజీ ప్రాజెక్టుల్లో సలార్ కూడ ఉంది.. ఈచిత్రానికి సంబంధించి ఒక ఆసక్తికర అప్‌డేట్ విన్పిస్తోంది.. ఈ ఏడాది ఫిబ్రవరిలో షూటింగ్ మొత్తం పూర్తిచేయాలని ప్రభాస్ నిర్ణయించినట్టు తెలిసింది.. ఆయన అప్‌కమింగ్ సినిమాల షూటింగ్‌లు ఉండటం వలన ఫిబ్రవరిలోగా సలార్ చిత్రీకరణను పూర్తిచేయాలని ఆయన భావిస్తున్నారని సమాచారం.. ఈ సినిమాకు ఆయన దాదాపు 20 రోజుల షూటింగ్ మిగిలి ఉంది.. అంతేకాకుండా సెప్టెంబర్ 28న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రావటానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఈసినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఆ అంచనాలను అందుకోవటానికి మేకర్స్ భారీగా నిర్మిస్తున్నారు.. హాలీవుడ్‌స్థాయిలో యాక్షన్ సీన్స్ ఉండేలా తీర్చిదిద్దుతున్నారు.. ఈచిత్రంలో ప్రభాస్‌కు జోడీగా ప్రముఖ నటి శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.

# ధనుష్ మూవీ 'కెప్టెన్ మిల్లర్'




కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ తాజాగా పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. అయితే ఇందులో 'కెప్టెన్ మిల్లర్' అత్యంత క్రేజీగా రూపొందుతోంది. 1930-40 నాటి నేపథ్యంలో తెరకెక్కిన ఈమూవీ భారీ స్థాయిలో రూపొందు



తోంది.. కాగా ఆదివారం ఈచిత్రం యూనిట్ మేకింగ్ గ్లింప్స్‌ను విడుదల చేసింది.. అంతేకాకుండా షూటింగ్ పురోగతిలో ఉందని పేర్కొంది.. ఈ వీడియోలో ఈసినిమా కోసం యూనిట్ ఏ రేంజ్‌లో కష్టపడుతోందనే విషయాన్ని తెలియజేసేలా ఉంది. టాలీవుడ్ హీరో సందీప్ కిషన్ కీలకపాత్రలో కన్పించనున్నారు.. నివేదిత సతీష్ కూడ నటిస్తున్నారు. ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని సత్యజ్యోతి ఫిలింస్ బ్యాంక్రోల్ చేసింది.. ఈచిత్రానికి అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు.. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఈ ఏడాదిలోనే తమిళ, తెలుగు, హిందీ భాషల్లో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# ఓటిటిలోకి సరికొత్తగా..

మాస్‌మహారాజా రవితేజ తాజా చిత్రం 'ధమాకా'.. గత ఏడాది డిసెంబర్‌లో విడుదలై సూపర్ హిట్‌గా నిలిచింది.. రవితేజ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్ మూవీగా నమోదైంది.. పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈచిత్రం మాస్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోవటమే కాకుండా బాక్సాఫీసు వద్ద మంచి వసూళ్లు రాబట్టుకుంది. రూ.100 కోట్ల గ్రామస్ వసూళ్లను సాధించింది. కాగా ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటిటి నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకుంది.. ఈనెల 22నుంచి స్ట్రీమింగ్ అవుతోంది.అర్ధరాత్రి 12 గంటల



నుంచి ఈసినిమా అందుబాటులోకి వచ్చింది.. కొత్త హంగులతో ఓటిటిలోకి ధమాకా అందుబాటులోకి రావటంతో ఆయన అభిమానులకు పండుగ్గా మారింది.. ప్రత్యేకంగా ఈసినిమాలోని డిలీటెడ్ సీన్స్‌ను కూడ ఓటిటిలో యాడ్ చేశారు.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మించాయి.. రవితేజ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచిన ఈచిత్రంలో యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్‌గా ప్రేక్షకులకు కనువిందు చేసింది.. ఈచిత్రానికి త్రినాధరరావు నక్కిన దర్శకత్వం వహించగా, భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు.

# సోషల్ మీడియాలో తెగవైరల్!



అందాల భామ చంద్రిక రవి తెలుగులో 'చీకటి గదిలో చిలక్కొట్టుడు' మూవీలో కన్పించింది.. కొంచెం గ్యాప్ తీసుకుని నటసింహ నందమూరి బాలకృష్ణ మూవీ వీరసింహారెడ్డిలో ఐటమ్ సాంగ్‌లో కన్పించింది.. ఈచిత్రంలో ఈభామ బాలయ్య సరసన 'మా బావ మనోభావాలు..' అంటూ సాంగ్‌లో చిందేసింది. ఈ సాంగ్‌లో చంద్రిక మాస్ అభిమానులను ఆకట్టుకుంది.. వీరసింహారెడ్డితో ఈమెకు ఎనలేని గుర్తింపు వచ్చింది.. తాజాగా సోషల్ మీడియాలో ఆమె షేర్ చేసిన ఫొటోలు తెగవైరల్ అవుతున్నాయి. చీరకట్టులో క్లీవేజ్ షో తో కుర్రాళ్ల మతి పోగొడుతోంది.. ఫ్యాన్స్ తెగ కామెంట్లుపెడుతున్నారు.

# ఏడుగురు సూపర్‌స్టార్స్‌తో..

'లోకనాయకుడు' కమల్‌హాసన్ తాజాగా 'విక్రమ్'తో ప్రేక్షకులను పలకరించారు. దేశవ్యాప్తంగా ఆయన అభిమానులు, సినీ ప్రియులు ఆసక్తి చూపారు. ఇదిలా ఉండగా కమల్‌హాసన్‌తో మరో భారీ ప్రాజెక్టును ప్రముఖ దర్శకుడు మణిరత్నం ప్లాన్ చేస్తున్నారని తెలిసింది. వీరిద్దరి కాంబినేషన్‌లో 1987లో నాయగన్ సినిమా వచ్చిన సంగతి విదితమే, ఇది ఏంతో సంచలన విజయం సాధించింది.. ఇనేళ్ల సుమారు 37 ఏళ్ల తర్వాత వీరి కాంబినేషన్ రిపీట్ కాబోతోందని తెలుస్తోంది.. ఇప్పటికే అధికారికంగా ఈ కాంబోపై ప్రకటన వచ్చింది.. హీరోయిన్‌గా త్రిష పేరును పరిశీలిస్తు





న్నారనేది సినీటాక్‌గా ఉంది.. ఈ తరుణంలోనే సినిమాలో పాన్‌ఇండియా సూపర్‌స్టార్స్ ఏడుగురు కీలక అతిథి పాత్రల్లో కన్పించనున్నారని తెలిసింది.. తెలుగు,మలయాళ, హిందీ పరిశ్రమ లకు చెందిన స్టార్స్‌ను ఈసినిమా కోసం సంప్రదించే అవకాశాలున్నట్టు తెలిసింది. ఒకే సినిమాలో ఏడుగురు ప్రముఖ స్టార్లు కన్పించనున్నారనే టాక్ మామూలు విషయం కాదు.. దీంతో సౌత్ ఇండియన్ సినిమాలో ఇలాంటి అరుదైన రికార్డును మణిరత్నం దర్శకత్వంలో రూపొందనున్న సినిమాగా ఇది రికార్డుకెక్కనుందని అంటున్నారు. ఈసినిమాను మద్రాస్ టాకస్, కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్లలో రానుంది.. ఈచిత్రాన్ని కమల్‌హాసన్, యంగ్ హీరో స్టాలిన్ సమర్పణలో రూపుదిద్దుకోనుంది.



**అప్పట్లో చాలాసార్లు చేదు అనుభవం!**

టాలీవుడ్ స్టార్ భామ రకుల్‌ప్రీత్‌సింగ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి.. ఇపుడు ఇండస్ట్రీలో ఉనన కొంతం మంది హీరోయిన్లు తమ కెరీర్ ఆరంభంలో ఎదుర్కొన్న ఇబ్బందులపై మాట్లాడింది.. కెరీర్ ఆరంభంలో చాలా సార్లు సినిమాల్లో ఎంపిక చేసుకుని కొన్నాళ్ల పాటు షూటింగ్ జరిపి చెప్పకుండానే తొలగించి మరో హీరోయిన్‌తో షూట్ చేసేశారు. అలా చాలా సార్లు చేదు అనుభవం ఎదురైందని రకుల్ ఆవేదన వ్యక్తం చేసింది. ఇండస్ట్రీలో బ్యాగ్రౌండ్ లేకుండా వచ్చిన వారికి అవకాశాలు వచ్చినట్టే వచ్చి చేజారుతాయి అంటూ పేర్కొంది.. ఆత్మవిశ్వాసంతో అడుగులు వేశాను కాబట్టే ఈస్థాయికి చేరుకున్నానని వెల్లడించింది.. ఎపుడు కూడ ఇండస్ట్రీలో అవకాశాలు కానీ, మరేదైనా కానీ ఈజీగా దొరకాలని నేను కోరుకోలేదని ఆమె వ్యాఖ్యలు చేసింది.. సినీ పరిశ్రమలోకి కొత్తగా వచ్చే అమ్మాయిలు మరింత ఆత్మవిశ్వాసంతో ప్రయత్నాలు చేయాలంటూ పేర్కొంది..

# 'రంగమార్తాండ' నుంచి సాంగ్



ప్రముఖ దర్శకుడు కృష్ణవంశీ దర్శకత్వంలో రాబోతున్న చిత్రం రంగమార్తాండ.. ఈ చిత్రం నుంచి ఫస్ట్ సింగిల్ (పాయరి) నేనొక నటుడ్ని విడుదలై మంచి స్పందన అందుకుంది.. కాగా మెగాస్టార్ తనదైన శైలిలో చెప్పిన ఈ పాయ రీను రచయిత లక్ష్మీ భూపాల రచించారు. ఇళయరాజా నేపథ్య సంగీతం అందించారు. తాజాగా ఈచిత్రం నుంచి సెకండ్ సింగిల్ 'నన్ను నన్నుగా' ను విడుదల చేశారు. రాహుల్ సిప్లిగంజ్, శివా త్మిక రాజశేఖర్ ఈ సాంగ్‌లో నర్తించారు.. ఇళయరాజా సంగీతం అందించారు. దివంగత సిరివెన్నెల సాహిత్యం అందించారు.. త్వరలో ఈచిత్రం థియేటర్లలో విడుదల కానుంది.. రంగస్థల కళాకారు జీవితాల చుట్టూ అల్లిన ఈ కథలో ప్రకాష్‌రాజ్, బ్రహ్మానందం, రమ్య కృష్ణ, రాహుల్ సిప్లిగంజ్, శివాని రాజశేఖర్, ఆదర్శ్ బాలకృష్ణ, ఆలీ రెజ, అనసూయ నటిస్తున్నారు.

# నన్ను మరింత ముందుకు నడిపిస్తున్నందుకు..


## భార్యకు సూపర్‌స్టార్ బర్త్‌డే విషెస్





సూపర్‌స్టార్ మహేష్‌బాబు తన భార్య నమ్రత పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. హ్యాపీ బర్త్‌డే ఎన్ఎస్జీ ..(నమ్రత శిరోద్కర్ ఘట్టమనేని) నా కోసం అన్ని పనులను ఒక క్రమపద్ధతిలో పెడుతున్నందుకు ధన్యవాదాలు.. అలాగే నన్ను మరింత ముందుకు నడిపిస్తు న్నందుకు ఎపుడూ నువ్వు లాగానే ఉన్నందుకు థాంక్స్.. ' అంటూ మహేష్‌బాబు సోషల్‌మీడియా వేదికగా నమ్రత ఫొటోను షేర్ చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఫెమినా మిస్ ఇండియా టైటిల్ అందుకున్న నమ్రత శిరోద్కర్ ఆ తర్వాత హిందీ సినిమాలతో సినీరంగ ప్రవేశం చేశారు. కన్నడ, మలయాళ సినిమాలో కూడా నటించారామె. ఆ తర్వాత మహేష్‌బాబు హీరోగా నటించిన 'వంశీ' సినిమాలో టాలీవుడ్‌లోకి ఆమె ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అలా 'వంశీ' సినిమా సెట్‌లో వీరిద్దరూ కలిసి తర్వాతనే వీరిమధ్య ప్రేమ చిగురించింది.. అయిదేళ్ల లవ్ తర్వాత ఓ షూటింగ్ సమయంలోనే ముంబైలో వివాహం చేసుకున్నారు. తదుపరి ఆమె పూర్తిగా సినిమాలకు దూరమయ్యారు. మహేష్‌బాబు షూటింగ్ డేట్స్ చూడటం, అయనకు సంబంధించిన విషయాలపై ఆమె ఫోకస్ పెడుతున్నారు. ఇదిలా

# జపాన్‌లో మరో మైలురాయి



మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోలు గా దర్శక, దిగ్గజం ఎస్ఎస్ రాజమౌళి తెరకెక్కించిన లేటెస్ట్ భారీ పాన్ఇండియా మూవీ ఆర్ఆర్ఆర్..... ఈ భారీ మూవీ ఇపుడు ఆస్కార్ వరకు వెళ్లటానికి దగ్గరలో ఉందనే సంగతి తెలిసిందే. ఇటీవల వరల్డ్ టాప్ దర్శకుడు జేమ్స్ కెమరూన్ ఆచిత్రంపై ఆయన చేసిన కామెంట్స్ మరో స్థాయికి తీసుకెళ్లాయి. కాగా ఈ మూవీ జపాన్‌లో సెన్సేషన్‌ను కొనసాగిస్తోంది.. అక్కడ అల్‌రెడీ ఆల్ టైం ఇండియాస్ హయ్యస్ట్ గ్రాసర్‌గా నిలిచింది.. ఇపుడు మరో భారీ మైలురాయిని అందుకున్నట్టు తెలిసింది.. ఈ సినిమా తాజాగా 600 మిలియన్ జపాన్ యిన్‌స రాబట్టుకున్నట్టు తెలుస్తోంది.

# స్టార్ హీరో సరసన !

ప్రముఖ దర్శకుడు విఘ్నేష్ శివన్ దర్శ కత్వంలో అజిత్ హీరోగా ఓ సినిమా రాబోతున్న విషయం విదితమే.. తాజాగా ఈ సినిమాలో హీరోయిన్‌గా సాయిపల్లవిని ఎంపిక చేశారనే టాక్ ఇపుడు వైరల్ అవుతోంది.. సాయి పల్లవి ఈ సినిమలో నటిస్తుందా? లేదా ? అనే విషయంపై క్లారిటీ రాలేదు. అయితే ఈసినిమా లో ఓ టీచర్ పాత్ర కీలకంగా ఉంటుందని, ఈ పాత్రకు ఆమె అయితే బాగుంటుందని మేకర్స్ నిర్ణయంగా ఉందని తెలుస్తోంది.. త్వరలో దీనిపై అధికారిక ప్రకటన రానుంది.. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. లైకా ప్రొడక్షన్స్ ఈచిత్రాన్ని నిర్మించుంది.



# 'వారసుడు'పై బ్యూటీ కామెంట్స్

తమిళ స్టార్ హీరో విజయ్ హీరోగా నటించిన తాజా చిత్రం వారసుడు.. ఈచిత్రంలో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించింది.. క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం రూపొందింది.. దర్శకుడు వంశీ పైడిపల్లి తెరకెక్కించారు.. తమిళంతో పాటు తెలుగులో కూడ విడుదలై మంచి హిట్ అందు కుంది.. ఈచిత్రంలో రష్మిక పాత్ర నిడివి తక్కువగా ఉంటుంది.. కొన్ని కీలక సన్నివేశాలకు మాత్రమే ఆమెకు పరిచయం అయిన సంగతి తెలిసిందే. తాజాగా ఈచిత్రం లో తన పాత్ర పరిమితంపై అమ్మడు ఇటీవల జరిగిన మిషన్ మజ్ను సినిమా ప్రమోషన్స్‌లో ప్రస్తావించింది. 'దళపతి విజయ్ అంటే తనకు చాలా ఇష్టమని, వారసుడు సినిమాలో నటించటమే అదృష్టంగా భావిస్తున్నాను' అని పేర్కొంది. ఈసినిమాలో తాను చేసింది ఏమీ లేదని, అయి విజయ్ సార్‌తో కలిసి నటించానని అన్నారు. ఆయన వద్ద చాలా నేర్చుకున్నానని పర్కొంది.



# బాధిత మహిళల ఆర్థిక స్వావలంబన కోసం..



సాహితీ రంగంలో మహిళల పాత్ర పెరగాలని ఆకాంక్షించే వారిలో రచయిత్రి, సామాజిక కార్యకర్త తేళ్ల అరుణ ఒకరు.. అందుకోసం నవ్యాంధ్ర రచయిత్రుల సంఘాన్ని స్థాపించారావిడ. ఓ స్వచ్ఛంద సంస్థనూ ఏర్పాటు చేసి బాధిత మహిళల ఆర్థిక స్వావలంబన కోసమూ కృషి చేస్తున్నారు. విజయవాడలో జరిగిన ప్రపంచ తెలుగు రచయితల మహా సభల్లో ప్రభుత్వమే వివక్ష చూపితే ఎలా' అంటూ నిలదీసిన అరుణ గూర్చి తెలుసుకుందాం..

'స్టెమ్ రంగాల్లోనే కాదు.. సాహిత్యంలోనూ పురుషాధిక్యతే. స్త్రీలు రచనలు చేయలేరనే చులకన భావం వేళ్లూనుకు పోయింది. నిజానికి ఎవరైనా తొలి పలుకులు నేర్చుకునేది అమ్మ దగ్గరే అని మరిచిపోతున్నారు. ఈ వివక్ష తగ్గతేనే. తెలుగుకు వైభవం' అంటారు అరుణ. ఆమెది ఒంగోలు. తల్లి నారాయణమ్మ. తండ్రి వెంకటేశ్వర్లు, వైద్యుడు. ఆయన భారత్‌లో కమ్యూనిస్టు పార్టీ స్థాపకులు ఎంఎన్ రాయ్ శిష్యుడు. ప్రజావైద్యశాల నిర్వహిస్తూ పేదలకు ఉచిత వైద్యం అందించేవారు. అంటరానితనం నిర్మూలన, వితంతు పునర్వివాహాలు, కులాంతర వివాహాలను ప్రోత్సహించే వారు రచయితలూ, కమ్యూనిస్టు నాయకులతో వారిల్లు కిటకిట లాడుతుండేదట. ఈ వాతావరణమే అరుణని సామాజిక సేవవైపు మళ్లించింది.

**ఆడపిల్ల బాధలు చూసి....** అరుణది కులాంతర వివాహం భర్త కొంపల్లి బాలకృష్ణ లెక్చరర్, రచయిత కూడా. ఆమెను పెళ్లి తరువాత చదువుకునే ప్రోత్సాహించారు. సామాజిక కార్యక్రమాల్లోనూ వెన్నుదన్నుగా నిలిచారు. ఇవన్నీ అరుణ ఆలోచనలనూ, ఆశయాలను మరింత బలంగా మార్చాయి. '1980ల్లో వరకట్న సమస్యలు ఎక్కువ. ఓ సారి మేఘన అనే అమ్మాయిని అత్తమామలు యాసిడ్ తాగించి హత్య చేశారు. ఆ ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. దీనిపై 'కాల్చేసిన కోడిపిల్లకి.. ఆడపిల్లకి తేడా లేకుండా చేశారే' అంటూ ఓ కవిత రాశా. అది పత్రికల్లో ప్రచురితమై విశేష ఆదరణ పొందింది. అలా మహిళా సమస్యలే ఇతివృత్తాలుగా రెండు పుస్తకాలు, 200 కవితలు, 150 వ్యాసాలు, 15 కథలు రాశాను. భాష పునరుజ్జీవనానికి ప్రభుత్వ కార్యాలయాల్లో ఉత్తర ప్రత్యుత్తరాలు, జీవోలు తెలుగులోనే ఉండాలని చెబుతూ కోర్టులో పిటిషన్ వేశాం. ప్రభుత్వం ఒప్పుకున్నా.. ఇప్పటికీ పూర్తి స్థాయిలో అమలు కాలేదు. దీనిపై కోర్టు ధిక్కరణ కేసు వేయనున్నాం' అంటారావిడ.

**ఒక్కతాటిపై నడిపిస్తూ...** సాహితీ రంగంలో మహిళల్ని ప్రోత్సహించాలని కొందరు రచయిత్రులతో కలిసి 2016లో నవ్యాంధ్ర రచయిత్రుల సంఘాన్ని స్థాపించారామె. మహిళలపై అన్ని రంగాల్లోనూ వివక్షను నిరసిస్తూ సభలు, చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో 26 జిల్లాలు చేసిన ప్రభుత్వం ఒక్క జిల్లాకు కూడా మహిళ పేరూ పెట్టలేదన్నది వారి ఆవేదన. ఈ విషయంలో ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ 'మేం అడగాలా' పేరుతో 70 మంది రచయిత్రుల కవితా సంకలనాన్ని ముద్రించి విస్తృతంగా పంపిణీ చేశారు.

**వేలమందికి ఆశ్రయం....** క్రమంగా అరుణ... పోరాటాలతో పాటూ సేవా కార్యక్రమాల్లోనూ నిమగ్నయ్యారు. భర్త నుంచి విడిపోయిన మహిళలూ, కుటుంబ నిరాదరణకు గురైన, శారీరక, లైంగిక వేదింపులకు గురైన మహిళల్ని ఆదుకునేందుకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ తోడ్పాటుతో 1995లో ఒంగోలులో 'స్వధార' హోమ్‌ని ఏర్పాటు చేశారు. ఇక్కడ ఆశ్రయం పొందిన వారికి కౌన్సెలింగ్‌తో మానసిక సాంత్వన అందిస్తారు. ఇష్టపడిన వారిని వారి కుటుంబాలతో కలుపుతారు. లేని వారికి.. వారి ప్రతిభ, ఆసక్తి ఆధారంగా శిక్షణనిచ్చి ఉపాధి కల్పిస్తున్నారు. ఇలా ఇప్పటి వరకూ 1700 మందికి ఆశ్రయం కల్పించారు. నలుగురు పిల్లల్ని దత్తత తీసుకుని వారిని బాగోగులు చూస్తున్నారు. మరెంతో మందికి సేవలందించాలన్నదే తన లక్ష్యమంటారు. ❑

# గది హీటర్‌తో జాగ్రత్తలు



శీతకాలం చలి వణికిస్తోంది. గదిలో వెచ్చదనానికి హీటర్ వినియోగిస్తే మాత్రం జాగ్రత్తలు పాటించాలంటున్నారు నిపుణులు. అప్పుడు వెచ్చగా రాత్రంతా నిద్రలోకి జారుకోవచ్చు. లేదంటే అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఉంది.

- హీటర్‌ను మంచం, సోఫా వంటి ఫర్నిచర్‌ను కనీసం మూడడుగులు దూరంగా ఉంచాలి. వాల్‌పేపర్స్ వేసిన గదిలో అయితే ఆ గోడకు ఇవి దూరంగా ఉండాలి. లేదంటే హీటర్ వేడి ఎక్కువగా ఉన్నప్పుడు ఇవి తేలికగా అంటుకొని మండే ప్రమాదం ఉంది.
- ఈ. ఆయిల్ బేస్ట్ లేదా సెరామిక్, అలాగే బేస్బోర్డ్ లేదా సర్క్యులేషన్.. ఏ తరహా హీటర్‌నూనా గదిలో ఎవరూ లేనప్పుడు ఆఫ్ చేయాలి. ఎవరూ లేకుండా గదిలో హీటర్ ఆన్‌చేసి ఉంచి, ఆ తర్వాత లోపలికి ప్రవేశించినప్పుడు ఊపిరాడకుండా ఇబ్బంది పడాల్సి వస్తుంది. కొన్నిసార్లు గదిలో నిప్పు కూడా చెలరేగొచ్చు.
- ఎక్కువ సేపు వాడుతున్నప్పుడు డివైస్‌లో మరమ్మతు రావొచ్చు. ఇది గుర్తించకుండా ఆఫ్ చేసి ఆన్ చేస్తుంటే హీటర్ నుంచి మంటలొచ్చే ప్రమాదం ఉంది. ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండటం మంచిది.
- రాత్రంతా హీటర్‌ను వేసి ఉంచకూడదు. దీనివల్ల ఊపిరి తీసుకోవడం సమస్యలు ఎదురవుతాయి. వీటిని గుర్తించకపోతే ప్రాణాపాయమూ వాటిలే ప్రమాదం ఉంది. మధ్యలో తగ్గించాలి లేదా ఆఫ్ చేయాలి.
- హీటర్ సరిగ్గా పనిచేయడం లేదని తెలిస్తే గది కిటికీ తలుపులు తీసి ఉంచాలి. లేదంటే శ్వాస సంబంధిత సమస్యలెదురై ఊపిరందకపోవచ్చు. ఇది నిద్రలో ఉన్నప్పుడు జరిగితే ప్రాణానికే ప్రమాదం వాటిల్లుతుంది.
- నిద్రలేచి బయటకు వచ్చేటప్పుడు హీటర్‌ను ఆఫ్ చేయడం మరవకూడదు. చిన్న గదులున్నప్పుడు మరింత జాగ్రత్త వహించాలి. వారికి తగిన, సౌకర్యంగా అనిపించేలా ఉష్ణోగ్రతను సరిచేయాలి. లేదంటే పిల్లలు త్వరగా అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఉంది. ❑

# ఉల్లినీళ్లతో దగ్గు, జలుబు దూరం

అసలే చలికాలం. కొత్త ఏడాది సంబరాలంటూ చల్లగాలికి తిరగడం, తీపి పదార్థాలు తినేసుంటారు. జలుబు, దగ్గు పలకరించకుండా ఉంటాయా? దానికి సహజ పరిష్కారంగా ఉల్లినీళ్లు ప్రయత్నించమంటున్నారు నిపుణులు.



రెండు పచ్చి ఉల్లిపాయల్ని చిన్న ముక్కలుగా తరిగి, ఒక స్టీలు గిన్నెలో ఉంచండి. దానికి లీటరుపైగా నీళ్లు చేర్చి.. ఒక గంట వదిలేయండి. తర్వాత ఆ నీటిని తాగితే సరి. లేదా ఆ మిశ్రమాన్ని రాత్రంతా ఫ్రిజ్‌లో ఉంచి, మరుసటి రోజు చల్లదనం తగ్గాకైనా తీసుకోవచ్చు. ఉల్లిలో సల్ఫర్ అధికం. ఇది శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ని తగ్గించడంలో సాయపడుతుంది. అలా జలుబు, దగ్గు తగ్గుతాయి. అయితే దీన్ని రుజువు చేసే శాస్త్రీయ ఆధారాలైతే లేవు. దీనివల్ల శరీరానికి మేలేకాని సైడ్ ఎఫెక్ట్స్ ఏమీ ఉండవు. పైగా ఇన్‌ఫ్లమేషన్, నొప్పి వంటివి తగ్గించడంలో ఉల్లి బాగా సాయపడుతుంది. కాబట్టి, జలుబుకు వ్యతిరేకంగానూ పని చేస్తుందంటారు నిపుణులు. ఉల్లిలో ఫైబర్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి6 వంటివి మెండు. ఇవి శరీరంలో కొత్త కణాల ఉత్పత్తికి సాయపడతాయి. యాంటీ ఆక్సిడెంట్లు, సల్ఫర్ క్యాన్సర్‌ వ్యతిరేకంగా పోరాడటమే కాదు రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉండటానికి, ఎముకల ఆరోగ్యానికీ సాయపడతాయి. జుట్టు ఆరోగ్యంగా పెరగడంలోనూ సాయపడతాయి. సల్ఫర్ అలర్జీలు ఉన్నవారు మాత్రం దీనికి దూరంగా ఉంటే సరిపోతుంది.

# పోషకాల విందు

నోరూరించే పిండి వంటలూ కాలానుగుణంగా పండే పంటలూ రుచి చూడకుండా ఉండలేం. మితంగా తింటే చాలు బోలెడు పోషకాలను అందిస్తాయివి. మరి అవేంటో ఆ ప్రయోజనాలేంటో తెలుసుకుందామా !



**పరమాన్నం..** పండుగలకు పరమాన్నం/పొంగలి తప్పనిసరి వండుకుంటాం. పాలూ, బెల్లం, బియ్యం, యాలకుపొడి వేసి చేసే ఈ వంటకం ఉడికేటప్పుడు గరిటెడు బదులు వెరకు ముక్కలతో తిప్పుతూ ఉంటారు. దీంతో దీనికి మరింత రుచి వస్తుంది. చెరకు జీర్ణశక్తికి మేలు చేస్తుంది. ఒంట్లోని వేడిని తగ్గిస్తుంది. ఇందులో వాడే పాల నుంచి క్యాల్షియం, ఫాస్పరస్ మెగ్నీషియం.. తక్షణ శక్తిని అందిస్తాయి. ఎముకలూ, దంతాల ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇక, ఉడికించిన అన్నం నుంచి జింక్, మాంగనీస్ అధికంగా లభిస్తాయి. పరమాన్నంలో బెల్లంది కీలక పాత్ర. ఇందులోని ఖనిజాలు రోగ నిరోధక శక్తిని పెంచి, జీర్ణవ్యవస్థను మెరుగ్గా పనిచేసేలా చేస్తాయి. రక్తహీనతనూ దరిచేరనివ్వవు. యాలకులు నోటి దుర్వాసన దూరం చేస్తాయి.

**అరిసెలు....** సంక్రాంతి పండగ వచ్చిందంటే చాలు మొదట గుర్తొచ్చేవి అరిసెలే. బెల్లంతో చేసిన అరిసెలు ఆరోగ్యానికి శ్రేష్ఠం. వీటి తయారీలో కొత్త బియ్యపు పిండి, నూనె, బెల్లం, నువ్వులు వాడతారు. ఇందులో వాడే బెల్లం రక్తాన్ని శుద్ధి చేయడంతోపాటు శరీరంలో ఉన్న వ్యర్థాలను తొలగిస్తాయి. వీటిలో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. ఐరన్‌తో పాటు పలు పోషకాలూ శరీరానికి లభిస్తాయి.



**నువ్వుండలు....** పండక్కి వచ్చే కొత్త అల్లుళ్లను మెప్పించడానికే కాదు.. ఆటలతో అలసిపోయే చిన్నారు లకూ, పనులతో ఒత్తిడికి గురయ్యే మహిళలకూ తక్షణ శక్తినీ, పోషకాలనూ పుష్కలంగా అందించే స్వీటు నువ్వుండ. దీని తయారీకి వాడే మినపప్పులో శరీరానికి కావలసిన ప్రొటీన్లూ, కొవ్వులూ, కార్బోహైడ్రేట్లూ పుష్కలంగా దొరుకుతాయి. ఇవి రోజంతా ఉత్సాహంగా ఉండగలిగే శక్తిని అందిస్తాయి. శరీర జీవక్రియా రేటుని మెరుగు పరుస్తాయి. బెల్లం రక్తాన్ని శుద్ధిచేస్తే, నెయ్యి ద్వారా ప్రొటీన్లు, అందుతాయి. హార్మోన్లను సమతుల్యంగా ఉంచడంలో నువ్వుండలు బాగా పనిచేస్తాయి.



**గుమ్మడి పులుసు /కలగూర కూర....** సాధారణంగా ఎప్పుడూ గుర్తుకురాని గుమ్మడి చాలా ప్రాంతాల వారికి ఈ పండక్కి కచ్చితంగా గుర్తొస్తుంది. పోషకాలన్నీ పొట్లలో నింపేసుకొన్న ఈ కాయతో పులుసూ, కూర వంటివి చేస్తారు. దీనిలో మెగ్నీషియంతో పాటు ఐరన్, విటమిన్ ఎ,డి,ఇ,కె వంటివెన్నో దొరుకుతాయి. హార్మోన్లను సమతుల్యం చేసే రోగనిరోధక వ్యవస్థని బలపరుస్తాయి. ఇక, కొన్ని ప్రాంతాల్లో కలగూరగా వండుతారు. ఈకాలంలో దొరికే కూరగాయలన్నీ కలిపి వండడం వల్ల విటమిన్లు, పోషకాలూ, ఖనిజాలు వంటివన్నీ శరీరానికి సక్రమంగా అందుతాయి. ఇవి జీవ క్రియలు చక్కగా జరిగేలా చూస్తాయి.

**గారెలు.....** పండక్కి చేసుకునే పిండివంటల్లో గారెలు లేకపోతే ఎలా? చిల్లు గారెల్ని నాటుకోడి మాంసంతో నంజుకుని తింటుంటే ఆ రుచే వేరు కదా! చికెన్ సంగతి అలా ఉంచితే గారెల రుచీ, పోషకాల గురించి ఎంత చెప్పినా తక్కువే. మాంసకృత్తులతో పాటు ఖనిజాలూ ఎక్కువ మోతాదులో ఉండే ఇవి రెండు తింటే చాలు పొట్ట నిండిన భావన కలుగుతుంది. అప్పంగా మినపప్పుతో చేసే ఇవి తక్షణ శక్తినీ, ఎముక కండరా లకూ బలాన్ని స్తాయి. ❑



# ప్రసంగ నైపుణ్యాంలలో శిక్షణ

చిన్నారులకు చిన్నప్పటి నుండే ప్రసంగ నైపుణ్యాలను నేర్పించాలంటున్నారు నిపుణులు. అది వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని సూచిస్తున్నారు. ఎలా శిక్షణనివ్వాలో చెబుతున్నారిలా.

**రాయడంలో...** మనసులోని ఆలోచనలు వ్యక్తీకరించడం చిన్నారులకు రావాలి. ఇందుకోసం ముందుగా తమ అభిప్రాయా లను ఓ కాగితంపై వరుసగా రాయమని చెప్పాలి. ఇలా చేస్తే సరైన పదాలు వినియోగించడం అలవడుతుంది. చిన్న చిన్న పొరపాట్లున్నా విమర్శించకూడదు. ప్రశంసించి సరైన పదాలంటే మరింత బాగుంటుందని చెప్పాలి. అలా కొత్త పదాలను నేర్పాలి. ఆ తర్వాత ఆ వ్యాసాన్ని చూస్తూ చూడకుండా మాట్లాడుతున్నట్టు చెప్పేలా నేర్పాలి. అదే ప్రసంగం అని చెప్పాలి. ఇలా చేస్తుంటే వారి ఆలోచన లను ఇతరులకెలుటు స్పష్టంగా, సూటిగా చెప్పడానికి సంకోచించరు. ఇది వారికి మంచి వ్యాయామంలా మారుతుంది.



**పల రకాలుగా.. వేదిక ఏదైనా సరే..** అందరికీ నవ్వించేలా, అలాగే అసలైన విషయాన్ని వారికి చేరవేసేలా మాట్లాడటం ఓ కళ అని పిల్లలకు తెలియజేయాలి. ప్రసంగం మధ్యలో సందర్భోచితంగా ఓ కథను చెప్పడం నేర్పాలి. అలా ఓ ప్రసంగంలో పలు రకాల హావభావాలుండాలనే నియమం ఉంటుందని అవగాహన కలిగించాలి. ఇందుకోసం సమయం ఉన్నప్పుడల్లా వారితో కథలు చెప్పించాలి. ఇది మాట్లాడే నైపుణ్యాలను పెంచుతుంది. ఇవన్నీ భయాన్ని దూరం చేసి ఎంతమంది ఎదుటైనా ధైర్యంగా మాట్లాడగలిగేలా చేస్తాయి.

**ఇంటికే..** కొందరు పిల్లలు ఇంట్లో అందరి ఎదుట గట్టిగా, ధైర్యంగా మాట్లాడతారు. తీరా బయటకెళ్తేసరికి భయం ఆవరిస్తుంది. లేదా సిగ్గుపడుతూ వెనుకడుగు వేస్తుంటారు. ఇటువంటి వారికి రోజూ చిన్న వ్యాయామంగా స్నేహితుల ముందు ఏదైనా ఒక విషయంపై మాట్లాడమని చెప్పాలి. ఆ అంశంపై ముందుగా వివరాలు సేకరించడం నేర్పాలి. నిర్దిష్ట సమయం అని లేకుండా సరదాగా సాగేలా చూస్తే చాలు. క్రమేపీ వారిలో కూడా భయం పోతుంది. మంచి వక్తలుగా మారతారు. ❑

**చెలి చిట్కా**

ఉల్లిపాయలు ఎక్కువ తరగాల్సి వస్తే వాటిని గోరు వెచ్చని నీళ్లలో మునిగేవరకు ఉంచి కాసేపయ్యాక తీస్తే పొట్టు సులువుగా వచ్చేస్తుంది. కళ్లు మండవు.

# మందారంతో జుట్టు బలంగా..

జుట్టు ఆరోగ్యం కోసం కొబ్బరినూనె వాడుతుంటాం. అయితే మందార పూలతో చేసే ప్యాక్‌లు కురుల్ని బలంగా చేస్తాయి. వారానికోసారి అయినా, జుట్టుకోసం మనకు అందుబాటులో ఉండే మందారాలతో 'హెయిర్ ప్యాక్స్' తయారుచేసు కోవచ్చు. మందార ప్యాక్స్ తో జుట్టు మరింత ఆరోగ్యకరంగా ఉంటుంది.




- సూర్యకాంతిలో ఎండబెట్టిన పది మందారం పూలను తీసుకోవాలి. కొంచెం కొబ్బరి నూనెను గోరు వెచ్చగా వేడి చేసి అందులో పూలను వేయాలి. వీటిని మెంతులు జతచేసి మిక్స్ చేయాలి. రాత్రంతా అలాగే ఉంచాలి. మరుసటి రోజు ఉదయాన్నే ఇందులోకి రెండు టేబుల్ స్పూన్ల ఆముదం నూనె కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్లకు తగిలేట్లు పట్టించాలి దీనివల్ల జుట్టు పెరుగుతుంది.
- రెండు మందారాలు, ఏడు మందారం ఆకులను గ్రైండ్ చేసుకోవాలి. ఆ పేస్ట్‌లోకి గోరు వెచ్చగా కాచిన మూడు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె వేయాలి. దీనికి మూడు టేబుల్‌స్పూన్ల ఉసిరిపొడిని జతచేయాలి. ఈ మిశ్రమాన్ని పట్టిస్తే జుట్టు మృదువుగా తయారవుతుంది. జుట్టులో ఇన్ఫెక్షన్, చుండ్రు ఉన్నా తొలగిపోతాయి.
- టేబుల్ స్పూన్ మెంతుల్ని మంచి నీళ్లలో నానబెట్టాలి. ఉదయాన్నే లేదా ఆకుల పది మందారం పూలతో కలిపి మెంతులనూ పేస్ట్ చేయాలి అందులోకి అరకప్పు మజ్జిగ వేసి ఆ పేస్ట్‌ను జుట్టుకు పట్టించుకుంటే. జుట్టురాలే సమస్య తగ్గిపోతుంది.
- పదిహేను మందార పూలను పేస్ట్ చేసి అందులోకి అరకప్పు గోరింటాకు పొడి, కాసింత పెరుగు కలపాలి. ఆ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించాలి. ఇలా చేయడం వల్ల తెల్ల వెంట్రు కలు రాకుండా నివారించొచ్చు. ❑

# మృదువైన చర్మం. ఇలా సొంతం !

చలిగాలుల వల్ల చర్మం పొడిబారినట్టుగా కనిపించడం సహజం. ప్రత్యేకించి చర్మంలోని తేమ స్థాయి తగ్గినా ఇలా కనిపించే అవకాశం ఉంటుంది. అయితే అందు బాటులో ఉండే కొన్ని సహజసిద్ధ పదార్థాలను ఉపయోగించి ఈ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చంటున్నారు నిపుణులు.



**స్ట్రాబెర్రీ ! తేనె....** తేనె చర్మానికి చక్కటి మృదుత్వాన్ని అందిస్తుంది. మరి, దీన్ని వేతులకు ఉపయోగించడం కోసం బాగా పండిన స్ట్రాబెర్రీ ఒకటి తీసుకొని దానిని మెత్తగా చేసుకోవాలి. అందులో రెండు చెంచాల తేనె వేసి బాగా కలిపి ఈ పేస్టుని పొడిబారిన చర్మం ఉన్నచోట అప్లై చేసుకోవాలి. ఐదు నిమిషాల పాటు మృదువుగా మర్దన చేసుకొని తర్వాత శుభ్రం చేసుకోవాలి. తద్వారా మృదువైన, కోమలమైన చర్మం మన సొంతం చేసుకోవచ్చు.



**సీ సాల్ట్ ఆలివ్ ఆయిల్...** రెండు చెంచాల ఆలివ్‌నూనెలో చెంచా సీసాల్ట్ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంతో పొడిబారిన చర్మం ఉన్నచోట మృదువుగా రుద్దుకోవాలి. తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకుంటే సరిపోతుంది. దీనివల్ల చర్మంపై పేరుకొన్న మృతకణాలు తొలగిపోవడమే కాకుండా చర్మం మృదుత్వాన్ని కూడా సంతరించు కుంటుంది. ఈ చిట్కాని వారానికి ఒకటి లేదా రెండు సార్లు చొప్పున క్రమం తప్పకుండా అనుసరిస్తే మరిన్ని ప్రయోజనాలు పొందవచ్చు.



**కీరదోసక్లజోజా ఆయిల్..** ముందుగా కీరదోస తొక్క చెక్కి దానిని మెత్తని పేస్ట్‌లా చేసుకోవాలి. ఇలా సిద్ధం చేసుకున్న కీరదోస గుజ్జు రెండు చెంచాలు తీసుకొని అందులో అరచెంచా (6–7 చుక్కలు) జోజోబా ఆయిల్ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంతో పొడిబారిన చర్మంపై మృదువుగా ఐదు నిమిషాలపాటు రుద్దుకోవాలి. తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకుంటే సరిపోతుంది.

**వీటిని ఉపయోగించవచ్చు.....** పొడిబారిన చర్మాన్ని తిరిగి మృదువుగా మార్చడానికి, చేతులను మృదువుగా ఉంచడానికి కేవలం పైన చెప్పుకున్న పదార్థాలే కాదు. మిల్క్ క్రీమ్, ఆర్గాన్ ఆయిల్, వరిపిండి, పెరుగు, మయోనైజ్, కాఫీ పొడి, బాదం నూనె, క్యారట్, పుదీనా రసం.. మొదలైనవి కూడా ఉపయోగించవచ్చు. ఈ చిట్కాల్ని కేవలం చేతులకే కాదు.. ముఖం.. మెడపై కూడా ప్యాక్‌లా అప్లై చేసుకున్నా ఆశించిన ఫలితం పొందవచ్చు. ❑

# శివార్చన..


శివ అంటే మంగళకరమని, శుభకరమని అర్థం. తేజోలింగ రూపంలో శివుడు ఆవిర్భవించిన రోజు అర్ధరాత్రి మంగళకరమైన మహాశివరాత్రి. అందుకే ఆ రాత్రి జాగారానికి విశేష మైన ప్రాముఖ్యత ఉంది. ఉత్తరాయణం, మాఘమాసం చతుర్దశినాడు వచ్చే శివరాత్రిని మహా శివరాత్రి అని పిలువడుతోంది. మిగతా పదకొండు శివరాత్రులను మాస శివరాత్రులుంటారు. శివుడు లింగరూపంలో ఉద్భవించిన పుణ్యదినం మహాశివరాత్రి. అభిషేకప్రియుడు డయిన శివునికి తుమ్మిపూలు, జిల్లేడు పూలతోపాటు బిల్వదళాలంటే ఇష్టం. అంతేకాకుండా చతుర్దశి తిథి ఆయనకు అత్యంత ప్రీతికరమైనది. మహాశివ రాత్రి నాడు శివునికి అభిషేకం, పగలు ఉపవాసం, రాత్రి జాగారణ చేసి భక్తితో కొలిచిన వారికి అనంతమైన పుణ్య ఫలాలు, సకల శుభాలు కలుగుతాయని చెబుతారు. అయితే కేవలం ఉపవాసం ఉంటూ జాగారం చేస్తే సరిపోదు. అనుక్షణం ఓం నమఃశ్శివాయ అనే శివపంచాక్షరి మంత్రాన్ని పఠిస్తూ.. మనసును పవిత్రంగా, ప్రశాంతంగా ఉంచుకోవాలి. మనసులో నేనే గొప్ప అనే అహంకారాన్ని పెట్టుకుని ఎన్ని పూజలు చేసినా ఫలితం ఉండదు. అహంభావాన్ని వదలి, అహంకారాన్ని వీడి అందరినీ సమభావంతో ప్రేమిస్తే శివుని కరుణా కటాక్షం తప్పక లభిస్తుంది. పూజా సమయంలో లింగాష్టకం పఠిస్తే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయి. శివ రాత్రి రోజంతా శివాల యాలలో శంభో శంకర, హరహర మహాదేవ, ఓం నమఃశ్శివాయ అనే పంచాక్షరీ మంత్రం తో మారుమోగు తాయి. 'ఓం నమఃశ్శివాయ' అనే పంచాక్షరీ మంత్రం అజ్ఞానంధకారాన్ని పోగొట్టి మోక్షాని స్తుంది. ఈరోజు భక్తుల హృదయాలు శివతత్వంతో నిండిపోతాయి.

ఆధ్యాత్మికం




# ఐసిసిర్యాంకుల్లో టీమిండియా దూకుడు!

**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్ జట్టుపై వరుసగా రెండు వన్డేలు గెలిచిన టీమిండియా ఐసిసి ర్యాంకుల పరంగాకూడా దూసుకుపోతోంది. సిరీస్‌ను కోల్పోయిన కివీస్ వన్డేల్లో రెండోస్థానానికి పడిపోయింది. తాజాగా ఐసిసి విడుదలచేసిన ర్యాంకింగ్స్‌లో భారత్‌మూడోస్థానానికి ఎగబాకింది. ప్రస్తుతం ఇంగ్లండ్ 113 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంటే కివీస్, భారత్‌లు కూడా 113 పాయింట్లతో సమంగా ఉన్నప్పటికీ కొద్దిపాటి తేడాతో రెండుమూడుస్థానాల్లోకొనసాగుతున్నాయి. ఆస్ట్రేలియా 112, పాకిస్థాన్ 106 పాయింట్లతో టాప్ ఐదుస్థానాల్లో ఉన్నాయి. భారత్‌కివీస్ రెండో వన్డేకుముందు న్యూజిలాండ్ 115 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండేది. భారత్ 111 పాయింట్లతో ఐదోస్థానంలోకొనసాగేది. అయితే కివీస్ ఓడిపోవడం భారత్ విజయం సాధించడంతో ఇంగ్లండ్‌కు కలిసొచ్చింది. కివీస్‌ఖాతాలో రెండుపాయింట్లు కోతపడగా టీమిండియాకి 2పాయింట్లు అదనంగా యాడ్ అయ్యాయి. దీనితో భారత్‌మూడోస్థానంలోకి దూసుకువచ్చింది. కివీస్‌రెండోస్థానంలోకి పడిపోయింది. 24వ తేదీ జరిగే చివరి వన్డేలోనూ టీమిండియా విజయంసాధిస్తే అగ్రస్థానంలోకి దూసుకువెళుతుంది. అలాగే వచ్చేనెలలో ఆస్ట్రేలియాతోజరిగే నాలుగు టెస్టులసిరీస్‌నూ భారత్ సొంతంచేసుకుంటే సుదీర్ఘఫార్మాట్‌లోనూ అగ్రస్థానంలోకి వచ్చే ఛాన్స్ ఉంది. కివీస్‌పై డబుల్‌సెంచరీసాధించిన శుభ్‌మన్‌గిల్ 6724 పాయింట్లతో ఏకంగా పదిర్యాంకులు ఎదబాకి 26వ స్థానంలోకి వచ్చాడు. స్టార్‌బ్యాటర్ విరాట్‌కోహ్లీ 750పాయింట్లతో నాలుగుస్థానాలు మెరుగుపడి నాలుగోస్థానంలోకివచ్చాడు. టి20ల్లో మాత్రం సూర్యకుమార్ యాదవ్ 908 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్న సంగతి తెలిసిందే.




## బయోపిక్‌నుంచి
# తప్పుకుంటున్నా!
## పాక్ మాజీ పేసర్ షోయబ్ అఖ్తర్

**కరాచి:** రావల్పిండి ఎక్స్‌ప్రెస్‌గా ముద్రపడిన పాకిస్థాన్ పేసర్ షోయబ్ అఖ్తర్ బయోపిక్ తీస్తుండటంపై ఆయన అగ్రహం వ్యక్తంచేసారు. తన జీవితకథ ఆధారంగా రావల్పిండి ఎక్స్‌ప్రెస్ బయోపిక్‌నిర్మిస్తున్నారు. ఏడాదిచివరిలో ఈచిత్రం విడుదకావాలి. అయితే ఈప్రాజెక్టునుంచి తానువైదొలుగుతున్నట్లు అక్తర్‌ప్రకటించాడు. రావల్పిండి ఎక్స్‌ప్రెస్ రన్నింగ్ అగనెస్ట్‌ది ఆడ్స్ పేరిట చిత్రాన్ని ప్రకటించారు.

మోషన్‌పోస్టర్‌కూడా అక్తర్ విడుదలచేసాడు. ఈ చిత్రం ఈ ఏడాది నవంబరు 13న విడుదకావాల్సి ఉంది. అయితే ఈలోపే అక్తర్ ప్రాజెక్టు నుంచి తప్పుకుంటున్నట్లు సోషల్‌మీడియాలోప్రకటించాడు. మరోవైపు ఈబయోపిక్‌కొనసాగించినా తనపేరుపయోగించినా తన జీవితానికి సంబంధించిన ఘటనలు వాడుకున్నా చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించాడు చాలారోజులపాటు జాగ్రత్తగాపరిశీలించిన తర్వాతనే ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపాడు. రావల్పిండిఎక్స్‌ప్రెస్‌నుంచివైదొలుగుతున్నాను. రకచ్చితంగా ఇది నా కలల ప్రాజెక్టే ఇందులో కొనసాగడానికే ప్రయత్నించా కానీ అనుకున్నట్లు జరగలేదు. ఒప్పంద ఉల్లంఘనలుజరిగాయి. విభేదాలు పరిష్కరించలేదు. దీనితో నేను ఈ చిత్రంతో నాబంధాన్ని తెంచుకుంటున్నాను చట్టపరమైన అన్ని నిబంధనలు పాటించాకే ఈప్రాజెక్టునుంచి వైదొలిగినట్లు వెల్లడించారు. 46 టెస్టులు, 163 వన్డేలు,1 5 టి20లు ఆడిన అఖ్తర్ క్రికెట్‌లో ఆతడు సాధించిన వికెట్ల కంటే ఆతడు వేసిన అత్యంత వేగవంతమైన బంతులద్వారానే పేరుతెచ్చుకున్నాడు. ఆతడు 161.3 కిలోమీటర్ల వేగంతో బంతిని విసిరిన రికార్డు అక్తర్‌పేరిట ఉంది. అందుకే ఆతడిని రావల్పిండి ఎక్స్‌ప్రెస్ అని పిలుస్తారు.

# ఆసీస్‌గ్రాండ్‌స్లామ్‌లో ఇగాస్వీటెక్ ఓటమి!



**మెల్‌బోర్న్:** టెన్నిస్‌కు పెట్టిందిపేరుగా నిలిచిన ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో జరుగుతున్న ఆసీస్ ఓపెన్‌గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో సంచలనాలు నమోదవుతున్నాయి. పురుషులసింగిల్స్‌లో ఇప్పటికే డిఫెండింగ్ ఛాంపియన్ రాఫెల్‌నాదల్ ఓటమి చవిచూడగా మహిళల సింగిల్స్ విభాగంలో వరల్డ్‌నంబర్‌వన్‌క్రీడాకారిణి ఇగా స్వీటెక్ కూడా అదే బాటలోనడిచింది. ఆదివారంజరిగిన నాలుగో రౌండ్‌లో స్వైటెక్ 4:6, 4:6 తేడాతో ఎలెనా రెబాకినా చేతిలో ఓటమిపాలయింది. కేవలం గంటన్నరలోనేముగిసిన ఆట విజేతను తేల్చింది. తొలిసెట్ కోల్పోయిన స్వీటెక్ రెండోసెట్లో పుంజుకుంటుందని అంచనా వేసారు.పేలవమైన ఆటతీరుతో మూల్యం చెల్లించింది. రెబాకినా గత ఏడాది వింబుల్డన్ గెలిచి సత్తా చాటింది. ఆసీస్ ఓపెన్‌లోనూ అదేజోరుచూపిస్తోంది. రెబాకినా జెలెనా ఓస్టాపెంకో, కోకోగాఫ్‌లమధ్య జరిగేమ ఆ్యచ్ విజేతతో క్వార్టర్‌ఫైనల్స్‌లో తలపడుతుంది. అటుపురుషుల సింగిల్స్‌లో గ్రీస్ ఆటగాడు స్టెఫానో సిట్సిపాస్ క్వార్టర్స్‌కు ప్రవేశించాడు. మూడోసీడ్ సిట్సిపాల్ ఆదివారం ఐదుసెట్లపాటు కొనసాగిన మ్యాచ్‌లో6:4,6:4, 3:6, 4:6, 6:3 తేడాతో ఇటలీకి చెందిన జానిక్ సిన్నర్‌పై గెలిచాడు. తొలిరెండుసెట్లు సులువుగా నెగ్గిఇన సిట్సిపాస్‌కు తర్వాత రెండుసెట్లలో సిన్నర్‌నుంచి మంచి ప్రతిఘటన ఎదురయింది.సిన్నర్ వరుసగా రెండుసెట్లు నెగ్గి మ్యాచ్‌ను ఐదోసెట్‌కు లాక్కెళ్లాడు. అయితే సిట్సిపాస్ తనట్రేడ్‌మార్క్‌పవర్‌గేమ్‌తో సిన్నర్‌నుంచి మ్యాచ్‌ను లాగేసుకోగలిగాడు. చివరిసెట్‌లో భార్కీసర్వీసులు బలమైన గ్రౌండ్‌షాట్లతో సిన్నర్‌ను అచేతనంగా మార్చగలిగాడు.

# 'రెండో వన్డే ఓటమి కివీస్‌ను వెంటాడుతోంది'



రాయ్‌పూర్: భారత్‌తోజరిగిన రెండో వన్డేలో న్యూజిలాండ్ అత్యంత ఘోరంగా ఎదుర్కొన్న ఓటమి వారిని వెంటాడుతుందని మాజీ క్రికెటర్ ప్రముఖ బ్యాటింగ్‌కోచ్ సంజయ్ బంగర్ అన్నారు. కేవలం రెండు వికెట్లునష్టానికి 179 పరుగులుచేసి టీమిండియా విజయం సాధించింది. దీనిపై బంగర్ మాట్లాడుతూ ఇలాంటి ఓటములుఏజట్టుకైనా పీడకలలేనని అన్నాడు. ఇవి చాలా కాలం ఆ జట్టును వెంటాడి తీరతాయని అన్నారు న్యూజిలాండ్ అంటేనే సీమ్‌పిచ్‌లు గుర్తొస్తాయని, అలాంటిజట్టును భారత పేసర్లు ఇబ్బందిపెట్టడం అనేది చాలా కఠినమైన వాస్తవమని బంగర్‌చెప్పాడు. కివీస్‌జట్టు జీర్నంచేసుకోడం కుదరదని, వరుసగా రెండు మ్యాచ్‌ల్లో భారత పేసర్లు ఆజట్టును ఇబ్బందిపెట్టడం సాధారణవిషయం కాదని అన్నాడు. కివీస్ బ్యాటర్లకు భారత బౌలర్లందరూ చిక్కులు తెచ్చారని, భవిష్యత్తులో రెండు జట్లు ఏదైనా నాకౌట్‌మ్యాచ్ ఆడితే ఈపీడకల వాళ్లను కూర్చోనీయదని అన్నారు. ఇది ఆటగాళ్ల మనసులపై మానసికఒత్తిడిని పెంచుతుందన్నాడు. భారత జట్టును ఓడించడం అసాధ్యం అనిపిస్తుందని అన్నాడు. ఇలాంటి విజయాలు ఓడిన జట్టుపై చాలా కాలం ప్రభావంచూపిస్తాయని బంగార్ వివరించాడు. భారత పేసర్లు తమను ఇబ్బందిపెట్టారన్న నిజం కివీస్‌జట్టు చాలాకాలం జీర్ణించుకోలేదని, వరుసగా రెండు మ్యాచ్‌ల్లో భారత పేసర్ల దెబ్బకు ఆ జట్టు విలవిల్లాడటం ఆజట్టు ఇపుడిపుడే మరిచిపోలేదని స్పష్టంచేసాడు.

# 5జితో భారీగా పెరిగిన కాల్‌డ్రాప్స్!

**ముంబై, జనవరి 22:** 5జి మొబైల్ నెట్‌వర్క్ వినియోగదారులు ప్రతి ఇద్దరిలో ఒకరు కాల్ డ్రాప్స్, కనెక్షన్ సమస్యలను ఎదుర్కొంటున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ప్రస్తుతం టెలికం కంపెనీలు సాధ్యమైనంత ఎక్కువగా 5జిని అన్ని



ప్రాంతాల్లో అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాయి. కానీ నాణ్యత విషయంలో వినియోగదారుల అంచనాలను ఏ మాత్రం అందుకోలేకపోతున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాలు, చిన్న పట్టణాలకు మాత్రమే పరిమితమైన ఈ సమస్యలు ఇప్పుడు ఢిల్లీ, ముంబై సహా మెట్రో నగరాలకు కూడా విస్తరించాయని వినియోగదారులు పేర్కొంటున్నారు. దేశంలోని 185 జిల్లాల్లో మొత్తం 34 వేల మంది మొబైల్ వినియోగదారులపై లోకల్ సర్కిల్స్ అనే సంస్థ సర్వే నిర్వహించింది. వారిలో 11వేల మంది 5జి వినియోగదారులు కాగా మిగిలిన వారు 3జి/4జి ఉపయోగిస్తున్నారు. మొత్తం 5జి వినియోగదారుల్లో వారిలో సగం మంది తమ కాల్స్‌లో 25 శాతానికిపైగా కాల్ కనెక్షన్, కాల్ డ్రాప్ సమస్యలను ఎదుర్కొంటున్నట్లు అందులో చెప్పారు. తమ కాల్స్‌లో 50శాతానికిపైగా ఇదే విధమైన నాణ్యతా ఇబ్బందులు అనుభవిస్తున్నట్లు సర్వేలో పాల్గొన్న సగం మంది పేర్కొన్నారు. సేవల్లో నాణ్యతా లోపంపై టెలికం కంపెనీలు లోతైన విశ్లేషణ చేసుకోవాల్సిన అవసరం ఉందని సర్వే అభిప్రాయ పడింది. వివిధ రకాల సేవల వినియోగంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలంది. అక్టోబర్‌లో 5జి సేవలు ప్రారం భించినప్పుడు, 58 శాతం మొబైల్ వినియోగదారులు కాల్ కనెక్షన్, కాల్ డ్రాప్ విషయంలో మెరుగుదలని ఆశిస్తున్నట్లు చెప్పారు. 51శాతం మంది డేటా వేగం కోసం ఎదురు చూస్తున్నట్లు పేర్కొన్నారని వెల్లడించింది. 5జి అనంతరం డేటా వేగం మెరుగుపడినట్లు అనేక మంది భావించడం శుభసూచికంగా కనిపిస్తుండగా, నాణ్యత విషయంలోనే ప్రభుత్వం, టెల్కోలు తగు చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు. టెలికం ఆపరేటర్లతో టెలికమ్యూనికేషన్స్ విభాగం అధికారులు గత నెలలో సమావేశం నిర్వహించారు. సేవలు, ప్రమాణాల నాణ్యతను మెరుగుపరచాలని కంపెనీలను కోరారు. ప్రభుత్వ తరపున పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. ఫోన్ల నాణ్యతాలోపం, చట్టవిరుద్ధంగా అక్రమ బూస్టర్ లు, జామర్‌ల వినియోగమూ కాల్ డ్రాప్స్, డేటా సేవలపై తీవ్ర ప్రభావితం చూపుతున్నట్లు టెల్కోలు అభిప్రాయ పడ్డారు.

# నిమిషం ఇంటర్ నెట్ ఆగితే ఎంతో నష్టం!




**న్యూఢిల్లీ, జనవరి 22:** భోజనం లేకుండా మనిషి బతకొచ్చేమో కానీ సోషల్ మీడియాపుణ్యమా అని ఇంటర్‌నెట్ లేనిదే క్షణం గడపడం లేదు. అదే కొంతకాలం పాటు పూర్తిగా అంతర్జాల సేవలు ఆపేస్తే, తలచుకోవడానికే భయమేసోంది. ప్రపంచ వ్యాప్తంగా ఇంటర్నెట్ షట్ డౌన్‌కు సంబంధించిన డేటాను 'టాప్10విపిఎన్' అనే సంస్థ విశ్లేషించింది. ఆయా సమయాల్లో అంతర్జాల వినియోగం నిలిపివేయడం వల్ల ఎంత మేర నష్టం జరిగిందో పేర్కొంటూ ఓ నివేదికను విడుదల చేసింది. కోట్లాది మంది వినియోగిస్తున్న గూగుల్, ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టా సేవలు ఆగిపోతే అన్ని వేల కోట్ల రూపాయల ఆదాయం పడిపోతుందో చుద్దాం. భారత్‌లో 2022కిగానూ 1,533 గంటలు ఇంటర్నెట్ సేవలు నిలిపివేయడం వల్ల 184మిలియన్ డాలర్లకుపైగానష్టపోయినట్లు టాప్10 విపిఎన్ తెలిపింది. అంటే మన కరెన్సీలో దాదాపు నిమిషానికి లక్షా 63వేల రూపాయలన్న మాట. 2021లో 1,157 గంటలకుగాను ఈ ఖర్చు 582.8 మిలియన్ డాలర్లుగా తేలినట్లు పేర్కొంది. ప్రపంచ వ్యాప్తంగా 2022లో 50వేల95 గంటలకుగాను మొత్తం 23.8బిలియన్ డాలర్లు ఖర్చయినట్లు పేర్కొంది. 2021తో పోలిస్తే ఇది 45 శాతం అధికం కావడంవిశేషం. ఇందులో మొదటి స్థానాన్ని రష్యా ఆక్రమించగా, ఇరాన్, కజకిస్థాన్‌లు వెనువెంటనే ఉన్నాయి. పరిస్థితులకు అనుగుణంగా ఇంట ర్నెట్ షట్‌డౌన్‌పై ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేస్తుంటాయి. ఆయా జిల్లాలు,నగరాలు, గ్రామాల్లో కూడా అల్లర్లు, శాంతి భద్రతలకు విఘాతం కలిగే అవకాశమున్న చోట ప్రభుత్వాలే అంతర్జాల వినియోగాన్ని కొంత కాలం పాటు పూర్తిగా అడ్డుకుంటాయి. 2019నుంచి చూస్తే 53 దేశాల్లో ప్రధానంగా 380 సార్లు ఇంటర్నెట్ షట్‌డౌన్‌లు జరిగాయి. తద్వారా ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు 41.5 బిలియన్ డాలర్ల నష్టం జరిగినట్లు అంచనా. దేశంలో 2022కి గాను 120 మిలియన్ల, 2021లో 59 మిలియన్ల జనాభా ఈ ఇంటర్నెట్ సేవలు నిలిపివేత వల్లప్రభావితమయ్యారు. ప్రపంచ వ్యాప్తంగా ఈసంఖ్య 710మిలియన్లుగా ఉంది. 2021తో పోలిస్తే 41శాతం అధికం.మొత్తం సోషల్ మీడియా 82 గంటలు బ్లాక్ చేయబడగా, ఎక్కువగా నిలిపి వేసిన సామాజిక మాధ్యమంగా ట్విట్టర్ రికార్డు సృష్టించింది.

# వాణిజ్యం

# టెక్నాలజీపై స్టాక్ బ్రోకర్ల ఫోకస్

**న్యూఢిల్లీ, జనవరి 22:** వ్యాపార సేవల్లో టెక్నాలజీ వినియోగాన్ని గణనీయంగా పెంచుకోవడంపై అత్యధిక శాతం స్టాక్ బ్రోకర్లు దృష్టిపెడుతున్నారు. ఇందులో భాగంగా తమ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి) బృందంలో ఉద్యోగుల సంఖ్యను పెంచుకునే యోచనలో ఉన్నారు. బ్రేకరేజీ సంస్థల సమాఖ్య అసోసియేషన్ ఆఫ్ నేషనల్ ఎక్ఛేంజెస్ మెంబర్స్ ఆఫ్ ఇండియా (ఎఎన్ఎంఐ) నిర్వహించిన సర్వేలో సుమారు 71శాతం బ్రోకరేజీలు ఈ అభిప్రాయాల ను వెల్లడించాయి. ఎఎన్ఎంఐలో 900 సంస్థలకు సభ్యత్వం ఉంది. స్టాక్ బ్రోకింగ్ పరిశ్రమలో ఆర్థిక సాంకేతికత ల పాత్ర, వాటి వల్ల ఒనగూరుతు న్న ప్రయోజనాలపై ఎఎన్ఎంఐ గత నెలలో స్టాక్‌టెక్ సర్వేను నిర్వహించింది. అధునాత రీతు ల్లో సైబర్ దాడులు తరచుగా జరుగుతున్న నేపథ్యంలో వాటి బారిపడకుండా తమను, కస్టమర్లను రక్షించుకునేందుకు ఆర్థిక సంస్థలు టెక్నాలజీపై మరింతగా ఇన్వెస్ట్ చేయాల్సి వస్తోందని ఇందులో వెల్లడైంది. గతేడాది 39శాతం స్టాక్‌బ్రోకింగ్ కంపెనీలు ఐటి సంబంధ సమస్యలు ఎదుర్కొన్నాయి. ఎక్కువగా సాంకేతికతతో పనిచేసే ఫిన్‌టెక్ కంపెనీలు పెరుగుతుండడంతో వాటితో దీటుగా పోటీపడేందుకు సాంప్రదాయ ఆర్థిక సంస్థలు కూడా తమ టెక్నాలజీ సామర్థ్యాలను



పెంచు కోవాల్సి వస్తోంది. 2022-23లో సగటున 30శాతం పెట్టుబడులు సాంకేతికతపైనే వెచ్చించవచ్చని అంచనాలు ఉన్నాయి. సర్వే ప్రకారం వ్యాపార ప్రక్రియల్లో 33శాతం భాగం ఫిజికల్ నుంచి డిజిటల్‌కు మారాయి. డిజిటల్‌కు మారడం వల్ల ట్రేడింగ్ లావాదేవీల సమర్థత, వేగం పెరగడం, వ్యయాల తగ్గుతుండడం, అందుబాటులో ఉండే పరిస్థితి మెరుగుపడడం వంటి అంశాలు ఇందుకు కారణం.

# ప్రభుత్వ బ్యాంకుల్లో 'ఇన్వెస్కో' పెట్టుబడులు

**ముంబై, జనవరి 22:** ఇన్వెస్కో మ్యూచువల్ ఫండ్ డిసెంబరు 2022లో బ్యాంకు ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంకుల్లో వాటాలను కొనుగోలు చేసింది. డిసెంబర్ 31, 2022 నాటికి అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ షేర్ హోల్డింగ్ డేటా ప్రకారం, ఇన్వెస్కో మ్యూచువల్ ఫండ్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో 56,061 బ్యాంకు షేర్లను కొనుగోలు చేసింది. యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో 3,21,764 షేర్లను కొనుగోలు చేసింది. ఈ రెండు స్టాక్‌లు కాకుండా, ఇన్వెస్కో మ్యూచువల్ ఫండ్ తన పోర్ట్‌ఫోలియోలో మరో ఆరు స్టాక్‌లను జోడించింది. ఆరు కొత్త పోర్ట్‌ఫోలియో స్టాక్‌లలో గెయిల్, బెర్గర్ పెయింట్స్, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు ఉన్నాయి. గత కొన్ని నెలల్లో పిఎస్‌యు బ్యాంకు షేర్లు పెట్టుబడిదారులకు భారీ రాబడిని అందించాయి. డాలర్ రేట్లు పెరగడం వల్ల క్రెడిట్ లైన్ కోసం విదేశాలకు మారిన పెద్ద కార్పొరేట్లు తమ ప్రాజెక్టు లకు క్రెడిట్ లైన్ కోసం ప్రభుత్వ యాజమాన్యంలోని బ్యాంకుల వైపు చూడవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఆర్‌బిఐ రెపోరేటు పెంచు తుండడంతో పిఎస్‌యు బ్యాంకులకు సంబంధించి మార్కెట్ సెంటిమెంట్లు సానుకూలంగా ఉన్నాయి. 2023 బడ్జెట్‌కు ముందు పిఎస్‌యు బ్యాంకు షేర్లలో పెరుగుదలను ఆశిస్తున్నట్లు మోతీలాల్ ఓస్వాల్‌లోని డెరివేటివ్ అండ్ టెక్నికల్ అనలిస్ట్ చెప్పారు.

# మారిన ఫిక్స్‌డ్ డిపాజిట్ రూల్స్..

**న్యూఢిల్లీ, జనవరి 22:** బ్యాంకింగ్ రంగం లో అన్ని రకాల విధాన పరమైన నిర్ణయాలను రిజర్వ్ బ్యాంకు తీసుకుంటుంది. అయితే ఈ క్రమంలో బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూల్స్ మారిన విషయం చాలా మందికి తెలియదు. గతంలో డిపాజిట్ చేసిన కాలవ్యవధి పూర్తైతే బ్యాంకు ఆటోమెటిక్‌గా అదే కాలానికి వాటిని తిరిగి రీ డిపాజిట్ చేసేది. దీనివల్ల పెట్టుబడిదారులకు ప్రయో జనం కలిగేది. కానీ మారిన రూల్స్ ప్రకారం ఇలా చేస్తే నష్టపోవాల్సి ఉంటుంది. భారత సెంట్రల్ బ్యాంకు గతకొన్ని నెలలుగా తన వడ్డీరేట్లను పెంచుకుంటూ పోతోంది. అయితే ఈ సమయంలో వడ్డీ నష్టపోకుండా ఉండాలం టే మారిన ఫిక్స్‌డ్ డిపాజిట్ రూల్స్ మనం తప్పక తెలుసుకోవాల్సిందే. లేదంటే నష్టాన్ని తప్పక భరించాల్సి ఉంటుంది. ఆర్‌బిఐ ఫిక్స్‌డ్ డిపాజిట్ నియమాలను మార్చింది. మారిన నిబంధనల ప్రకారం, ఇప్పుడు మీరు మెచ్యూరిటీ పూర్తయిన తర్వాత ఆ డబ్బు మొత్తాన్ని క్లెయిమ్ చేయకపోతే దానిపై గతంలో కంటే తక్కువ వడ్డీ పొందుతారు. అది మీ మామూలు సేవింగ్ అకౌంట్ బ్యాలెన్స్‌పై బ్యాంకు చెల్లించే తక్కువ వడ్డీకి సమానమైనదిగా ఉంటుంది. ప్రస్తుతం వడ్డీరేట్లు టర్మ్ డిపాజిట్లపై గరిష్టంగా 9% వరకు ఉండగా, సేవింగ్స్ ఖాతాలకు చెల్లించే వడ్డీ దాదాపు 4% వరకు ఉంది. రిజర్వ్ బ్యాంకు తెచ్చిన మార్పులు దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ వాణిజ్య బ్యాంకులు, చిన్న ఫైనాన్స్ బ్యాంకులు, సహకార బ్యాంకులు, ప్రాంతీయ బ్యాంకుల్లో చేసే డిపాజిట్లకు వర్తిస్తుం ది. మారిన రూల్స్ ప్రకా రం డిపాజిట్ కాలం ముగిసిన తర్వాత డిపా జిటర్ దానిని క్లెయిమ్ చేయకపోతే దానికి సేవిం గ్స్ అకౌంట్‌కు చెల్లించే వడ్డీరేటు లేదా మెచ్యూర్డ్ ఎఫ్‌డిలకు సూచించిన వడ్డీరేటులో ఏది తక్కువై తే దానిని సదరు బ్యాంకు చెల్లిస్తుంది. దీని వల్ల మన డబ్బు బ్యాంకు వద్దే ఉన్నప్పటికీ, వడ్డీ ఆదాయాన్ని నష్టపోవాల్సి ఉంటుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.